అనుదినం... జనస్వరం

నవతెలంగాణ

మంగళవారం 2-5-2023 సమగ్ర తెలుగు దినపత్రిక www.navatelangana.com

సంపుటి : 9 సంచిక : 121 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 10 పేజీలు వెల : 6.50



ది కేరళ స్టోరీ ఆర్ఎస్ఎస్ ప్రచారమే : విజయన్

కొచ్చి : 'ది కేరళ స్టోరీ' పేరిట రాబోతున్న సినిమా ఆర్ఎస్ఎస్ నేతృత్వంలోని సంఘ్ పరివార్ ప్రచారం మాత్రమేనని కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ ...5లో

రాజద్రోహ చట్టం పున:పరిశీలనపై సంప్రదింపులు



- చట్టాన్ని సవరించేందుకు ఆసక్తిగా ఉన్నాం
- పార్లమెంట్‌లో ప్రవేశపెట్టే ముందు సుప్రీంకు వివరిస్తాం
- సుప్రీంకోర్టుకు తెలిపిన కేంద్రం
- వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో బిల్లు పెట్టే అవకాశం!
- ఆగస్టు రెండో వారానికి కేసు విచారణ వాయిదా

వివరాలు 2లో..

వెనక్కి తగ్గిన తమిళ సర్కారు

- ఫ్యాక్టరీలలో 12 గంటల పనిదినాల చట్టం ఉపసంహరణ : ముఖ్యమంత్రి స్టాలిన్ ప్రకటన



చెన్నై : కార్మిక సంఘాల పోరాటానికి తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వం తలొగ్గింది. పరిశ్రమల్లో 12 గంటల ...5లో

అవని నిండా ఎర్రజెండా...










ప్రపంచవ్యాప్తంగా ఘనంగా మేడే వేడుకలు



- ర్యాలీలతో హోరెత్తిన ప్రపంచ దేశాలు
- దేశంలోనూ భారీ ప్రదర్శనలు

ఇంక్విలాబ్...జిందాబాద్..విశ్వవ్యాప్త కార్మిక రణన్నినాదం మార్మోగింది. హక్కుల్ని హరిస్తే ఖబడ్దార్ అంటూ బిగిసిన పిడికిళ్లు దోపిడీపై యుద్ధాన్ని ప్రకటించాయి. అణచివేతలతో ఆధిపత్యాన్ని చెలాయించాలని చూస్తే అగ్ని కణాలై భగ్గుమంటామని హెచ్చరించాయి. శ్రమైకశక్తితోనే సామ్యవాదం, సమసమాజం సాధ్యమని గొంతెత్తి నినదించాయి. చరిత్రలో కొన్ని క్షణాలు వెనకడుగు వేసినంతనే 'ఓడినట్టు' కాదని ఘీంకరించాయి. ప్రపంచ శ్రామికుడా...భవిష్యత్ నీదే అంటూ 'మేడే' స్ఫూర్తిని మహోజ్వలింపచేశాయి. ప్రపంచదేశాల్లో కొన్ని చోట్ల మేడే 'ఉత్సవాలు'.. మరికొన్ని చోట్ల పెట్టుబడిదారీ వ్యవస్థపై పెల్లుబికిన కార్మిక నిరసన జ్వాలలు.. రెండింటికీ మనసంతా నిండిన ఎర్రజెండా 'మేడే'నే స్ఫూర్తికేంద్రం!!

సియోల్/న్యూఢిల్లీ : ప్రపంచ వ్యాప్తంగా మేడే ఉత్సవాలను అత్యంత ఆనందోత్సాహాల మధ్య కార్మికులు ఘనంగా జరుపుకున్నారు. ముఖ్యంగా ఆయా దేశాలలో అధికారంలో ఉన్న ప్రభుత్వాలు అవలంబిస్తున్న వినాశకర ఆర్థిక విధానాలు తమపై చూపుతున్న దుష్ప్రభావాన్ని ఈ సందర్భంగా కార్మికులు ఎత్తిచూపారు. ఆసియాలోని పలు ప్రాంతాలలో అధిక వేతనాలు, మెరుగైన పని పరిస్థితులను డిమాండ్ చేస్తూ ప్రదర్శనలు నిర్వహించారు. దక్షిణ కొరియాలో దేశవ్యాప్తంగా జరిగిన ర్యాలీలలో లక్ష మందికి పైగా కార్మికులు భాగస్వాములయ్యారు. పాటలు పాడుతూ, వీధులలో ప్రదర్శనగా సాగారు. పరిశ్రమలలో జరిగే ...5లో

పోరాటాలతోనే సంక్షోభాలకు అడ్డుకట్ట

దేశంలో కార్మికుల హక్కుల హననం

- 8 గంటల పని విధానం రద్దుకు చట్టాలు
- వీటికి వ్యతిరేకంగా కార్మికుల ఐక్య పోరాటం : మేడే సభలో సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి



న్యూఢిల్లీ : కార్మికుల ఐక్య పోరాటాల బలోపేతంతోనే సంక్షోభాలకు అడ్డుకట్ట వేయగలమని సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి అన్నారు. పోరాడి సాధించుకున్న హక్కులను, ఎనిమిది గంటల పని దినాన్ని తిరస్కరించడానికి తాజాగా దాడులు జరుగుతున్నాయనీ, ఈ ...5లో

రాష్ట్రంలో మేడే స్ఫూర్తి

ఆర్థిక దోపిడీ, సామాజిక వివక్షపై జమిలి పోరాటం

- హక్కులను పోరాటాల ద్వారానే కాపాడుకుందామన్న నేతలు
- ప్రత్యామ్నాయ సంస్కృతిని పెంపొందించేలా మేడే వారోత్సవాలు
- హైదరాబాద్‌లో సీఐటీయూ ఆధ్వర్యాన భారీ ర్యాలీ
- మహబూబాబాద్‌లో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఎర్రదండు కవాతు



వివరాలు 10లో..

ఎన్ఈపీని పార్లమెంట్ పరిశీలనకు పంపాలి

విద్యను సరుకుగా మార్చే సాధనంగా నూతన విధానం

- ప్రత్యామ్నాయ ప్రజానుకూల విద్యా విధానానికి రాష్ట్రాలు మద్దతివ్వాలి : నేషనల్ ఎడ్యుకేషన్ అసెంబ్లీలో కేరళ ఉన్నత విద్యా శాఖ మంత్రి ఆర్. బిందు



న్యూఢిల్లీ : కేంద్ర ప్రభుత్వ తీసుకొచ్చిన జాతీయ విద్యా విధానం (ఎన్ఈపీ)కి ప్రత్యామ్నాయ ప్రజానుకూల విద్యా విధానం కోసం ఉద్యమించాల్సిన అవసరం ఉందని నేషనల్ ఎడ్యుకేషన్ అసెంబ్లీ పిలుపునిచ్చింది. అన్ని వర్గాలకు అందుబాటులో ఉండే ప్రభుత్వ విద్య, ఆధునిక, సాంస్కృతికంగా విభిన్నమైన, సమానమైన, స్వావలంబన కలిగిన ఆర్థిక వ్యవస్థను, సమాజంలో ప్రజల సామర్థ్యాలను అభివృద్ధి చేస్తున్నదని పేర్కొంది. ఎన్ఈపీ పేద, దళిత, గిరిజన, మైనార్టీ, గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు విద్యాను దూరం చేస్తోందని, దీన్ని వ్యతిరేకించాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పింది. 'సేవ్ ఎడ్యుకేషన్, సేవ్ నేషన్' నినాదంతో హరికిషన్ సింగ్ సూర్జిత్ (హెచ్‌కేఎస్) భవన్‌లో ఆలిండియా పీపుల్స్ సైన్స్ నెట్‌వర్క్ (ఏఐపీఎస్ఎన్), భారత్ జ్ఞాన్ విజ్ఞాన సమితి (బీజీవీఎస్)లు సంయుక్తంగా నేషనల్ ఎడ్యుకేషన్ అసెంబ్లీ నిర్వహించాయి. ఎస్ఎఫ్ఐ, ఎస్టీఎఫ్ఐ, ఐద్వా, ఏఐడీఎస్ఓ, ఏఐఎఫ్‌యూసీటీఓ, డీటీఎఫ్, ఎఫ్ఈడీసీయూటీఏ, జేఎన్‌యూటీఏ, ఏఐఎఫ్‌ఎడబ్ల్యుహెచ్, ఏఐఎస్ఈసీ, ఏఐఎఫ్ఆర్‌టీఈ, జేఏసీ, జెఎఫ్ఎంఈ, ఆర్‌టీఈ ఫోరం తదితర సంఘాలు మద్దతు ఇచ్చాయి. ఈ సమావేశం ఎన్ఈపీ, దాని అవాంఛనీయ లక్షణాలను తిప్పికొట్టడానికి, ప్రగతిశీల, ప్రజా అనుకూల ప్రభుత్వ విద్యా వ్యవస్థ కోసం పని చేయడంలో రాష్ట్ర ప్రభుత్వాల సహకారం, మద్దతును కోరింది.

విద్యను సరుకుగా మార్చే వాహనంగా ఎన్ఈపి: ఆర్. బిందు

ఈ అసెంబ్లీని ప్రారంభిస్తూ విద్యను వర్గీకరించడానికి, సరుకుగా మార్చడానికి ఒక వాహనంగా ఎన్ఈపీ పని చేస్తుందని కేరళ ఉన్నత విద్యా శాఖ మంత్రి ఆర్.బిందు విమర్శించారు. కార్పొరేట్ శక్తులతో, మతోన్మాద శక్తులు చేతులు కలుపుతున్న ప్రస్తుత సామాజిక, రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో ఎన్ఈపీని చూడాలని అన్నారు. దేశంలోని సమాఖ్య సూత్రాలను నిరాకరిస్తూ కేంద్రీకరణను విధించాలని ఎన్ఈపీ స్పష్టం చేస్తున్నదన్నారు. ఎన్ఈపీని పార్లమెంటరీ పరిశీలన చేయాలని డిమాండ్ చేశారు. "ఒక విద్యా విధానం గత విధానం డాక్యుమెంట్‌ల ప్రభావాలు, మెరిట్‌లు, లోపాలను పరిశీలించాలి. కానీ ...5లో

పారిశుధ్య కార్మికులకు రూ. వెయ్యి వేతనం పెంపు

త్వరలోనే ఆర్టీసీ కార్మికులకూ పెంచుతాం : సీఎం కేసీఆర్



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

మేడే కానుకగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 1,06,474 మంది పారిశుధ్య కార్మికులకు వెయ్యి రూపాయల చొప్పున వేతనం పెంచుతున్నట్టు రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ప్రకటించారు. త్వరలోనే ఆర్టీసీ కార్మికులకూ వేతనాలు పెంచుతామని తీపి కబురు అందించారు. సోమవారం హైదరాబాద్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్షలో సీఎం కేసీఆర్ ఈ నిర్ణయాలను వెల్లడించారు. జీహెచ్ఎంసీ, మెట్రో వాటర్ వర్క్స్‌తో పాటు, ...2లో

జీఓ నెం.58,59లకు మరో నెల రోజుల గడువు

- ఇంటి స్థలాల క్రమబద్ధీకరణ, హక్కులు కల్పిస్తాం : సీఎం కేసీఆర్

వివరాలు 2లో..

మంత్రి కేటీఆర్‌ను జైల్లో పెట్టేవరకు పోరాటం

లక్ష కోట్ల విలువైన ఓఆర్ఆర్‌ను ప్రయివేటుకు ఎలా ఇస్తారు?

- సచివాలయానికి రాకుండా అడ్డుకోవడంలో అంతర్యమేంటి?
- ఆర్టీఐ కింద దరఖాస్తు ఇచ్చేందుకు కూడా పోనివ్వరా?
- సచివాలయం లోనికి అనుమతి లేదంటూ అడ్డుకున్న పోలీసులు : టీపీసీసీ చీఫ్ రేవంత్ వ్యాఖ్యలు



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

ఔటర్ రింగురోడ్డు (ఓఆర్ఆర్) టెండర్లలో జరిగిన అవినీతి బయటపడుతున్నదనే భయంతోనే ప్రభుత్వం తనను సచివాలయానికి వెళ్లకుండా అడ్డుకుందని టీపీసీసీ అధ్యక్షులు,ఎంపీ ఎనుముల రేవంత్ రెడ్డి విమర్శించారు. లక్ష కోట్ల విలువైన ఔటర్ రింగ్ రోడ్డును కేసీఆర్, కేటీఆర్ తెగనమ్ముకున్నారని ఆయన ఆరోపించారు. మంత్రి కేటీఆర్ జైలుకు ...5లో

వచ్చే ఐదేండ్లలో జాబ్ మార్కెట్‌లో పెరగనున్న కోతలు

వరల్డ్ ఎకనామిక్ ఫోరం నివేదిక

WORLD ECONOMIC FORUM

న్యూఢిల్లీ : వచ్చే ఐదేండ్లలో భారత జాబ్ మార్కెట్‌లో 22 శాతం ఉద్యోగాల కోతలు పెరగనున్నాయని వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ (డబ్ల్యూఈఎఫ్) సోమవారం పేర్కొంది. కృత్రిమ మేధస్సు (ఏఐ), మెషీన్ లెర్నింగ్, డేటా సెగ్మెంట్ల నుంచి వస్తున్న కొత్త అవకాశాలతో ఉద్యోగ అవకాశాలు క్షీణించే అవకాశం ఉందని డబ్ల్యూఈఎఫ్ విడుదల చేసిన నివేదికలో తెలిపింది. ప్రపంచవ్యాప్తంగా, 2027 నాటికి 69 మిలియన్ల కొత్త ఉద్యోగాలను సృష్టించవచ్చని, అదే సమయంలో 83 మిలియన్ల ఉద్యోగాలను ఆయా సంస్థల్లో తొలగించే అవకాశం ఉందని స్పష్టం చేసింది. వచ్చే ఐదేళ్లలో 10.2 శాతం వృద్ధి, 12.3 శాతం క్షీణతతో ప్రపంచవ్యాప్తంగా సుమారు 14 మిలియన్ల ఉద్యోగాలు కోల్పోతాయని పేర్కొంది. వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ 803 కంపెనీల సర్వేల ఆధారంగా ఈ నివేదికను ప్రచురించింది, ఆర్థిక వ్యవస్థ బలహీనపడటం మరియు కంపెనీలు కృత్రిమ మేధస్సు వంటి సాంకేతికతలను ఎక్కువగా ...5లో



టీఆర్‌వీఎస్ నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా నరేశ్, ఆశయ్య

- రాష్ట్ర మహాసభలో పలు తీర్మానాలు ఆమోదం

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్



తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం (టీఆర్‌వీఎస్) నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా గుమ్మడి రాజు నరేశ్, పైళ్ల ఆశయ్య తిరిగి ఎన్నికయ్యారు. వీరితో పాటు ఉపాధ్యక్షులు చిటికెన ముసలయ్య, ఎం బాలకృష్ణ, జ్యోతి ఉపేందర్, సి మల్లేశ్ సహాయ కార్యదర్శులుగా అన్నారపు వెంకటేశ్వర్లు, ఏదునూరి మదార్, పాయిరాల రాములు, కొ్ట్ర నవీన్‌కుమార్, కంచర్ల కుమారస్వామితో పాటు మరో 53 మంది రాష్ట్ర కమిటీ సభ్యులుగా ఎన్నికయ్యారు. జనగామ జిల్లా కేంద్రంలో ఏప్రిల్ 29,30 తేదీల్లో నిర్వహించిన ఆ సంఘం మహాసభలో వీరందర్నీ ఎన్నుకున్నారు.

తీర్మానాలు ..

- 50 ఏండ్లు నిండిన రజక వృత్తిదారులకు వృద్ధాప్య పెన్షన్ ఇవ్వాలి
- రజకులకు ప్రత్యేక రక్షణ చట్టం చేయాలి, ఇండ్ల స్థలాలు ఇవ్వాలి
- రజక వృత్తి దారులకు రూ.10 లక్షల రుణం ఇవ్వాలి
- ఉచిత విద్యుత్ పథకాన్ని ఎల్‌టీ 2నుంచి ఎల్‌టీ4 కు మార్చాలి
- ఉచిత విద్యుత్ లబ్దిదారులకు ఐదు లక్షల బీమా సౌకర్యం కల్పించాలి
- ప్రభుత్వ ఆస్పత్రులు, లాండ్రీలు, పోలీసు, రైల్వే, విమానయాన విద్యా రంగాల్లోని దోబీ పోస్టులను రజకులకే ఇవ్వాలి
- కేంద్ర ప్రభుత్వం వెంటనే బీసీ కులగణన చేపట్టి, జస్టిస్ రోహిణి కమిషన్ సిఫారస్సులు అమలు చేయాలి
- పాలకుర్తిలో వీరనారి ఐలమ్మ స్మారక స్మృతి వనం కోసం ఆరెకరాల భూమి కేటాయించాలి, ట్యాంక్ బండ్‌పై ఐలమ్మ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి
- ప్రతి గ్రామంలో మోడ్రన్ ' దోబీఘాట్లు, కమ్యూనిటీ హాళ్ల నిర్మాణానికి రెండెకరాల స్థలం కేటాయించాలి
- రజకుల ఈనాం భూములకు పట్టాలివ్వాలి,
- రజక వృత్తిదారులందరికీ ఉచితంగా మోటారు సైకిళ్లు ఇవ్వాలి
- చాకి రేవు స్థలాలకు రక్షణ కల్పించాలి.

నేడు ఢిల్లీకి సీఎం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

సీఎం కేసీఆర్ మంగళవారం సాయంత్రం ఐదు గంటల ప్రాంతంలో ఢిల్లీకి ప్రత్యేక విమానంలో బయలుదేరి వెళ్లనున్నారు. ఆయనతో పాటు బీఆర్ఎస్ ఎంపీలు, ముఖ్యనేతలు ఢిల్లీకి వెళ్తున్నట్టు సమాచారం. రెండ్రోజుల పాటు హస్తినలో ఉండనున్న సీఎం, రాష్ట్రానికి సంబంధించి కేంద్రం వద్ద పెండింగ్‌లో ఉన్న పలు అంశాలపై కేంద్ర మంత్రులు, ఉన్నతాధికారులతో చర్చించే అవకాశముంది. వసంత్ విహార్లో కొత్తగా నిర్మించిన భారత రాష్ట్ర సమితి జాతీయ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించనున్నారు.

ఆ మందులు వాడొద్దు : ఆకుల సంజయ్ రెడ్డి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తప్పుగా లేబుల్ చేయబడిన థైరాయిడ్ ఔషధం థైరోనార్మ్ బ్యాచ్ మందులను వాడొద్దని తెలంగాణ ఫార్మా సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు ఆకుల సంజయ్ రెడ్డి హెచ్చరించారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. బ్యాచ్ నెంబర్ ఏఈజేఓ713 మందులుంటే వాటిని మెడికల్ షాపుల్లో ఫార్మసిస్ట్‌లకు ఇచ్చేయాలని సూచించారు. అబాట్ కంపెనీ 25 మైక్రోగ్రామ్ లేబుల్ సీసాలో తప్పుగా 88 మైక్రోగ్రామ్ ట్యాబ్లెట్లను వేసినట్టు ప్రకటించిందనీ, వాటినీ రీకాల్ చేసిందని గుర్తుచేశారు. ఇప్పటికే ఈ ట్యాబ్లెట్లను మధ్యప్రదేశ్, తెలంగాణలో విక్రయించిందని తెలిపారు.

పీజీ ప్రవేశాల నోటిఫికేషన్ విడుదల

- 12 నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ
- జూన్ చివరి వారంలో ప్రవేశ పరీక్షలు ప్రారంభం



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్/ఓయూ

రాష్ట్రంలో 2023-24 విద్యాసంవత్సరంలో వివిధ విశ్వవిద్యాలయాలు, కాలేజీల్లో పీజీ, ఇంటిగ్రేటెడ్ పీజీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే కామన్ పీజీ ఎంట్రెన్స్ టెస్ట్ (సీపీజీఈటీ) నోటిఫికేషన్‌ను ఉన్నత విద్యామండలి చైర్మెన్ ఆర్ లింబాద్రి సోమవారం హైదరాబాద్‌లో విడుదల చేశారు. ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ల ప్రక్రియతోపాటు దరఖాస్తుల స్వీకరణ ఈనెల 12వ తేదీ నుంచి ప్రారంభం కానుంది. ఆలస్య రుసుం లేకుండా దరఖాస్తుల సమర్పణ గడువు వచ్చేనెల 11వ తేదీ వరకు ఉన్నది. ఆలస్య రుసుం రూ.500తో అదేనెల 18వ తేదీ వరకు, రూ.రెండు వేలతో 20వ తేదీ వరకు దరఖాస్తుల సమర్పణకు అవకాశమున్నది. జూన్ చివరివారంలో ఆన్‌లైన్‌లో ప్రవేశ పరీక్షల నిర్వహణ ప్రారంభమవుతుంది. రాష్ట్రంలోని ఉస్మానియా, కాకతీయ, తెలంగాణ, మహాత్మాగాంధీ, పాలమూరు, శాతవాహన, జేఎన్టీయూ హైదరాబాద్‌తోపాటు మహిళా విశ్వవిద్యాలయాల్లో పీజీ ప్రవేశాల కోసం సీపీజీఈటీ నోటిఫికేషన్ విడుదలైంది. ఇతర వివరాలకు www.osmania.ac.in లేదా https://cpget.tsche.ac. లేదా www.ouadmissions.com వెబ్‌సైట్లను సంప్రదించాలి. ఈ కార్యక్రమంలో ఓయూ, కేయూ, ఎంజీయూ, ఎస్‌యూ, మహిళా విశ్వవిద్యాలయం వీసీలు డి రవీందర్, టి రమేష్, సిహెచ్ గోపాల్‌రెడ్డి, ఎస్ మల్లేశ్, సీపీజీఈటీ కన్వీనర్ ఐ పాండురంగారెడ్డి, ఉన్నత విద్యామండలి కార్యదర్శి ఎన్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



సమస్యల సుడిగుండంలో కన్నడ ఓటరు

అవినీతి, అధిక ధరలు, నిరుద్యోగంతో ఏటికి ఎదురీత

- రైతులు, కూలీల పరిస్థితీ అంతంత మాత్రమే
- కుల-మత రాజకీయాలనే నమ్ముకున్న బీజేపీ



కర్నాటక అసెంబ్లీ ఎన్నికలకు కౌంట్‌డౌన్ మొదలైంది. కుల, మత సమీకరణల ఆధారంగా ఏ పార్టీ విజయం సాధిస్తుందనే విషయంపై ప్రధాన మీడియా అంచనాలు వేస్తోంది. రాష్ట్రంలో ప్రధానంగా లింగాయతులు, ఒక్కలిగుల ఓటు బ్యాంకుల పైనే ప్రధాన పార్టీలన్నీ ఆధారపడుతున్నాయి. ఈ రెండూ అక్కడ ప్రధాన కులాలు. ఇప్పటివరకూ బీజేపీకి అండగా ఉంటున్న లింగాయతులు ఈసారి ఏం చేస్తారన్న దానిపై చర్చ నడుస్తోంది. ఎందుకంటే కొందరు లింగాయత్ నేతలు ఇటీవల బీజేపీని వీడి కాంగ్రెస్ గూటికి చేరారు. మరోవైపు ఒక్కలిగులు జనతాదళ్ (ఎస్)కు మద్దతుగా ఉంటున్నారు. వీరి ఓట్లను చీల్చి లబ్ది పొందాలని బీజేపీ ప్రయత్నిస్తోంది. కుల సమీకరణలకు తోడు కర్నాటకలో ప్రాంతీయ వైవిధ్యాలు ఎక్కువగా కన్పిస్తుంటాయి.

బెంగళూరు: కర్నాటక ఎన్నికల ఫలితాలపై కులం, మతం, భాష, ప్రాంతం...ఇవే కాకుండా ఎన్నికలను ప్రభావితం చేసే ఇతర అంశాలు కూడా ఉన్నాయి.

వాటిని పరిశీలించే ముందు 2013, 2018 ఎన్నికలలో ప్రధాన పార్టీలు పొందిన ఓట్ల శాతాన్ని పరిశీలిద్దాం. 2018లో కాంగ్రెస్ 38 శాతం ఓట్లు పొందగా బీజేపీ 36.2 శాతం ఓట్లతో రెండో స్థానంలో నిలిచింది. అయితే సీట్ల విషయానికి వచ్చేసరికి కాంగ్రెస్‌కు 78 స్థానాలు మాత్రమే లభించగా బీజేపీకి 104 సీట్లు వచ్చాయి. 37 సీట్లు సాధించిన జేడీ (ఎస్) కాంగ్రెస్‌తో చేతులు కలపడంతో సంకీర్ణ ప్రభుత్వం ఏర్పడింది. అయితే ఆ తర్వాత జరిగిన కొన్ని పరిణామాలతో ఆ ప్రభుత్వం పడిపోయింది. కాంగ్రెస్, జేడీ (ఎస్)కు చెందిన పలువురు ఎమ్మెల్యేలు బీజేపీ వైపు ఫిరాయించడంతో బీఎస్ బొమ్మై నేతృత్వంలో కాషాయ ప్రభుత్వం ఏర్పడింది.

అంతకుముందు 2013లో జరిగిన ఎన్నికలు కూడా ఆసక్తికరంగానే సాగాయి. బీజేపీలో కీలక నేతగా ఉన్న బీఎస్ యడియూరప్ప పార్టీకి గుడ్‌బై చెప్పారు. కర్నాటక జనతా పక్ష (కేజేపీ) పేరిట వేరు కుంపటి పెట్టారు. దీంతో బీజేపీ ఓటు బ్యాంక్ చీలిపోయింది. ఆ పార్టీకి కేవలం 19.9 శాతం ఓట్లు మాత్రమే దక్కాయి. 36.6 శాతం ఓట్లతో కాంగ్రెస్‌కు స్పష్టమైన ఆధిక్యం లభించింది. అయితే 2014లో యడియూరప్ప తిరిగి సొంత పార్టీ గూటికి చేరారు. 2013 వరకూ బలమైన లింగాయత్ ఓటర్లు బీజేపీ పక్షానే ఉన్నారు. లింగాయత్ కులానికి చెందిన యడియూరప్ప రాజీనామాతో 2013లో ఆ పార్టీకి గట్టి ఎదురు దెబ్బ తగిలింది.

మరోవైపు కర్నాటకలో ఒక్కలిగులు మాత్రం స్థిరమైన వైఖరితోనే ఉంటున్నారు. వారి బలమంతా పాత మైసూరు ప్రాంతానికే పరిమితమైంది. వారు మొదటి నుండీ జేడీ (ఎస్)కే మద్దతు ఇస్తూ వస్తున్నారు. ప్రస్తుత ఎన్నికలలో బీజేపీ గెలుపును కోరుకుంటున్న కొన్ని మీడియా సంస్థలు మాత్రం ఒక్కలిగ ఓటర్లలో చీలిక వస్తుందని, అది బీజేపీకి ప్రయోజనం కలిగిస్తుందని అంచనా వేస్తున్నాయి. 2018 ఎన్నికలలో కోస్తా ప్రాంతంలోని అసెంబ్లీ స్థానాలు బీజేపీకి మంచి ఆధిక్యాన్ని తెచ్చిపెట్టాయి. ఆ ప్రాంతంలోని మొత్తం 19 స్థానాలలోనూ 16 స్థానాలు బీజేపీకే లభించాయి. అక్కడ ఆ పార్టీకి 52 శాతం ఓట్లు వచ్చాయి. మధ్య-మల్నాడ్ ప్రాంతంలోనూ బీజేపీ వైపే ఓటర్లు మొగ్గు చూపారు. ఆ ప్రాంతంలో బీజేపీ 43 శాతం ఓట్లు, 23 సీట్లు (మొత్తం సీట్లు 28) తెచ్చుకుంది. అన్ని కులాలు, మతాల వారూ నివసించే ప్రాంతాలలో బలపడిన హిందూత్వ నినాదం కాషాయ పార్టీకి లబ్ది చేకూర్చింది. అలా కొన్ని ప్రాంతాలలో అధిక ఓట్లు సాధించినా, లింగాయతుల మద్దతు లభించినా, మోడీ మేజిక్ పనిచేసినా... బీజేపీ 2018 ఎన్నికలలో పరాజయం చవిచూసింది. ఫిరాయింపులతో అధికారంలోకి రావడం వేరే విషయం. దీనిని బట్టి అర్థమయ్యే విషయమేమంటే ప్రజల మద్దతుతో కాకుండా ఫిరాయింపులను ప్రోత్సహించిన కారణంగానే బీజేపీ అధికారంలోకి రాగలిగింది.





అవినీతి ఊబిలో...

కర్నాటకలోని బీజేపీ ప్రభుత్వం అవినీతి ఊబిలో కూరుకుపోయింది. గత సంవత్సరం ఆగస్ట్‌లో 13 వేల ప్రయివేటు పాఠశాలలకు ప్రాతినిధ్యం వహిస్తున్న సంఘాలు ప్రధాని నరేంద్ర మోడీకి లేఖ రాస్తూ బొమ్మై ప్రభుత్వం లంచాలను సంస్థాగతం చేసిందని విమర్శించాయి. ఏ పనికైనా ప్రభుత్వ శాఖలు ముడుపులు డిమాండ్ చేయడం మొదలెట్టాయని, సాక్షాత్తూ ఆ శాఖ మంత్రే లంచాలు పుచ్చుకుంటున్నారని ప్రధాని దృష్టికి తెచ్చాయి. రాష్ట్రంలో పాతిక వేల కోట్ల విలువైన పనులకు సంబంధించిన బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని జనవరిలో కర్నాటక రాష్ట్ర కాంట్రాక్టర్ల సంఘం ఆరోపించింది. బిల్లులను ఆమోదించాలంటే 40 శాతం ముడుపులు అడుగుతున్నారని వాపోయింది. కాంట్రాక్టర్ల సంఘం ఉపాధ్యక్షుడిని బీజేపీ ఎమ్మెల్యే జీహెచ్. తిప్పారెడ్డి లంచం అడుగుతున్న ఆడియో టేపును కూడా వారు విడుదల చేశారు. ముడుపులు అడిగారన్న కారణంతో కాంట్రాక్టర్ సంతోష్ పాటిల్ ఆత్మహత్యకు పాల్పడడంతో 2022 ఏప్రిల్‌లో మంత్రి ఈశ్వరప్ప రాజీనామా చేయాల్సి వచ్చింది. రాబోయే ఎన్నికలలో బీజేపీ నాయకత్వం ఆయనకు టికెట్ నిరాకరించింది. కానీ ప్రధాని మోడీ ఆయనకు ఫోన్ చేసి పార్టీకి ఈశ్వరప్ప చేసిన సేవను మెచ్చుకున్నారు.



గత నెలలో బీజేపీ ఎమ్మెల్యే మదల్ విరూపాక్షప్ప కుమారుడు ప్రశాంత్ మదల్‌ను లోకాయుక్త పోలీసులు అరెస్ట్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ అధీనంలోని కర్నాటక సోప్స్ అండ్ డిటర్జెంట్స్ లిమిటెడ్‌కు (కేఎస్‌డీఎల్) ముడి పదార్థాలు సరఫరా చేసే కంపెనీ నుంచి లంచం అడిగినందుకు ఆయనను పోలీసులు అరెస్ట్ చేశారు. ప్రశాంత్ రూ. 40 లక్షలు లంచం తీసుకుంటూ దొరికిపోయాడు. ఎమ్మెల్యే ఆయన కుమారుడి నుంచి పోలీసులు రూ. 8.1 కోట్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఉదంతం నేపథ్యంలో కేఎస్‌డీఎల్ చైర్మన్ పదవికి విరూపాక్షప్ప రాజీనామా చేశారు. రాష్ట్రంలో పెద్దఎత్తున అవినీతి జరుగుతున్నప్పటికీ బీజేపీ కేంద్ర నాయకత్వం మాత్రం బొమ్మై నాయకత్వం పైనే విశ్వాసం ఉంచింది. 'సుపరిపాలన' అందిస్తున్నారంటూ బొమ్మైని కేంద్ర హోం మంత్రి అమిత్ షా అభినందిస్తున్నారు కూడా.

ద్రవ్యోల్బణం, నిరుద్యోగం కూడా...

ఓటర్ల నాడిని తెలుసుకునేందుకు ఎడినా అనే కన్నడ మీడియా సంస్థ ఇటీవల ఒక సర్వే నిర్వహించింది. అవినీతితో పాటు ద్రవ్యోల్బణం, నిరుద్యోగం సమస్యలు కూడా ఓటర్లను ప్రభావితం చేసే అవకాశం ఉందని ఆ సంస్థ అంచనా వేసింది. సర్వేలో పాల్గొన్న 68 శాతం మంది ఓటర్లు అవినీతిని ప్రస్తావించగా 47 శాతం మంది అధిక ధరలు, 34 శాతం మంది నిరుద్యోగం సమస్యలను ప్రస్తావించారు. పేదలకు మాత్రం అధిక ధరలే ప్రధాన సమస్యగా కన్పిస్తోంది. ధరాభారంతో ఇబ్బందులు పడుతున్నామని 51 శాతం మంది తెలిపారు. నిత్యావసరాలు, వంటగ్యాస్ ధరలు కూడా ఓటర్లపై ప్రభావం చూపబోతున్నాయి. ఈ ధరలు కుటుంబ బడ్జెట్‌ను తలకిందులు చేస్తున్నాయి. మరోవైపు గత రెండు మూడేండ్లుగా వేతనాలు మాత్రం ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా ఉన్నాయి. ప్రజా పంపిణీ వ్యవస్థ కూడా సరిగా పనిచేయడం లేదు. ఉచితంగా ఐదు కిలోల ఆహార ధాన్యాలను ఇచ్చే పథకాన్ని ఎత్తేశారు. వంట నూనెలు, వంట గ్యాస్ ధరలు ఆకాశంతో పోటీ పడి పెరుగుతున్నాయి. ఉజ్వల సబ్సిడీని తొలగించిన తర్వాత పరిస్థితి మరింత దారుణంగా తయారైంది.

రాష్ట్రంలో ఉద్యోగాల కల్పన కూడా ఆశాజనకంగా లేదు. మంచి వేతనాలు లభించే ఉద్యోగాలు లభించకపోవడంతో నిరుద్యోగులు తక్కువ వేతనం వచ్చే ఉద్యోగాలతోనే సరిపెట్టుకుంటున్నారు. వాటికి కూడా భద్రత లేకుండా పోతోంది. పొరుగున ఉన్న తమిళనాడు, కేరళ, ఆంధ్రప్రదేశ్‌తో పోలిస్తే వ్యవసాయ కూలి రేట్లు కూడా తక్కువగానే ఉంటున్నాయి. మరోవైపు ఐటి రంగంలో అంతర్జాతీయంగా నెలకొన్న మాంద్యం ప్రభావం బెంగళూరు పైన కూడా పడింది. వేలాది మంది ఐటీ ఉద్యోగులు ఉపాధి కోల్పోయారు.

కర్నాటకలో రైతుల పరిస్థితి కూడా దయనీయంగా ఉంది. వ్యవసాయోత్పత్తుల మార్కెట్ కమిటీలను ప్రభుత్వం రద్దు చేస్తోంది. ప్రభుత్వ సేకరణ విధానం లోపభూయిష్టంగా మారింది. పంటలకు నీటి లభ్యత కూడా తక్కువగానే ఉంది. బొమ్మై ప్రభుత్వం వ్యవసాయ భూములను వ్యవసాయేతర అవసరాలకు సేకరించే ప్రక్రియను ప్రోత్సహిస్తోంది. దీంతో రైతులు అభద్రతాభావానికి లోనవుతున్నారు.

కులం, మతం వంటి అంశాల కంటే పైన తెలిపిన సమస్యలే ఓటర్లపై ఎక్కువగా ప్రభావం చూపుతున్నాయి. బీజేపీ మాత్రం మత రాజకీయాల పైనే ఎక్కువగా ఆధారపడుతోంది. అందులో భాగంగానే హిజాబ్, లవ్ జిహాద్, ఉమ్మడి పౌరస్మృతి వంటి విచ్ఛిన్నకర అంశాలను ముందుకు తెస్తోంది. అయితే ఇవేవీ ఓటర్లపై ప్రభావం చూపబోవన్నది సుస్పష్టం. మరోసారి అధికారంలోకి రావాలనుకుంటున్న బీజేపీకి ఈసారి గట్టి పోటీ ఎదురవుతోందనడంలో సందేహం లేదు.

రాజద్రోహ చట్టం పున:పరిశీలనపై సంప్రదింపులు

న్యూఢిల్లీ : బ్రిటిష్ కాలం (152 ఏండ్ల) నాటి రాజద్రోహ చట్టాన్ని పున్ణపరిశీలించడంపై సంప్రదింపుల ప్రక్రియ చివర దశలో ఉందని, చట్టాన్ని సవరించేందుకు తాము ఆసక్తిగా ఉన్నామని కేంద్ర ప్రభుత్వం తెలిపింది. రాజద్రోహ చట్టాన్ని సవాల్ చేస్తూ ఎడిటర్స్ గిల్డ్, మేజర్ జనరల్ (రిటైర్డ్) ఎస్‌జి వొంబత్కరే, మాజీ కేంద్ర మంత్రి అరుణ్ శౌరీ, పీపుల్స్ యూనియన్ ఫర్ సివిల్ లిబర్టీస్ (పీయూసీఎల్) సహా మొత్తం16 పిటిషన్లు దాఖలయ్యాయి. ఈ పిటిషన్లను సీజేఐ జస్టిస్ డివై చంద్రచూడ్, జస్టిస్ జెబి పార్దివాలాతో కూడిన ధర్మాసనం సోమవారం విచారించింది. దేశద్రోహాన్ని నేరంగా పరిగణించే భారత శిక్షాస్మృతి (ఐపీసీ)లోని సెక్షన్ 124ఏను పున్ణపరిశీలించే అంశంపై కేంద్ర ప్రభుత్వ అభిప్రాయాన్ని ధర్మాసనానికి అటార్నీ జనరల్ (ఏజీ) ఆర్. వెంకటరమణి తెలిపారు. ఈ ప్రక్రియ చివరి దశలో ఉందనీ, పార్లమెంటుకు వెళ్లే ముందు దానిని న్యాయస్థానానికి చూపుతామని అన్నారు. 'పార్లమెంటు వర్షాకాల సమావేశాల తరువాత ఈ అంశాన్ని తదుపరి విచారణకు దయచేసి వాయిదా వేయండి' అని ఆయన ధర్మాసనాన్ని కోరారు. సవరించిన చట్టాన్ని పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో ప్రవేశపెట్టే అవకాశం ఉంది. అందువల్ల పార్లమెంట్ వర్షాకాల సమావేశాల తరువాత ఆగస్టు రెండో వారానికి ఈ కేసు విచారణను ధర్మాసనం వాయిదా వేసింది.

రాజద్రోహం చట్టాన్ని నిలుపుదల చేస్తూ 2022 మే 11న అత్యున్నత న్యాయస్థానం ఆదేశించింది. ఐపీసీ సెక్షన్ 124ఏ ప్రకారం రాజద్రోహ నేరానికి సంబంధించి ఎలాంటి కేసులు నమోదు చేయకూడదని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించింది. కేంద్ర ప్రభుత్వ కసరత్తు పూర్తియ్యే వరకు ఈ నిబంధన కింద పెండింగ్‌లో ఉన్న అన్ని విచారణల దర్యాప్తు కొనసాగించొద్దని, బలవంతపు చర్యలు తీసుకోవద్దని ధర్మాసనం ప్రభుత్వాన్ని ఆదేశించింది. అత్యున్నత న్యాయస్థానం ఆదేశానుసారం దేశద్రోహ కేసుల్లో అండర్ ట్రయల్ ఖైదీలుగా జైళ్లల్లో ఉన్న చాలా మంది వ్యక్తులకు వివిధ కోర్టులు బెయిల్ మంజూరు చేశాయి. దీనిపై కేంద్రం తన అభిప్రాయాన్ని తెలిపాలని కేంద్ర ప్రభుత్వాన్ని గతేడాది మేలో సుప్రీంకోర్టు ఆదేశించింది. అయితే ఈ చట్టాన్ని పున్ణ పరిశీలించేందుకు మరింత గడువు కావాలని కేంద్రం గతేడాది అక్టోబర్ 31న కోరింది. సవరించిన చట్టాన్ని వర్షాకాల సమావేశాల్లో ప్రవేశపెట్టే అవకాశం ఉంది. స్వాతంత్రానికి పూర్వం, మహాత్మా గాంధీ, బాలగంగాధర తిలక్‌తో సహా స్వాతంత్ర సమరయోధులపై ఈ నిబంధన బ్రిటిష్ వారు ప్రయోగించారు. ఇటీవలి కాలంలో రచయిత్రి అరుంధతీ రాయ్, విద్యార్థి కార్యకర్త ఉమర్ ఖలీద్, జర్నలిస్ట్ సిద్ధిక్ కప్పన్‌లతో దేశంలో రాజద్రోహం కేసుల సంఖ్య పెరుగుతున్నది.

వెంటాడుతున్న వర్షం..

- మొలకెత్తుతున్న మొక్కజొన్న
- చేతికొచ్చిన పంటలు పాడవుతుండటంతో రైతన్నల ఆందోళన

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

మాడు పగిలే ఎండాకాలంలో అకాల వర్షాలు రైతులను చిన్నాభిన్నం చేస్తున్నాయి. పంట నష్టాలు, ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులు, పిడుగులు.. ఆగని కుండపోత.. సాయంత్రం మొదలైతే చాలు దంచికొడుతోంది. దాంతో చేతికొచ్చిన పంట ఆగమవుతుండటంతో రైతన్నకు కన్నీరు తప్పడం లేదు. వరి చేనులో నీరు నిలిచి నేలపాలయ్యాయి. కొనుగోలు కేంద్రాల్లో ఉన్న వరి ధాన్యం రాశులు తడిసి ముద్దవుతున్నాయి. మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ డివిజన్ వ్యాప్తంగా ఆదివారం సాయంత్రం నుంచి కురుస్తున్న వర్షాలకు రైతులు ఇబ్బందులు పడుతున్నారు. వర్షాల వల్ల కోతదశలో ఉన్న పంటలు పాడవుతున్నాయి. వాటిని కోయడం కూడా సమస్యగానే మారుతోంది. కోయకుండా పొలాల్లో ఉంచడం వల్ల రంగు మారుతుంది.మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ మండలంలోని అమ్మాపురం, ఖానాపురం, కొమ్మనపల్లి, చింతలపల్లి, మడూరు, మాటేడు, ఫతేపురం, తదితర కొనుగోలు సెంటర్లలో ధాన్యపు రాశుల చుట్టూ నీరు నిలిచి దాన్యం తడుస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం గత నెల 13వ తేదీన అధికారికంగా ధాన్యం కొనుగోలును ప్రారంభించింది. 15 రోజులవుతున్నా మందకొడిగా కొనుగోలు జరుగుతోంది. నెల రోజుల నుంచి వరి ధాన్యం కొనుగోలు సెంటర్లలో పోసుకొని రైతులు వర్షాలకు ఇబ్బందులు పడుతున్నారు. ధాన్యాన్ని తూకం వేసి మిల్లులకు తరలించడంలో అధికారులు విఫలమవుతున్నారు.

జీఓ నెం.58,59లకు మరో నెల రోజుల గడువు

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

హైదరాబాద్, సికింద్రాబాద్ జంటనగరాల్లోని మున్సిపాలిటీల పరిధిల్లో ఉన్న పేదల ఇండ్ల నిర్మాణం కోసం ఇబ్బందులు లేకుండా, నిబంధనల మేరకు వారి ఇంటి స్థలాలను క్రమబద్ధీకరించి, న్యాయపరమైన హక్కులను కల్పిస్తామని ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు స్పష్టం చేశారు. ఇందుకు సంబంధించి నోటరీ స్థలాలను జీవో 58,59ల ప్రకారం క్రమబద్ధీకరించుకోవడానికి ఉన్న గడువును మరో నెల రోజులపాటు పొడిగిస్తున్నట్టు ఆయన సోమవారం ప్రకటించారు. ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రజలను ఆయన కోరారు. తక్షణమే తమ తమ నియోజకవర్గాల పరిధిలోని ఎమ్మెల్యేలను కలిసి తమకున్న నోటరీ తదితర ఇండ్ల స్థలాల రెగ్యులేషన్ సమస్యలను తెలుపుకోవాలని సూచించారు. అన్ని సమస్యలను క్రోడీకరించి, పరిష్కరించి, వారికి న్యాయపరమైన హక్కులతో కూడిన పట్టాలను ప్రభుత్వం అందజేస్తుందని సీఎం తెలిపారు. ఏకకాలంలో ఒకే మొత్తంలో పేదల ఇండ్ల సమస్యలు పరిష్కారం కావాలనేది ప్రభుత్వ ఉద్దేశమని అన్నారు.

ఇందుకు సంబంధించిన ప్రత్యేక డ్రైవ్‌ను నిర్వహించనున్నట్టు ఆయన పేర్కొన్నారు. అదే సందర్భంలో వ్యవసాయ భూముల నోటరీ సమస్యలను కూడా పరిష్కరిస్తామని తెలిపారు. త్వరలోనే ఇందుకు సంబంధించి కలెక్టర్ల కాన్ఫరెన్సు కూడా నిర్వహిస్తామని స్పష్టం చేశారు. ఈ అంశాలన్నింటిపై సచివాలయంలో హైదరాబాద్, సికింద్రాబాద్ జంట నగరాల పరిధిలోని ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రిని సోమవారం కలిసి విజ్ఞప్తి చేశారు. వారి విజ్ఞప్తి మేరకు నోటరీ, 58,59 జీవోలకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి సీఎం సానుకూలంగా స్పందించారు. మరో నెల రోజుల గడువు పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి మల్లారెడ్డి, ఎమ్మెల్సీలు శేరి సుభాష్‌రెడ్డి, నవీన్‌కుమార్, ఎమ్మెల్యేలు అరికెపూడి గాంధీ, మాగంటి గోపినాథ్, దానం నాగేందర్, మాధవరం కష్ణారావు, జాజుల సురేందర్, ఆత్రం సక్కు, ఎంఐఎం ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీ, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, సీఎం ముఖ్యకార్యదర్శి నర్సింగ్‌రావు, కార్యదర్శు స్మితాసభర్వాల్, ప్రియాంకవర్గీస్, రెవెన్యూశాఖ ముఖ్యకార్యదర్శి నవీన్‌మిట్టల్ తదితరులు పాల్గొన్నారు.

కర్నాటక ఎన్నికలకు సహకరించాలి

- ఆరు రాష్ట్రాల డీజీపీలకు సీఈసీ రాజీవ్ కుమార్ ఆదేశం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కర్నాటకలో ఈ నెల 10న జరగనున్న ఎన్నికలకు సరిహద్దు రాష్ట్రాలు పూర్తి సహకారం అందించాలని కేంద్ర ముఖ్య ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ ఆయా రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులు, డీజీపీలను ఆదేశించారు. సోమవారం ఆయన కర్నాటకతో పాటు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, గోవా, కేరళ, తమిళనాడు రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులు, డీజీపీలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. పోలింగ్ స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు వీలుగా ఏర్పాట్లను సమీక్షించారు. "సరిహద్దు రాష్ట్రాల నుంచి అక్రమంగా తరలిస్తున్న నగదు, మద్యం, డ్రగ్స్ తదితరాలను అరికట్టేందు కు చెక్‌పోస్టులను, పెట్రోలింగ్‌ను పెంచాలి. ఫ్లయింగ్ స్క్వాడ్‌లు, మొబైల్ స్క్వాడ్‌లను కూడా ఏర్పాటు చేయాలి. బోగస్ ఓటర్ల పరిశీలన చేపట్టాలి. ముఖ్యంగా పోలింగ్‌కు ముందు చివరి 72 గంటల సమయం లో కర్నాటకకు ఆనుకుని ఉన్న సరిహద్దు జిల్లాల నుంచి ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చే అవకాశం ఉన్నందున గట్టి నిఘా ఉంచాలి.. " అని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి మాట్లాడు తూ రాష్ట్ర సరిహద్దుల్లో నగదు, అక్రమ మద్యం, మాదక ద్రవ్యాలు, ఇతర వస్తువుల తరలింపును నిరోధించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చర్యల గురించి వివరించారు. కర్నాటక ప్రభుత్వంతో రాష్ట్ర ప్రభుత్వం సంప్రదింపులు జరుపుతున్నదనీ, ఆ రాష్ట్రంలో స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించేందుకు పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. కర్నాటక సరిహద్దు జిల్లాల నుంచి తెలంగాణలోకి వ్యక్తుల రాకపోకలు, సామగ్రి తరలింపును పర్యవేక్షించడానికి పోలీస్, ఎక్సైజ్ శాఖల చెక్ పోస్ట్ లను పెంచుతున్నామని వివరించారు. కట్టుదిట్టమైన నిఘా నిర్వహిస్తున్నామని చెప్పారు.

పారిశుధ్య కార్మికులకు రూ. వెయ్యి వేతనం పెంపు

(మొదటిపేజీ తరువాయి)

రాష్ట్రంలోని మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీల్లో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులందరికీ ఈ వేతన పెంపు వర్తిస్తుందన్నారు. పెరిగిన వేతనాలు తక్షణమే అమల్లోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. త్వరలోనే ఆర్టీసీ కార్మికుల వేతనాలను కూడా పెంచు తామనీ, ఆ దిశగా చర్యలు తీసుకోవాలని ఆర్థిక శాఖను ఆదేశించామని తెలిపారు. 'సఫాయన్నా..నీకు సలాం అన్నా..' అనే నినాదంతో పారిశుధ్య కార్మికుల కృషిని, త్యాగా లను గుర్తిస్తూ వారి సంక్షేమానికి, అభివృద్ధికి తమ ప్రభుత్వం నిబద్ధతతో పనిచేస్తున్నదన్నారు. రాష్ట్రంలో కష్టించి పనిచేసే ప్రతి కార్మికుని సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని నొక్కి చెప్పారు. తెలంగాణ పల్లెలు, పట్టణాలు గుణాత్మక అభివృద్ధిని సాధించడంలోనూ, జాతీయ, అంతర్జా తీయ స్థాయిలో అవార్డులు రావడంలోనూ పారిశుధ్య కార్మికుల శ్రమ పాత్ర మరువలేనిదని కొనియాడారు. కార్మికు ల కష్టసుఖాలను తెలుసుకుంటూ వారికి అండగా నిలబడు తున్నామని చెప్పారు.పారిశుధ్య కార్మికులు కృతజ్ఞతా భావం తో మనస్ఫూర్తిగా పని చేస్తూ రాష్ట్రాభివృద్ధిలో భాగస్వా ములు కావడం పట్ల సీఎం కేసీఆర్ హర్షం వ్యక్తం చేశారు.

తెలంగాణ ప్రభుత్వం
ఆదిబట్ల పురపాలక సంఘం: రంగారెడ్డి జిల్లా
కొటేషన్లు ఇచ్చుటకు ఆసక్తి వ్యక్తీకరణ (ఇఓఐ)
పత్రికా ప్రకటన
తేదీ: 01.05.2023
ఆదిబట్ల పురపాలక సంఘం వందలి టియుఎఫ్ఐడిసి నిధుల నుండి నూతనంగా అభివృద్ధి చేయవలసిన పనులకు (రోడ్లు, డ్రైనేజీ), సంబంధించిన (డిటైల్డ్ ప్రాజెక్టు రిపోర్టు) చేయించుట గురించి ఒక ఏజెన్సీని (ఇఓఐ) ఆసక్తి వ్యక్తీకరణ ద్వారా ఎంగేజ్ చేసుకొనుటకు దరఖాస్తులు స్వీకరించబడును. దరఖాస్తుదారులు రూ.10,000/- అను కమీషనర్ ఆదిబట్ల మున్సిపాలిటీ పేరున తీసిన నాన్ రిఫండబుల్ డి.డి.ని చెల్లించి దరఖాస్తుదారులు తమ కొటేషన్లను సీల్డు కవరు రూపంలో సమర్పించుటకు ఆఖరి తేదీ: 05.05.2023వ సా.5.00గం.ల వరకు. పూర్తి సమాచారము కోసం కార్యాలయ సమయాలలో సంప్రదించగలరు. ఫోన్ నెం.9133898428.
DIPR R.O.No.1068-PP/CL/ADVT/1/2023-24
సం/- కమీషనర్, ఆదిబట్ల మున్సిపాలిటీ

యూనియన్ బ్యాంక్ Union Bank of India
అసెట్ రికవరీ బ్రాంచ్
249/3ఆర్, 1వ అంతస్తు, మెయిన్ రోడ్, ఎస్.ఆర్. నగర్, హైదరాబాద్-500038.
సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీస్
49.50 | 110530100027411 | 63.63
తేదీ: 28-04-2023, ప్రదేశం: హైదరాబాద్
అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

వెట్టి చాకిరి విముక్తి దినం 'మేడే'

సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం



నవ తెలంగాణ - ఖమ్మం రూరల్

కార్మికులు వెట్టి చాకిరీ విముక్తి కోసం పోరాడి, ఎనిమిది గంటల పని దినాన్ని సాధించుకున్న రోజే మే డే అని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. ఖమ్మం జిల్లా ఖమ్మం రూరల్ మండలంలోని తెల్దారుపల్లి, నాయుడుపేట, ఆరెకోడు, కాచిరాజుగూడెం, ఏదులాపురం గ్రామాల్లో సోమవారం మేడే సందర్భంగా సీపీఐ(ఎం), సీఐటీయూ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమాలకి తమ్మినేని హాజరై జెండావిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. 137 ఏండ్ల చరిత్ర కలిగిన ప్రపంచ కార్మిక దినోత్సవం 'మే' డేనని తెలిపారు. 'ప్రపంచ కార్మికులారా ఏకంకండి' అనే నినాదంతో మేడే వేడుకలు నిర్వహిస్తున్నామని, నేడు రాష్ట్రంలో, దేశంలో వర్గాలకు అతీతంగా కార్మికులు, కర్షకులు ఏకం కావాలని పిలుపునిచ్చారు. బీజేపీ అధికారం చేపట్టాక 44 లేబర్ కోడ్‌లను రద్దు చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. మోడీ ప్రభుత్వం ఒకపక్క కార్పొరేట్ అనుకూల విధానాలు.. మరోవక్క మతోన్మాద చర్యలను రెచ్చగొడుతూ కులం, మతం, ప్రాంతం పేరుతో ప్రజల మధ్య చిచ్చు పెడుతూ వర్గ ఐక్యతను దెబ్బతీస్తుందన్నారు. మనుధర్మం ఆధారంగా ప్రభుత్వ పాలన కొనసాగించాలని ప్రయత్నం చేస్తుందని విమర్శించారు.

ఈ విధానాల ఫలితంగా రోజురోజుకీ అంతరాలు పెరిగిపోతున్నాయని, ఆకలి, సమస్యలు, అంతరాలు ఉన్నంతకాలం ఎర్ర జెండా ఉంటుందని, దీన్ని ఆపడం ఎవరి తరం కాదని స్పష్టంచేశారు. ఎర్రజెండా నీడన మేడే స్ఫూర్తితో రాబోయే రోజుల్లో సీపీఐ(ఎం), సీఐటీయూ ఆధ్వర్యంలో నిర్వహించే పోరాటాలు, ఆందోళనలకు కార్మికులంతా ఐక్యంగా పోరాటాల్లోకి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, జిల్లా కమిటీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ పాలనలో కార్మిక హక్కుల హరణ

- లౌకికరాజ్యాన్ని మత రాజ్యంగా మార్చే కుట్ర : కార్మికవర్గం సంఘటితమై బీజేపీని ఓడించాలి : సారంపల్లి మల్లారెడ్డి
- సీఐటీయూ కార్యాలయంలో అరుణపతాకాన్ని ఎగురవేసిన పి.రాజారావు



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

బీజేపీ పాలనలో కార్మిక హక్కుల హననం జరుగుతున్నదని అఖిల భారత రైతు సంఘం సీనియర్ నేత సారంపల్లి మల్లారెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. లౌకిక రాజ్యాన్ని మత రాజ్యంగా మార్చే కుట్ర జరుగుతున్నదని వాపోయారు. కార్మికవర్గమంతా సంఘటితమై ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న బీజేపీని ఓడించాలని పిలుపునిచ్చారు. సోమవారం హైదరాబాద్‌లోని సీఐటీయూ రాష్ట్ర కార్యాలయంలో మేడే ఉత్సవాన్ని ఆ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి పాలడుగు భాస్కర్ అధ్యక్షతన నిర్వహించారు. ఆ సంఘం సీనియర్ నేత పి.రాజారావు అరుణపతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ..చికాగో నగరంలో కార్మికులు పోరాట ఫలితంగానే నేడు ప్రపంచవ్యాప్తంగా 8 గంటల పనివిధానం అమలవుతున్నదని తెలిపారు. అయితే, నేడు మన పాలకులు ఆ విధానానికి తూట్లు పొడిచి 12 గంటల పనివిధానాన్ని తెచ్చే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. అదే సమయంలో సమాఖ్య విధానానికి తూట్లు పొడుస్తూ కేంద్రం అధికారాన్నంత తన గుప్పిట్లోకి తీసుకుంటున్నదన్నారు. ఈ విధానాలను తిప్పికొట్టేందుకు అన్ని ప్రజా సంఘాలు, కార్మికులు, కర్షకులు, వ్యవసాయ కార్మికులు, రైతులు, కూలీలు, విద్యార్థి, యువకులు ఐక్య పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్. వెంకట్‌రాములు, రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. సాగర్, డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్, వృత్తి దారుల సమన్వయ కమిటీ రాష్ట్ర కన్వీనర్ ఎస్వీ. రమణ మాట్లాడారు. రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పి. జంగారెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం ఉపాధ్యక్షులు బుర్రి ప్రసాద్, సీఐటీయూ నాయకులు అర్చటి ప్రసాద్, వ్యవసాయ కార్మిక సంఘం మహిళా కూలీల కన్వీనర్ బి. పద్మ, రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి పి. ఆశయ్య, గొర్రెల, మేకల పెంపకందారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉడుత రవీందర్, నాయకులు ఆంజనేయులు, ఎ. సునీత, స్వర్ణ, వి. సువర్ణ, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సింగారం గ్రామంలో ఏకకాలంలో 13 ఇండ్లల్లో చోరీ

- గ్రామస్తులు పండుగలో ఉండగా ఘటన



నవతెలంగాణ - రాజాపేట

తాళం వేసిన 13 ఇండ్లలో ఏకకాలంలో చోరీలు జరిగాయి. ఈ ఘటన యాదాద్రిభువనగిరి జిల్లా రాజపేట మండలంలోని సింగారం గ్రామంలో ఆది వారం రాత్రి జరిగింది. ఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి, బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని సింగారం పరిధి జాల, బేగంపేటలో ఆదివారం గ్రామదేవతల పండుగ చేశారు. గ్రామస్తులంతా ఇండ్లకు తాళాలు వేసి వెళ్లారు. ఈ సమయంలో చింతల చంద్రయ్య, నరబోయిన కనకయ్య, కోక్కల కిష్టయ్య, చింతల ఐలయ్య, బోనాల వెంకటయ్య, బత్తుల లింగయ్య, ఇద్దల భూలక్ష్మి, మదూరి పద్మ, బొల్లారం ఎల్లయ్య, బొల్లారం నరసయ్య, వంపు బాల నరసయ్య, కోక్కల ఎల్లయ్య బత్తుల కిష్టయ్య ఇండ్లల్లో దొంగలు చోరీ చేశారు. బీరువాలు పగులగొట్టి మొత్తం 13 ఇండ్లల్లో 3 లక్షల నగదు, 9 తులాల బంగారం, వంద తులాల వెండిని ఎత్తుకెళ్లారు. సమాచారం తెలుసుకున్న యాదగిరిగుట్ట సీఐ సురేందర్, ఆలేరు ఎస్ఐ వెంకట్ శ్రీను, గుండాల ఎస్ఐ యాకన్న గ్రామాన్ని సందర్శించారు. క్లూస్ టీం సాయంతో వివరాలు సేకరించారు. ఈ మేరకు కేసు దర్యాప్తులో ఉంది.

మే డే స్ఫూర్తిని దెబ్బతీసేందుకు మనువాదుల కుట్ర

- పేదరికం, నిరుద్యోగం, అసమానతలపై నిరంతరం పోరాటం
- సామాజిక న్యాయం కోసం ఐక్య ఉద్యమాలు: సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జె.వెంకటేష్
- ఎంహెచ్‌భవన్‌లో ఘనంగా మే డే ఉత్సవాలు
- ఎర్రజెండాను ఆవిష్కరించిన సీనియర్ ఉద్యోగి శేఖర్



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

'కార్మికులు తమ హక్కుల సాధనతోపాటు పేదరికం, నిరుద్యోగం, అసమానతలు, మహిళలపై లైంగికదాడులకు వ్యతిరేకంగా ఐక్య ఉద్యమాలు నిర్వహించాలి. సామాజిక న్యాయం కోసం నిరంతరం పోరాటాలు నిర్వహించాలి. ప్రపంచ వ్యాప్తంగా కార్మికులు తమ హక్కుల కోసం, 8గంటల పని విధానాన్ని సాధించడానికి జరిగిన చికాగో పోరాటాన్ని దెబ్బతీసేందుకు మానువాదులు కుట్ర చేస్తున్నారు. కులం, మతం పేరుతో కార్మికుల మధ్య చిచ్చుపెట్టడానికి విశ్వకర్మ జయంతిని తెరపైకి తీసుకొచ్చారు' అని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జె.వెంకటేష్ అన్నారు. హైదరాబాద్‌లోని నవతెలంగాణ ప్రధాన కార్యాలయం (ఎంహెచ్‌భవన్)లో సోమవారం నిర్వహించిన మే డే ఉత్సవాల్లో సీనియర్ ఉద్యోగి శేఖర్ ఎర్రజెండాను ఆవిష్కరించారు. అనంతరం నవతెలంగాణ ఎడిటర్ ఆర్.సుధాభాస్కర్ అధ్యక్షతన నిర్వహించిన సభలో వెంకటేష్ మాట్లాడుతూ తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల ప్రభుత్వాలు పనిగంటల విషయంలో యాజమాన్యాలకు అనుకూలంగా నిర్ణయాలు చేశారని తెలిపారు. రాష్ట్రంలో షెడ్యూల్ పరిశ్రమల్లో కనీస వేతనాల ఉత్తర్వులను సర్కార్ తాత్సారం చేస్తున్నదని, ఆయా జీవోల వల్ల సర్కార్‌పై పైసా భారం పడకపోయినా రాజకీయ కారణాల రీత్యా తొక్కిపట్టడం సరైందికాదన్నారు. ప్రపంచంలోని 129దేశాల్లో సమ్మెలపై నిషేధాలు ఉన్నాయని, అయినా కార్మికులు తమ హక్కుల కోసం పోరాటాలు చేస్తున్నారని గుర్తుచేశారు. ఎర్రజెండా ఎల్లలు దాటిందని గుర్తు చేశారు. పబ్లిక్ సెక్టార్ కంపెనీలను ప్రయివేటు పరం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం వాటి భూములను సైతం అమ్మడానికి చర్యలు ప్రారంభించిందని తెలిపారు. విద్యుత్ సవరణ బిల్లు, జాతీయ విద్యావిధానాలకు వ్యతిరేకంగా పోరాడాల్సిన అవసరముందని చెప్పారు. మనువాద భావజాలానికి వ్యతిరేకంగా మే డే వారోత్సవాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కార్మికులు, నవతెలంగాణ ఉద్యోగులు కృషి ఆ రకంగా చేయాలని పిలుపునిచ్చారు. ఏఐఐఈఏ మాజీ ప్రధాన కార్యదర్శి కె.వేణుగోపాల్ మాట్లాడుతూ మన రాష్ట్రంలో ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ పేరుతో కార్మిక చట్టాలకు తూట్లు పొడుస్తున్నారని అన్నారు. కులాలు, మతాల కతీతంగా కార్మికులు తమ హక్కుల కోసం ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. నవతెలంగాణ చీఫ్ జనరల్ మేనేజర్(సీజీఎం) పి.ప్రభాకర్ మాట్లాడుతూ కరోనా కష్టకాలంలో సంస్థను నిలబెట్టేందుకు ఉద్యోగులు ఎంతో కష్టపడి పనిచేశారని అన్నారు. ఉద్యోగుల సంక్షేమానికి సంస్థ కూడా శాయశక్తుల కృషి చేస్తున్నదని తెలిపారు. మే డే స్ఫూర్తితో సంస్థ అభివృద్ధికి మరింత అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. నవతెలంగాణ పబ్లిషింగ్ హౌస్ ఎడిటర్ కె.ఆనందాచారి మాట్లాడుతూ ప్రపంచంలో ప్రజలు ఒక్క శ్రమ ఆధారంగానే ఐక్యమవుతారని వివరించారు. అందులో భాగంగానే 'ప్రపంచ కార్మికులా.. ఏకం కండి' అంటూ మార్క్స్ పిలుపునిచ్చారని గుర్తుచేశారు. 'హిందువులు - బంధువులు' అని బీజేపీ నేతలు గొప్పగా చెబుతున్నారని, సంపదను సృష్టిస్తున్న కార్మికులు, సంపదను అనుభవిస్తున్న పెట్టుబడిదారులు బంధువులు ఎలా అవుతారని ప్రశ్నించారు. పెట్టుబడిదారులు, కార్మికుల మధ్య హీన, నీచ, వర్ణబేధాలు ఉన్నాయని తెలిపారు. ఒకే దేశం, ఒకే ఎన్నిక, ఒకే పన్ను, ఒకే మతం గురించి మాట్లాడుతున్నా కేంద్ర మంత్రులు, బీజేపీ నేతలు ఒకే కులం ఉండాలని ఎందుకు మాట్లాడడంలేదని ప్రశ్నించారు. నవతెలంగాణ న్యూస్ ఎడిటర్ రాంపల్లి రమేష్ మాట్లాడుతూ చికాగో నెత్తుటి పోరాటంతోనే 8గంటల పని విధానం వచ్చిందని తెలిపారు. దాని ద్వారానే ప్రపంచంలో కోట్లాది రూపాయల సంపద పొగైందని, అయినా ప్రపంచ జనాభాలో సగం ఆర్ధాకలితో అలమటిస్తున్నారని అన్నారు. ఒక 12గంటల పనివిధానంతో దోపిడీకి అడ్డూఅదుపు లేకుండా పోతున్నదని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్లు నరేందర్‌రెడ్డి, రఘు తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల హక్కులను కాలరాస్తున్న బీజేపీ ప్రభుత్వం

- ప్రపంచంలో అతిపెద్ద కులం.. కార్మిక కులం: ఆర్థిక, వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్ రావు



నవ తెలంగాణ - సిద్దిపేట

కేంద్ర ప్రభుత్వం కార్మికుల హక్కులు కాల రాస్తున్నదని, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో కార్మికుల శ్రమ దోపిడీ జరుగుతున్నదని ఆర్థిక, వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు అన్నారు. ప్రపంచంలో అతి పెద్ద కులం కార్మికుల కులమని, మనమంతా కార్మిక కులమేనని, అలసి పోకుండా నిరంతరం వెలుగును ఇచ్చేవాడు సూర్యుడని, అలసిపోకుండా ప్రపంచానికి సేవ చేసేవాడు కార్మికుడని తెలిపారు. సోమవారం మేడే సందర్భంగా బీఆర్‌టీయూ ఆధ్వర్యంలో సిద్దిపేట పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం మంత్రి బీఆర్ఎస్ జెండా ఎగరేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్మికులకు కులం, మతం లేదని, కార్మికుల శ్రేయస్సు కోసం రాష్ట్ర ప్రభుత్వం చాలా పని చేస్తున్నదని తెలిపారు. కార్మికులను గుర్తించాల్సిన బాధ్యత అన్ని ప్రభుత్వాలపై ఉన్నదన్నారు. బీజేపీ పాలిత 16 రాష్ట్రాల్లో బీడీ కార్మికులను పట్టించుకోవడం లేదని, ఆ విషయం కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోలేదని వాపోయారు. ప్రపంచానికి సూర్యుడు వెలుతురు ఇస్తే., కార్మికుడు తన చెమట చుక్కలతో పని చేసి అందరి జీవితాల్లో వెలుగు నింపుతున్నారని కొనియాడారు. బీడీ, భవన నిర్మాణ కార్మికులకు రూ.6 లక్షల బీమాను బీఆర్ఎస్ ప్రభుత్వం అందిస్తుందన్నారు. కార్మిక లోకం కలసి పనిచేయాలని, కార్మికులను సంఘటితం చేయాలని కోరారు.

కార్యక్రమంలో బీఆర్‌టీయూ రాష్ట్ర కార్యదర్శి మంచే నర్సింలు, మాజీ మున్సిపల్ చైర్మెన్ రాజనర్సు, రాష్ట్ర నర్సింగ్ కౌన్సిల్ సభ్యులు పాల సాయిరాం, మచ్చ వేణుగోపాల్ రెడ్డి, బీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షులు పిండి అరవింద్, నాయకులు ఎల్లు రవీందర్ రెడ్డి, బండారి నర్సింలు, సంజీవులు, శ్రీమతి, లక్ష్మి, శ్రీనివాస్, శోభన్, బాలు, ఐలారెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

ప్రజల మన్‌కీ బాత్ వినండి

- మోడీకి సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జ్యోతి విజ్ఞప్తి
- ఎంబీ భవన్‌లో ఘనంగా మేడే వేడుకలు



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ప్రధాని మోడీ మన్ కీ బాత్ పేరుతో ఆయన మనసులో మాట చెప్తారని, కానీ ప్రజల మన్‌కీ బాత్‌ను ఆయన వినాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు టి జ్యోతి విజ్ఞప్తి చేశారు. భారతదేశానికి ఒలింపిక్ పతకాలు తెచ్చిన రెజ్లర్లు ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద ధర్నా చేస్తున్నారని వాపోయారు. మోడీ ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి ఇది నిదర్శనమని విమర్శించారు. సోమవారం హైదరాబాద్‌లోని ఎంబీ భవన్‌లో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అరుణపతాకాన్ని జ్యోతి ఆవిష్కరించారు. 'మేడే వర్ధిల్లాలి, ప్రజా పోరాటాలు వర్ధిల్లాలి, మర్క్సిజం, లెనినిజం వర్ధిల్లాలి'అంటూ నాయకులు, కార్యకర్తలు ఈ సందర్భంగా నినాదాలు చేశారు. అనంతరం జ్యోతి మాట్లాడుతూ పోరాటానికి సంకేతంగా మేడేను ప్రపంచంలోని కార్మికులంతా జరుపుకుంటారని చెప్పారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం పోరాడి సాధించుకున్న హక్కులకు తిలోదకాలిస్తున్నదని అన్నారు. కార్మికుల హక్కులను కాలరాస్తున్నదని విమర్శించారు. ఎనిమిది గంటల పనివిధానాన్ని మార్చి 12 గంటలత పనివిధానానికి కుట్రలు పన్నుతున్నారని చెప్పారు. తద్వారా మళ్లీ వెట్టిచాకిరి విధానాన్ని అమలు చేస్తున్నదని విమర్శించారు. ప్రభుత్వరంగ సంస్థలను ప్రయివేటుపరం చేస్తున్నదని అన్నారు. భూములు, గనులు, ఓడరేవులు, ఎయిర్‌పోర్టులను అదానీకి కట్టబెడుతున్నదని వివరించారు. ప్రధాని మోడీ మోదానీగా అవతరించారని ఎద్దేవా చేశారు. దేశంలోని ప్రజలంతా అనేక సమస్యలతో సతమతమవుతున్నారని చెప్పారు.

పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్‌తో నిత్యావసరాల ధరలు విపరీతంగా పెరిగిపోయానని ఆందోళన వ్యక్తం చేశారు. ఫలితంగా ప్రజల కొనుగోలు శక్తి పడిపోయిందన్నారు. ఇంకోవైపు అదానీ, అంబానీ వంటి కార్పొరేట్ల ఆస్తులు శరవేగంగా పెరిగిపోతున్నాయని చెప్పారు. రెజ్లర్లు జంతర్‌మంతర్‌లో ధర్నా చేస్తుంటే మోడీ ప్రభుత్వానికి పట్టడం లేదన్నారు. బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్‌పై ఆరోపణలు వస్తున్నా చర్యలు తీసుకోవడం లేదని అన్నారు. కానీ మోడీ మన్‌కీ బాత్ పేరుతో ముచ్చటిస్తున్నారని చెప్పారు. అందువల్ల ఆయన ప్రజల మన్ కీ బాత్ వినాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, పోడు భూములు, ఇండ్లస్థలాలు ఇవ్వాలని సూచించారు. మేడే స్ఫూర్తితో సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా ఉద్యమించాలని ఆమె ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు సారంపల్లి మల్లారెడ్డి మాట్లాడుతూ ప్రజా, కార్మిక, రైతు వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న మోడీ ప్రభుత్వాన్ని గద్దెదించాలని చెప్పారు. ఒకే దేశం, ఒకే భాష పేరుతో రాష్ట్రాల హక్కులను కేంద్రం హరిస్తున్నదని విమర్శించారు. మతం పేరుతో ప్రజలను విభజించి విద్వేషాలను పెంచుతున్నదని అన్నారు. మోడీ ప్రభుత్వ విధానాలపై ప్రజల్లో చైతన్యం పెంచి ఉద్యమాలకు సన్నద్ధం చేయాలని కోరారు. సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే నంద్యాల నర్సింహ్మారెడ్డి మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలతో సామాన్యుల బతుకులు ఛిద్రమవుతుంటే అంబానీ, అదానీ వంటి కార్పొరేట్ల ఆస్తులు విపరీతంగా పెరిగిపోతున్నాయని వివరించారు. పేదలపై భారాలు సంపన్నులకు రాయితీలు కల్పిస్తున్నదని విమర్శించారు. ఒక శాతం సంపన్నుల వద్ద జీడీపీలో 40 శాతం సంపద కేంద్రీకృతమై ఉందన్నారు. ప్రజలను ఐక్యం చేసి ఉద్యమించడం ద్వారానే హక్కులను పరిరక్షించుకోగలమని అన్నారు. దేశాన్ని రక్షించుకునేందుకు ఐక్య ఉద్యమాలను నిర్మించాలని కోరారు. సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు టి సాగర్ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పాలడుగు భాస్కర్, రాష్ట్ర కమిటీ సభ్యులు బండారు రవికుమార్, ఆర్ శ్రీరాంనాయక్, ఎంవి రమణ, పి ఆశయ్య బి హైమావతి, ఆర్ వెంకట్రాములు, బి ప్రసాద్‌తోపాటు వివిధ ప్రజాసంఘాల రాష్ట్ర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విశ్వమానవ సౌధానికి శ్రమజీవుల త్యాగాలే పునాదిరాళ్లు

- కార్మికులందరికీ మేడే శుభాకాంక్షలు : సీఎం కేసీఆర్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

తరతరాలుగా కష్టజీవి శ్రమతోనే ఈ ప్రపంచంలో సంపద సృష్టి జరుగుతున్నదనీ, మహోన్నతమైన విశ్వమానవ సౌధానికి శ్రమజీవుల త్యాగాలే పునాదిరాళ్లని రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు తెలిపారు. తమ చెమట చుక్కలను రాల్చి జీవనం సాగిస్తూ సమాజాభివృద్ధిలో భాగస్వాములవుతున్న ప్రతి ఒక కష్టజీవికీ ఆయన శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం ఈ మేరకు సీఎంఓ ఒక ప్రకటన విడుదల చేసింది. తమ ప్రభుత్వం కార్మిక కర్షక సంక్షేమం అభివృద్ధి లక్ష్యంగా అనేక పథకాలను అమలు చేస్తున్నదని కేసీఆర్ ఆ ప్రకటనలో తెలిపారు. ప్రమాదంలో కార్మికులు మరణిస్తే రూ.6 లక్షలను సంబంధిత కుటుంబాలకు ఇస్తున్నామని పేర్కొన్నారు. 2014 నుంచి 2023 వరకు ఇలా మరణించిన కార్మికులకు సంబంధించిన 4001 బాధిత కుటుంబాలకు రూ. 223 కోట్లను చెల్లించామని తెలిపారు. అంగవైకల్యానికి గురైతే రూ. 5 లక్షల చొప్పున 504 మంది కార్మికులకు రూ. 8.9 కోట్లమేర ఆర్థికసహాయం చేశామని వివరించారు. కార్మిక కుటుంబాల్లో ఇద్దరు పిల్లల పెండ్లికి ఒక్కరికి రూ. 30,000 ల చొప్పున 'వివాహ బహుమతి'ని రాష్ట్ర అందజేస్తున్నామని తెలిపారు. దాని కోసం 2014 నుంచి ఇప్పటిదాకా రూ. 130 కోట్లు చెల్లించామని పేర్కొన్నారు. మహిళా కార్మికులకు రెండు కాన్పుల వరకు కాన్పుకు రూ. 30,000 చొప్పున ప్రసూతి ప్రయోజనాలను అందిస్తున్నామని తెలిపారు. దాని కోసం 1,01,983 మంది లబ్దిదారులకు రూ. 280 కోట్లను చెల్లించామని వివరించారు. కార్మికులు ఏ కారణంతోనైనా మరణిస్తే లక్షరూపాయల మొత్తాన్ని కార్మికుల కుటుంబాలకు చెల్లిస్తున్నామనీ, ఇలా 35,796 మంది కార్మికులు చనిపోతే రూ. 288 కోట్లను ఇచ్చామని వివరించారు. మరణానంతరం నిర్వహించే అంతిమయాత్ర కార్యక్రమాల కోసం 39,797 మందికి రూ. 98 కోట్లను నేటివరకు చెల్లించామని తెలిపారు. కోవిడ్ కాలంలో రూ. 1,005 కోట్లను పలు కార్యక్రమాల కింద రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేసిందని వివరించారు.

మేడే స్ఫూర్తితో శ్రమదోపిడీకి వ్యతిరేకంగా ఉద్యమం

- టీఎస్‌యూటీఎఫ్ అధ్యక్ష, కార్యదర్శులు జంగయ్య, చావ రవి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

విద్యారంగంలో ఖాళీలను భర్తీ చేయకుండా కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్, గెస్ట్, పార్ట్ టైం పేరుతో ఉపాధ్యాయులను నియమించి అతి తక్కువ వేతనాలు ఇచ్చి పూర్తి స్థాయిలో పనిచేయించుకుంటూ ప్రభుత్వమే శ్రమదోపిడీకి పాల్పడుతుందని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్‌యూటీఎఫ్) రాష్ట్ర అధ్యక్షులు కె జంగయ్య ప్రధాన కార్యదర్శి చావ రవి విమర్శించారు. మేడే స్ఫూర్తితో శ్రమదోపిడీకి వ్యతిరేకంగా దాని అంతం కోసం ఉద్యమించాలని వారు పిలుపునిచ్చారు. సోమవారం హైదరాబాద్‌లో టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కార్యాలయంలో మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆ సంఘం సీనియర్ నాయకుడు డి మస్తాన్‌రావు అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జంగయ్య అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో చావ రవి మాట్లాడుతూ పాలకులు కార్మికుల సంక్షేమాన్ని విస్మరించారని విమర్శించారు. ఎనిమిది గంటల పనిగంటల విధానాన్ని పెంచి 12 గంటలకు పెంచారని చెప్పారు. కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు సమాన వేతనాలు ఇవ్వకుండా శ్రమదోపిడీకి పాల్పడుతున్నారని అన్నారు. ఉపాధ్యాయులు కూడా శ్రామిక వర్గ ఆలోచనను అలవర్చుకోవాలని కోరారు. విద్యారంగంలో శ్రమదోపిడీకి వ్యతిరేకంగా పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పత్రిక ప్రధాన సంపాదకులు పి మాణిక్‌రెడ్డి, టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శులు ఈ గాలయ్య, సింహాచలం, నాయకులు శారద, వెంకటప్ప, గోపాల్ నాయక్, రాజారావు, శ్యామ్ సుందర్, జయసింహారెడ్డి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

భూపోరాట నాయకుల అరెస్టులను ఖండించండి : ఎస్.వీరయ్య

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

అర్ధరాత్రి పూట చెన్నూరు భూపోరాట నాయకుల ఇండ్లమీద దాడి చేసి ఇద్దరు మహిళలతో సహా నలుగురు నాయకులను అరెస్టు చేయడాన్నీ, 12 మందిపై కేసులు పెట్టడాన్నీ ప్రతిఒక్కరూ ఖండించాలని తెలంగాణ రాష్ట్ర ప్రజా సంఘాల పోరాట వేదిక కన్వీనర్ ఎస్.వీరయ్య కోరారు. పేదలు వేసుకున్న గుడిసెలను పీకేయడం దారుణమని పేర్కొన్నారు. సోమవారం ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. కోరుట్ల భూ పోరాట కేంద్రంలో మేడే కోసం పేదలు నిర్మించిన ఎర్ర జెండా దిమ్మెను అర్ధరాత్రి రెవెన్యూ అధికారులు కూల్చివేయటం అన్యాయమని తెలిపారు. ప్రపంచ కార్మిక దినోత్సవం రోజు పాలకులు తెగబడి దాడులు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్టు పేర్కొన్నారు. అరెస్టు చేసిన వారందరినీ తక్షణం విడుదల చేయాలనీ, కేసులు ఉపసంహరించాలని డిమాండ్ చేశారు. జెండా దిమ్మెను కూల్చిన రెవెన్యూ అధికారులను శిక్షించాలని కోరారు. మేడే స్ఫూర్తితో పేదలు ఉద్యమాన్ని ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు.

మే డే స్ఫూర్తితో జర్నలిస్టుల హక్కుల కోసం ఉద్యమిద్దాం

- టీడబ్ల్యూజేఎఫ్ ప్రధానకార్యదర్శి బసవపున్నయ్య
- మీడియాపై కార్పొరేట్ల పెత్తనం సరికాదని వ్యాఖ్య



నవతెలంగాణ - హైదరాబాద్

మే డే స్ఫూర్తితో జర్నలిస్టుల హక్కుల కోసం ఐక్య ఉద్యమాలు నిర్వహిస్తామని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర ప్రధానకార్యదర్శి బి.బసవపున్నయ్య అన్నారు. మే డే సందర్భంగా సోమవారం హైదరాబాద్ బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం వద్ద ఆయన ఫెడరేషన్ జెండా ఎగురవేశారు. జర్నలిస్టుల ఐక్యత వర్ధిల్లాలి, ఇండ్ల స్థలాలు ఇవ్వాలి, ప్రత్యేక రక్షణ చట్టం తేవాలి అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా బసవపున్నయ్య మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో జర్నలిస్టుల వృత్తి, భౌతిక ఉనికి ప్రమాదంలో పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు మీడియాపై ఆంక్షలు విధించటం ఏమాత్రం ఆమోద యోగ్యం కాదని వ్యాఖ్యానించారు. కార్పొరేట్ల చేతుల్లోకి మెజార్టీ మీడియా సంస్థలు వెళ్లిన నేపథ్యంలో ఆ సంస్థల్లో పనిచేసే జర్నలిస్టులు, ఉద్యోగుల హక్కుల ప్రశ్నార్థకమవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మిక చట్టాలను రద్దు చేసిన మోడీ ప్రభుత్వం, వారి పట్ల నిరంకుశంగా వ్యవహరిస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ నియంతృత్వ విధానాలను సహించబోమని స్పష్టం చేశారు. జర్నలిస్టులు తమ వత్తి ధర్మం నిర్వహిస్తూనే హక్కుల కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ప్రజా సమస్యలపై కూడా పని చేయాల్సిన బాధ్యత జర్నలిస్టులపై ఉందని అభి ప్రాయపడ్డారు. ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి షేక్ సలీమా, ఉపాధ్యక్షులు గుడిగ రఘు మాట్లాడుతూ న్యాయపరమైన హక్కుల కోసం జర్నలిస్టులు ఐక్యంగా పోరాడాలని అన్నారు. మేడే స్ఫూర్తితో కార్మిక వర్గం ఐక్యత చాటా లని ఆకాంక్షించారు. హెచ్‌యూజే కార్యదర్శి బి.జగదీశ్వర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. రాజశేఖర్, రాష్ట్ర కార్యదర్శులు గండ్ర నవీన్, కె. నిరంజన్, కార్యవర్గ సభ్యులు బీవీఎస్ పద్మరాజు, ఎస్. వెంకన్నతోపాటు సీనియర్ జర్నలిస్టులు కె. లలిత, శశికళ, శోభ, కె. ప్రియకుమార్, హెచ్‌యూజే నాయకులు నర్సింహ్మా, ఎ. ప్రశాంత్, రేణయ్య మాధవరెడ్డి పాల్గొన్నారు.

సంపాదకీయం


సూడాన్‌లో మనోళ్లు సురక్షితమేనా?

అంతర్యుద్ధంతో అగ్నిగుండంలా తయారైన సూడాన్‌లో చిక్కుకున్న వేలాదిమంది భారతీయులు అక్కడి నుంచి ఏవిధంగా బయటపడాలో తెలీక తల్లడిల్లుతున్నారు. ఇప్పటికే కేరళకు చెందిన వ్యక్తి ప్రాణాలు కోల్పోయారు. కాల్పుల విరమణకు సంబంధించి ఇద్దరు మిలట్రీ నాయకుల

> ఆపరేషన్ కావేరి బాధ్యత చూస్తున్న విదేశాంగశాఖ సహాయ మంత్రి, కేరళకు చెందిన వి.మురళీధరన్ సూడాన్‌లో మరణించిన మలయాళీ వ్యక్తి మృతదేహాన్ని కేరళకు రప్పించడంలో విఫలమయ్యారు. ఉక్రెయిన్‌లో భారతీయులను సకాలంలో సురక్షితంగా రక్షించడంలో దారుణ వైఫల్యాన్ని మూటగట్టుకున్న మోడీ ప్రభుత్వం సూడాన్ లోనూ అదే తప్పు చేసింది. బాంబులు, తుపాకుల మధ్య ఆకలి దప్పులతో అలమటిస్తున్న భారతీయులను సురక్షితంగా తీసుకొచ్చేందుకు కేంద్రం అవసరమైన అన్ని చర్యలు తక్షణమే చేపట్టాలి.

మధ్య చర్చలు విఫలం కావడంతో రాజధాని ఖార్టూమ్ సహా ఆ దేశంలో రక్తం ఏరులై పారుతోంది. అమెరికా, ఐరోపా, గల్ఫ్ సహా అనేక దేశాలు నాలుగైదు రోజులుగా తమ దేశాల ప్రజల తరలింపు ప్రక్రియను చేపట్టాయి. ఎట్టకేలకు ప్రభుత్వం భారతీయుల తరలింపునకు చర్యలు చేపట్టింది. పోర్ట్ సూడాన్ నుంచి 278 మంది భారతీయుల తొలి బృందం బయల్దేరింది.

ఆర్మీ తిరుగుబాటుతో నాటి అధ్యక్షుడు, నియంత ఒమర్ అల్ బషీర్‌ను 2019లో సైన్యం గద్దెదింపి, ప్రజాస్వామ్య ప్రభుత్వం ఏర్పాటైంది. 2021లో ఆ ప్రభుత్వాన్ని అబ్దుల్ ఫత్తా అల్ బుర్హాన్, మహమ్మద్ హమ్దాన్ డాగలో (హెమడ్తీ) కలిసి కూల్చివేశారు. ముందుగా జరిగిన ఒప్పందం ప్రకారం గత ఏడాది చివర్లో ఎన్నికలు నిర్వహించి, పౌర ప్రభుత్వాన్ని నెలకొల్పాలి. కానీ, బుర్హాన్ ఆ పనిచేయలేదు. హెమడ్తీ, పౌర పార్టీల కూటమైన ఫోర్సెస్ ఫర్ ఫ్రీడమ్ అండ్ ఛేంజ్ (ఎఫ్ఎఫ్‌సి)తో కలిసి బంగారం గనులు, ఇతర వెంచర్ల ద్వారా సంపద వెనకేసుకున్నారు. లక్షమంది సైన్యమున్న ఆర్ఎస్ఎఫ్‌ను సైన్యంలో విలీనం చేయాలని ప్రభుత్వం ప్రతిపాదించింది. ఈ పరిణామాలతో సైన్యం, ఆర్ఎస్ఎఫ్ మధ్య ఈ నెల 15 నుంచి కాల్పులు, ఘర్షణలు ప్రారంభమయ్యాయి. సూడాన్ ప్రజలు కోలుకోలేని సంక్షోభంలో చిక్కుకుని, రోడ్లన్నీ శవాల కుప్పలై, ఆహారం దొరక్క ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని బతుకుతున్నారు. లక్షల మంది సూడాన్ ప్రజలు దేశం విడిచి పారిపోయారు. ఇప్పటి వరకూ 459 మంది మరణించినట్లు, నాలుగు వేల మందికిపైగా తీవ్ర గాయపడినట్లు డబ్ల్యుహెచ్ఓ ప్రకటించింది.



అమెరికా, బ్రిటన్ తమ దౌత్యవేత్తలను, వారి కుటుంబాలను ప్రత్యేక హెలికాప్టర్ల ద్వారా పొరుగుదేశమైన ఇథియోపియాకు సురక్షితంగా పంపించాయి. జర్మనీ, ఫ్రాన్స్, నెదర్లాండ్స్ వందలాదిమందిని రక్షించాయి. సౌదీ అరేబియా సముద్రమార్గంలో 150మందిని సురక్షితంగా జెడ్డాకు తీసుకొచ్చింది. అందులో పనిచేస్తున్న ముగ్గురు భారతీయులు కూడా సూడాన్ నుంచి తప్పించుకుని రాగలిగారు. ఫ్రాన్స్ మరో ఐదుగురు భారతీయులను రక్షించింది.

వాస్తవానికి సూడాన్‌తో భారత్‌కు చాలా మంచి సంబంధాలున్నాయి. సుదీర్ఘ అంతర్యుద్ధం అనంతరం 2011లో సూడాన్‌ను విభజించి దక్షిణ సూడాన్ దేశాన్ని ఏర్పాటు చేయడంలో మనదేశం ప్రధాన పాత్ర పోషించింది. ఆ దేశంతో 150ఏండ్లకుపైగా సంబంధాలున్నాయి. సూడాన్‌లో ఐదువేల మందికిపైగా భారతీయులు చిక్కుకున్నారని, వారిలో కేరళీయులే 300మందికిపైగా ఉన్నారని, వారిని రక్షించాలని ఈ నెల 21వ తేదీనే కేరళ సి.ఎం పినరయి విజయన్ ప్రధానికి లేఖ రాశారు. అయినప్పటికీ, మీనమేషాలు లెక్కిస్తూ కూర్చొంది. దీనిపై అన్ని వైపుల నుంచి విమర్శలు రావడంతో 'ఆపరేషన్ కావేరి' పేరుతో ఇప్పుడు హడావిడి చేస్తోంది.

మోడీ నేతృత్వంలో భారత్ ప్రపంచంలోనే అతి పెద్ద శక్తిగా మారిందంటూ నిత్యం ఊదరగొట్టే ప్రభుత్వం సూడాన్ లాంటి అతి చిన్న దేశంలో చిక్కుకున్న వారిని సకాలంలో రక్షించలేని దుస్థితిలో ఉంది. అమెరికా, యూరోపి యన్ దేశాలు, గల్ఫ్ దేశాలు మనకంటే ముందుండటం గమనార్హం. విదేశాంగమంత్రి జైశంకర్ న్యూయార్క్‌లో ఐక్యరాజ్య సమితి సెక్రటరీ జనరల్, అమెరికా అధికారులతో చర్చలు జరిపినప్పటికీ కాల్పుల విరమణ లేదా భారతీయ పౌరుల భద్రత గురించి పట్టించుకోలేదు. ఆపరేషన్ కావేరి బాధ్యత చూస్తున్న విదేశాంగశాఖ సహాయ మంత్రి, కేరళకు చెందిన వి.మురళీధరన్ సూడాన్‌లో మరణించిన మలయాళీ వ్యక్తి మృతదేహాన్ని కేరళకు రప్పించడంలో విఫలమయ్యారు. ఉక్రెయిన్‌లో భారతీయులను సకాలంలో సురక్షితంగా రక్షించడంలో దారుణ వైఫల్యాన్ని మూటగట్టుకున్న మోడీ ప్రభుత్వం సూడాన్ లోనూ అదే తప్పు చేసింది. బాంబులు, తుపాకుల మధ్య ఆకలి దప్పులతో అలమటిస్తున్న భారతీయులను సురక్షితంగా తీసుకొచ్చేందుకు కేంద్రం అవసరమైన అన్ని చర్యలు తక్షణమే చేపట్టాలి.

డాలర్ పెత్తనానికి ముప్పు

తాను ఏ యే దేశాల యెడల శత్రుపూరిత వైఖరి అవలంబిస్తోందో ఆ యా దేశాలమీద ఆంక్షలను విధించడం అమెరికా విధానం. దాని ఫలితంగా ప్రపంచం అంతా రిజర్వు కరెన్సీగా పరిగణిస్తున్న డాలర్ ఆధిపత్యం ప్రమాదంలో పడుతున్న సంగతి చాలామందికి ఎప్పటినుంచో కనిపిస్తూనేవుంది. ఆ విషయాన్ని ఇన్నాళ్ళకి అమెరికా ఆర్థికశాఖ కార్యదర్శి జానెట్ యెల్లెన్ మొత్తానికి ఒప్పుకున్నారు. ఒకటో, రెండో దేశాలమీద గనుక ఆంక్షలు విధిస్తే అప్పుడు పరిస్థితి వేరుగా ఉంటుంది. కాని ఈ మధ్య అమెరికా డజన్లకొద్దీ దేశాలమీద ఆంక్షలు విధిస్తోంది. అప్పుడు ఆంక్షలకు గురైన ఆ దేశాలన్నీ కూడబలుక్కుని తమలో తాము ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకుని ఆంక్షల ప్రభావాన్ని తట్టుకుని నిలబడడానికి పూనుకుంటున్నాయి. ఆ విధమైన ప్రత్యామ్నాయ ఏర్పాట్లు అమెరికన్ డాలర్ ఆధిపత్యాన్ని సవాలుచేసే విధంగా ప్రభావాన్ని చూపిస్తున్నాయి. తద్వారా ప్రపంచ ఆర్థిక వ్యవస్థమీద అమెరికా చెలాయిస్తున్న పెత్తనాన్ని సవాలుచేస్తున్నాయి.


ప్రభాత్ పట్నాయక్

ఒకవైపు ఆంక్షల వలన ఎదురుదెబ్బ తగులుతోందని అంగీకరిస్తూనే మరోవైపు ఆ విధంగా ఆంక్షలు విధించడం సరైన విధానమే అని జానెట్ యెల్లెన్ ప్రకటించడంమాత్రం విడ్డూరంగా ఉంది. తమకు ప్రతికూల విధానాలను అవలంబిస్తున్న దేశాలమీద ఆంక్షలు విధించినంతమాత్రాన ఆ దేశాలు తమ విధానాలు మార్చుకునేలా చేయడం సాధ్యం కావడం లేదని అంటూనే, ఆంక్షల ఫలితంగా ఆ దేశాల ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని ఆమె అంగీకరించారు. ఇందుకు ఉదాహరణగా ఇరాన్‌ను ప్రస్తావించారు. సంవత్సరాల తరబడి ఇరాన్ మీద ఆంక్షలు కొనసాగుతున్నప్పటికీ, ఇరాన్ అనుసరిస్తున్న విధానాలలో మార్పు లేదని, ఆ విధానాలు అమెరికాకు ప్రతికూలంగానే కొనసాగుతున్నాయని ఆమె చెప్పారు. ఒకపక్క ఇరానియన్ ప్రజలు ఆంక్షల ఫలితంగా చాలా ఇబ్బందులు పడుతున్నా, ఇరాన్ ప్రభుత్వం మాత్రం తన విధానాలను మార్చుకోలేదని అన్నారు. "మేము విధించిన ఆంక్షలు ఇరాన్‌లో వాస్తవానికి తీవ్ర ఆర్థిక సంక్షోభాన్ని సృష్టించాయి. అందువలన ఆర్థికంగా ఇరాన్ చాలా ఎక్కువగా నష్టపోతోంది. కాని ఆంక్షలు ఇరాన్ తన విధానాన్ని మార్చుకునేలా చేయగలిగాయా అంటే మాత్రం మేం ఆశించిన విధంగా జరగలేదనే చెప్పాలి" అని ఆమె అన్నారు. ఒకపక్క ఈ విధంగా ఆంక్షల వలన ప్రయోజనం లేదని అంగీకరిస్తూనే, అమెరికా ఇరాన్ పై విధించిన ఆంక్షలను ఆమె సమర్థించడమే గాక వాటిని మరింత కఠినంగా అమలు చేయడం ఎలా అన్నదే తమ ఆలోచన అని అన్నారు.

> అమెరికాతోబాటు తక్కిన సంపన్న పశ్చిమదేశాలన్నీ చాలా గట్టిగా డాలర్ ఆధిపత్యం దెబ్బతినకుండా ఉండడానికి కావలసిన అన్ని ప్రయత్నాలూ చేస్తున్నాయి. కేవలం ఆర్థిక ఆంక్షలకే అవి పరిమితం కాకపోవచ్చు కూడా. ఇతర రూపాలలో సైతం అవి తక్కిన దేశాలమీద వత్తిడులను తీసుకువస్తాయి. అందుచేత డాలర్ల ప్రమేయం లేకుండా అంతర్జాతీయ వాణిజ్యాన్ని నడపాలన్న ప్రయత్నాలు ప్రస్తుత పెట్టుబడిదారీ వ్యవస్థ ఎదుర్కొంటున్న తీవ్ర సంక్షోభానికి సంకేతం. అందుకే అటువంటి ప్రయత్నాలను అడ్డుకోడానికి సామ్రాజ్యవాదులు ఏ దుర్మార్గానికైనా ఒడిగట్టడానికి తయారవుతారు.


అమెరికా నుండి ఆంక్షలకు గురైన దేశాలు ప్రత్యామ్నాయ ఏర్పాట్లుచేసుకోవడం, అటువంటి ఏర్పాట్లు అమెరికా ప్రస్తుతం ప్రపంచ ఆర్థిక వ్యవస్థమీద చెలాయిస్తున్న పెత్తనాన్ని దెబ్బతీసేవిగా పరిణమించడం అనేది ప్రస్తుతం కళ్ళముందు కనిపిస్తోంది. అమెరికా ఆంక్షలకు గురైన రష్యా ఇప్పుడు చాలా దేశాలతో ద్వైపాక్షిక సంబంధాలను మళ్ళీ ఏర్పరచుకుంటోంది. గతంలో సోవియట్ యూనియన్‌గా ఉన్న కాలంలో ఏవిధంగా రూబుల్‌కు, ఆ యా దేశాల కరెన్సీలకు మధ్య ఒక నిర్ధారిత మారకపు రేటుకు ఒప్పందానికి వచ్చి వ్యాపార లావాదేవీలను జరిపేవారో, అదే మాదిరిగా ఇప్పుడు చేస్తోంది. తద్వారా డాలర్ ప్రమేయంలేని వ్యాపారం నిర్వహిస్తోంది.

దీని ఫలితంగా ప్రపంచ వాణిజ్యంలోని ఒక గణనీయమైన భాగంలో డాలర్ మారక సాధనంగా చెలామణీలో ఉండనవసరం లేకుండా పోయింది. అందువలన డాలర్ పెత్తనానికి పెద్ద ప్రమాదం ఎదురవుతోంది. ప్రస్తుతం ప్రపంచ వాణిజ్యంలో సరకుల ధరలను డాలర్లలో నిర్ధారిస్తున్నారు. అయితే డాలర్ ఆధిపత్యానికి అది మూలకారణం కానేకాదు. వ్యాపార లావాదేవీలు నిర్వహించడానికి డాలర్లు వాస్తవంగా అవసరం అవడమే దాని ఆధిపత్యానికి కారణం. అంటే అంతర్జాతీయ వాణిజ్యం అత్యధికభాగం డాలర్లలోనే వాస్తవంగా సాగుతోంది. ఆ ప్రత్యేక పరిస్థితి వలన డాలర్‌కి అంత ప్రాధాన్యత వచ్చింది.

అంతే కాదు, ప్రపంచవ్యాప్తంగా తమ సంపదను దాచుకోవాలను కునేవారు డాలర్ల రూపంలోనే దాచుకుంటున్నారు. డాలర్ల రూపంలోనే లావాదేవీలన్నీ సాగుతూ వుండడమే దీనికి ప్రధానకారణం. డాలర్‌కి స్వతఃసిద్ధమైన విలువ ఏమీ లేదు. డాలర్లను తయారుచేయడానికి పెద్దగా శ్రమ పడనక్కరలేదు. అదే మనం ఉపయోగించే వేరే ఏ సరుకునైనా ఉత్పత్తి చేయాలంటే కొంత శ్రమ అవసరం. అందుచేత ఆ సరుకుకి స్వతఃసిద్ధంగా కొంత విలువ ఉంటుంది. డాలర్‌కి అటువంటి విలువ ఏమీ లేదు. అయితే ప్రతీ సరుకువిలువనూ లెక్కించేటప్పుడు, ఆ సరుకులను అంతర్జాతీయ మార్కెట్‌లో మారకం చేసేటప్పుడు డాలర్‌ను మారకపు సాధనంగా వాడుతున్నందువల్ల డాలర్‌కి ఆ విధమైన ఆధిపత్యం వచ్చింది. డాలర్ ఆ విధమైన ఏకైక మారకపు సాధనంగా అంతర్జాతీయ మార్కెట్‌లో లేనిరోజున డాలర్ ఆధిపత్యం దెబ్బ తింటుంది. ఇప్పుడు ఆంక్షలకు గురైన దేశాలు తమ మధ్య ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవడం వలన ఆ దేశాల నడుమ జరిగే వ్యాపార లావాదేవీలలో డాలర్ ఒక మారకపు సాధనంగా లేకుండాపోతోంది. అది అంతిమంగా డాలర్ పెత్తనాన్ని దెబ్బ తీస్తుంది.

అయితే, డాలర్ పెత్తనం దెబ్బ తినడానికి ఒక్క ఆంక్షలు మాత్రమే కారణం కాదు. చాలా దేశాలు, తమమీద ఆంక్షలు లేకపోయినా, డాలర్ ఆధిపత్యం నుండి బైటపడి తమ వ్యాపార మార్కెట్లను, అవకాశాలను విస్తృతపరుచుకోవాలని భావిస్తున్నాయి. అటువంటి దేశాలు డాలర్ మారకపు సాధనంగాలేని వ్యాపార ఒప్పందాలు చేసుకోడానికి సిద్ధపడుతున్నాయి. సోవియట్ యూనియన్‌గా ఉన్న కాలంలో భారతదేశం ఆ దేశంతో సాగించిన ద్వైపాక్షిక వ్యాపారం అటువంటిదే. అమెరికా మనదేశం మీద ఆంక్షలు విధించకపోయినా, డాలర్ ఆధిపత్యంలో నడిచే అంతర్జాతీయ వ్యాపారపు పరిమితులనుండి బైటపడి తన వ్యాపారాన్ని విస్తృత పరచుకోవాలన్న ఆకాంక్ష నుండే భారతదేశం సోవియట్ యూనియన్‌తో వ్యాపార ఒడంబడికలు చేసుకుంది. అందుచేత నయా ఉదారవాద సిద్ధాంతవేత్తలు అటువంటి ద్వైపాక్షిక వ్యాపార ఒప్పందాలమీద నిరంతరాయంగా సైద్ధాంతిక దాడి సాగించడం అంత ఆశ్చర్యపరిచేదేమీ కాదు. డాలర్ ఆధిపత్యంలో మాత్రమే అంతర్జాతీయ వాణిజ్యం యావత్తూ జరగాలన్నది వారి సిద్ధాంతం. కాని ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందాలలో అటువంటి సిద్ధాంతం ఏమీ లేదు. తాజాగా చైనా, బ్రెజిల్ దేశాలు కుదుర్చుకున్న ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందాలలో కూడా ఆ రెండు దేశాల కరెన్సీలలోనే లావాదేవీలన్నీ జరుగనున్నాయి. అమెరికా ఆ రెండింటిలోనూ దేనిమీదా ఏ ఆంక్షలూ విధించలేదు. అయినా అవి ఆ విధమైన ద్వైపాక్షిక ఒప్పందాలు చేసుకున్నాయి. అది కేవలం తమ రెండు దేశాల స్వంత ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకునే ఆ విధంగా చేస్తున్నాయి.

బ్రిక్స్ బ్యాంక్ (బ్రెజిల్, రష్యా, ఇండియా, చైనా, సౌత్ ఆఫ్రికా దేశాలు బ్రిక్స్‌గా ఒక కూటమిలో ఉన్నాయి)కు తాజాగా అధ్యక్షురాలిగా నియమించబడిన దిల్మా రౌసెఫ్ (ఈమె గతంలో బ్రెజిల్ అధ్యక్షురాలిగా పనిచేశారు) ఒక ప్రకటన చేశారు. దాని ప్రకారం 2022 నుండి 2026 మధ్య ఆ బ్యాంకు సభ్యదేశాలకు



ఇవ్వబోయే రుణంలో 30శాతం ఆ యా దేశాల కరెన్సీల రూపంలోనే ఇస్తారు. తద్వారా ఆ మేరకు డాలర్ ప్రమేయం తగ్గిపోతుంది. అంతర్జాతీయ వాణిజ్యం యావత్తూ డాలర్‌ల రూపంలోనే జరిగితే దాని వలన అమెరికాకు రెండు ప్రయోజనాలు ఉంటాయి. మొదటిది: డాలర్ అంతర్జాతీయ రిజర్వు కరెన్సీగా పరిగణించబడుతుంది గనుక అమెరికా తన వాణిజ్య చెల్లింపులలో లోటు తలెత్తినా, ఏమాత్రమూ ఆందోళన పడనవసరం లేదు. ఏ యే దేశాలకు తాను చెల్లింపులు చేయవలసివుందో, ఆ దేశాలకు తాను బాకీ ఉన్నట్టు హామీపత్రాలు రాసిఇస్తే చాలు. ఆ పత్రాలకు డాలర్లకు ఉన్నంత విలువ ఉంటుంది గనుక వాటికి ఆమోదం ఉంటుంది. ఆ క్రమంలో ఆమెరికా వాణిజ్య లోటు పెరిగినప్పటికీ, అంతర్జాతీయంగా వాణిజ్యానికి, తద్వారా ఆర్థిక పరిస్థితికి అదనపు వ్యయం ద్వారా అదనపు డిమాండ్ తీసుకువచ్చి, దాని ఫలితంగా కొంత ఊపు తీసుకురావచ్చు. ఇక రెండో ప్రయోజనం: డాలర్ ఆధిపత్యం ఉంటే అది అమెరికన్ బ్యాంకుల వ్యాపారాన్ని కూడా బాగా పెంచుకోడానికి తోడ్పడుతుంది. ప్రపంచంలో కేవలం అమెరికన్ బ్యాంకులు మాత్రమే డాలర్ల లావాదేవీలు నడుపుతాయని కాదు కాని, డాలర్ ఆధిపత్యం తక్కిన ఏదేశాల బ్యాంకులకన్నా అమెరికన్ బ్యాంకులకే ఎక్కువగా ఉపయోగపడతాయి.

డాలర్ ఆధిపత్యం కొనసాగితే సంపన్న పశ్చిమ దేశాలకు ఒనగూరే ప్రయోజనం ఇంకొకటి, అతి ముఖ్యమైనది ఉంది. తమకు ముడిపదార్థాలను సరఫరా చేసే మూడో ప్రపంచ దేశాలమీద అవి తమ పట్టును మరింత బిగించగలుగుతాయి. ఆ ముడిసరుకుల ధరలను పెరగకుండా అదుపులో ఉంచడానికి, తద్వారా ఆ మూడో ప్రపంచదేశాల ఆదాయాలలో పెరుగుదల లేకుండా చేయడానికి డాలర్ ఆధిపత్యం తోడ్పడుతుంది.

ఆ క్రమం ఈ విధంగా ఉంటుంది: మూడో ప్రపంచదేశాలలో ఉత్పత్తి అయే ఒకానొక ముడిసరుకుకి అంతర్జాతీయంగా అదనపు డిమాండ్ ఏర్పడిందనుకోండి. అప్పుడు దాని ధర ఆ దేశపు స్థానిక కరెన్సీ లెక్కల్లో పెరుగుతుంది. స్థానికంగా సరుకు ధర పెరిగిందంటే దాని ఫలితంగా ఆ స్థానిక కరెన్సీ విలువ డాలర్లతో పోల్చినప్పుడు పడిపోతుందన్న అంచనాలకు అది దారితీస్తుంది. ఒక రిజర్వు కరెన్సీగా ఉన్నందున డాలర్ విలువ సాపేక్షంగా స్థిరంగా ఉంటుందన్న అభిప్రాయం వలన ఈ విధంగా జరుగుతుంది. దానివలన తమసంపదను స్థానిక కరెన్సీలో కాకుండా డాలర్‌లలో దాచుకోడానికి తయారవుతారు. అందువలన ఆ మూడో ప్రపంచ దేశంనుండి పెట్టుబడి అమెరికాకు తరలిపోతుంది. అప్పుడు ఆ మూడో ప్రపంచదేశంలో నిజంగానే డాలర్ల కొరత ఏర్పడుతుంది. దాని ఫలితంగా ఆ దేశపు స్థానిక కరెన్సీ విలువ నిజంగానే పడిపోతుంది. దానిని అదుపు చేయడానికి ఆ దేశం తన వడ్డీ రేట్లను పెంచవలసివస్తుంది. అప్పుడు ఆ దేశంలో ఆదాయాలు పడిపోతాయి. దాని ఫలితంగా ఆ ముడిసరుకును ఆ దేశంలో వినియోగించడం తగ్గిపోతుంది. మొదట అంతర్జాతీయంగా ఆ సరుకుకు పెరిగిన డిమాండ్ కాస్తా ఇప్పుడు స్వంతదేశంలో తగ్గిపోయిన వినియోగం కారణంగా తగ్గుతుంది. సంపన్న పశ్చిమ దేశాలకు కావలసిన పరిమాణంలో ఆ ముడిసరుకు వారికి ధర ఏమీ పెరగకుండానే దొరుకుతుంది.

గతంలో వలసపాలన ఉన్నరోజుల్లో వలస దేశాల్లో ముడిసరుకుల వినియోగాన్ని కుదించడానికి వీలుగా ఆ దేశాల ప్రజల ఆదాయాలు తగ్గిపోయే విధంగా చర్యలు తీసుకునేవారు. అప్పుడు తమ దేశాలకు కావలసినంత ముడిసరుకును ధర పెంచకుండానే తరలించుకుపోగలిగేవారు. ఇప్పుడు డాలర్ మాధ్యమంలో అంతర్జాతీయ వాణిజ్యాన్ని నిర్వహించడం ద్వారా అదే ఫలితాన్ని పొందగలుగుతున్నారు. పెట్టుబడిదారీ వ్యవస్థ ఈ విధమైన దోపిడీ ద్వారా తన మనుగడ కొనసాగించ గలుగుతోంది. డాలర్ మాధ్యమంలో వాణిజ్యం జరగడం అటువంటి కీలకపాత్ర పోషిస్తోంది.

ఇప్పుడు డాలర్ల ప్రమేయంలేని అంతర్జాతీయ వాణిజ్యం పెరుగుతున్నకొద్దీ అది ఈ పశ్చిమ సంపన్నదేశాల ఆధిపత్యాన్ని దెబ్బతీస్తూపోతుంది. ఇదేదో ఒక కరెన్సీకి బదులు ఇంకొక కరెన్సీలో వ్యాపారం చేయడం మాత్రం కాదు. మూడో ప్రపంచదేశాలను కొల్లగొట్టి తమ పెట్టుబడిదారీ వ్యవస్థలను పదిలంగా కొనసాగించుకోగలుగుతున్న సంపన్న పశ్చిమదేశాల ఆధిపత్యానికి గండి కొట్టడం. అందువల్లనే అమెరికాతోబాటు తక్కిన సంపన్న పశ్చిమదేశాలన్నీ చాలా గట్టిగా డాలర్ ఆధిపత్యం దెబ్బతినకుండా ఉండడానికి కావలసిన అన్ని ప్రయత్నాలూ చేస్తున్నాయి. కేవలం ఆర్థిక ఆంక్షలకే అవి పరిమితం కాకపోవచ్చు కూడా. ఇతర రూపాలలో సైతం అవి తక్కిన దేశాలమీద వత్తిడులను తీసుకువస్తాయి. అందుచేత డాలర్ల ప్రమేయం లేకుండా అంతర్జాతీయ వాణిజ్యాన్ని నడపాలన్న ప్రయత్నాలు ప్రస్తుత పెట్టుబడిదారీ వ్యవస్థ ఎదుర్కొంటున్న తీవ్ర సంక్షోభానికి సంకేతం. అందుకే అటువంటి ప్రయత్నాలను అడ్డుకోడానికి సామ్రాజ్యవాదులు ఏ దుర్మార్గానికైనా ఒడిగట్టడానికి తయారవుతారు.

(స్వేచ్ఛానుసరణ)



ఇంటి జాగకు పేదల పోరాటం

తినడానికి తిండి, కట్టుకోవడానికి బట్ట, నిలువ నీడ రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కు. జీవించే హక్కును భారత రాజ్యాంగం కల్పించింది. పై మూడు లేకుండా మనిషి జీవంచలేడు. అమృతోత్సవాలు జరుపుకుంటున్న నేటి భారతంలో నీడ కోసం పేదలు గుడిసెలు పోరాటం చేస్తున్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో 55 కేంద్రాలలో 100గజాల ఇంటి స్థలం కోసం ఎర్రజెండా నీడన సుమారు లక్షమంది పేదలు పోరాటం చేస్తున్నారు. ఈ భూ పోరాటం ప్రధాన మీడియా స్రవంతికి కనబడటం లేదు. ప్రజల జీవితాలకు సంబంధంలేని బూర్జువా పార్టీల నాయకుల తిట్ల పురాణాలే పతాక శీర్షికలు.

జనాభా పెరుగుతున్నది. పట్టణ జనాభా మరింత పెరుగుతున్నది. మనిషి సగటు జీవిత కాలం పెరిగింది. స్వాతంత్రానికి ముందు భారత జనాభా 34కోట్లు నేడు 141కోట్లు. స్వాతంత్రానికి ముందు మనిషి సగటు జీవిత కాలం 32సంవత్సరాలు నేడు 70సంవత్సరాలు. గ్రామాల్లో ఉపాధి కరవై పట్టణాలకు వలస వచ్చి అనేక రకాల చిన్న చిన్న వృత్తులు చేసుకుంటున్న వారి సంఖ్య నూతన ఆర్థిక విధానాల కాలంలో విపరీతంగా పెరిగింది. దినసరి కూలీలు, అసంఘటితరంగా కార్మికులు, పెట్టి వెండర్స్ తమ ఆదాయంలో 30శాతాంకు పైగా ఇంటికి కిరాయికే పోతుంది. కేసీఆర్ డబుల్ బెడ్ రూమ్ ఇల్లు, ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పేదలకు అందని ద్రాక్ష పళ్ళు అయ్యాయి.


జి. ముకుందరెడ్డి

ఇళ్ల స్థలాల కోసం జరుగుతున్న భూ పోరాటంలో పాల్గొంటున్న వారిలో నూటికి 90శాతం మంది మహిళలే. ఇల్లుతో, నీటితో మహిళలకే అనుబంధం ఎక్కువ. సామాజిక భద్రత, గౌరవం సొంత ఇంటితో కొంతైనా వస్తుంది. ఇంటి యజమానులతో నూటి పోటీ పాటలు ఎదుర్కొనేది మహిళలే. ఇంటిల్లిపాది పనికి వెళ్తే గాని కనీస అవసరాలు తీరని స్థితిలో కుటుంబంలో ఒకరు పనికి వెళ్తుంటే ఒకరు భూపోరాటంలో పాల్గొంటున్నారు. చావులు లాంటి ఘటనలు సంభవిస్తే శవాన్ని ఇంటికి తీసుకురనివ్వరు. ఈ విషయంలో కూడా ఆర్థిక, సామాజిక స్థితిగతులను బట్టి అటు ఇటుగా వ్యవహారాలు ఉంటాయి. ఇటువంటి అంశాలకు తోడు కులవివక్షతో దళితులకు, గిరిజనులకు ఇల్లు కిరాయి ఇవ్వడం లేదు. ఇంటి యజమానులు కొందరు ప్రత్యక్షంగా ఎస్సీ, ఎస్టీలకు కిరాయికి ఇవ్వబడదు అని టు-లెట్ బోర్డులు పెడితే మరికొందరు శాఖాహారులకు మాత్రమే అని టు-లెట్ పెడతారు. ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులు ముఖ్యంగా బదిలీలు అయిన సందర్భంగా కులవివక్ష కారణంగా ఇల్లు కిరాయికి దొరకక పడుతున్న మానసిక వేదన వర్ణనాతీతం.

ఏప్రిల్ మాసపు మండే ఎండలను లెక్కచేయకుండా మహిళలు భూ పోరాటంలో పాల్గొంటున్నారు. భూ పోరాట కేంద్రాలకు నాయకత్వం వహిస్తున్న సీపీఐ(ఎం) నాయకులు, ట్రేడ్ యూనియన్, వ్యవసాయ కార్మిక సంఘం, మహిళా సంఘం తదితర ప్రజా సంఘాల నాయకులు ఎండలు తీవ్రంగా ఉంటున్నాయి. చంటి పిల్ల తల్లులు, వయసు పైబడిన వారు భూ పోరాట కేంద్రాలకు రావద్దని వారిస్తున్నారు. అయినప్పటికీ పోరాటంలో పాల్గొని మండుటెండలో తన బిడ్డకు పాలిస్తున్న మహిళను ఏంటమ్మా వద్దంటున్నా చిన్న పిల్లతో వచ్చావు, బిడ్డనైనా ఇంటిదగ్గర ఉంచి రావలసింది కదా అని భూకేంద్రానికి బాధ్యత వహిస్తున్న నాయకులు ప్రశ్నిస్తే ఆ చంటి బిడ్డ తల్లి నుండి వచ్చిన సమాధానం "ఇంట్లో వదిలేసి వస్తే తాగి వచ్చే నా భర్త బిడ్డను ఏం చేస్తాడోనని భయమన్నా" అని సమాధానం ఇచ్చింది. నెలల తరబడి ఇంటి స్థలం కోసం వేలాదిమంది పేదలు ముఖ్యంగా మహిళలు ఎండ, వాన, చలిని తట్టుకొని నిలబడుతున్నారు. పోలీసు, రెవెన్యూ యంత్రాంగం బెదిరింపులను, కేసులను లెక్కచేయకుండా పోరాడుతున్న పాలకులకు కనికరం లేదు. ప్రజాప్రతినిధుల కనుసన్నల్లో భూకబ్జా దారులు దారి కాసి దాడులకు పాలుపడుతున్నారు. వారిపై పోలీసులు చర్యలు తీసుకోవడం లేదు.

భూ పోరాటానికి ముందు పేదలు అనేకసార్లు ఇంటి స్థలాలు కావాలని అధికారులకు దరఖాస్తులు పెట్టుకున్నారు. ప్రభుత్వ భూమిలేదని సమాధానం అధికారులు నుండి వచ్చేది. ప్రభుత్వ స్థలాలను గుర్తించి గుడిసెలు వేసుకున్న పేదలు సర్వే చేసి, అర్హులైన పేదలందరికీ పట్టాలు ఇవ్వాలని కోరుతున్నారు. పేదల భూ పోరాటాల వల్ల కబ్జాదారుల నుండి ప్రభుత్వ భూములు రక్షించబడుతున్నాయి. ప్రభుత్వం ఎక్కడెక్కడ ఉన్నాయనేది గుర్తించబడుతున్నాయి. భూ కబ్జాదారులు ఇచ్చే లంచాలకు అలవాటుపడ్డ అధికార యంత్రాంగం, భూవేలం పాటలతో ఆదాయం పొందాలనుకుంటున్నా ప్రభుత్వ పెద్దలు పట్టాలు ఇవ్వడానికి సిద్ధపడటం లేదు. అర్హులందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇస్తామని చెప్పిన ప్రభుత్వం నిర్మాణం పూర్తయిన ఇండ్లను కూడా కేటాయించడం లేదు. కొన్నిచోట్ల నిర్మాణాలు పూర్తిచేశారు. కరెంటు, నీరు, డ్రయినేజీ, రోడ్డు నిర్మించకుండా వదిలేశారు. మరికొన్నిటికి కిటికీలు, తలుపులు బిగించలేదు. పెయింటింగ్ వేయకుండా వదిలేసినవి మరికొన్ని. ఎన్నికలప్పుడు మాత్రం ప్రచారానికి బాగా ఉపయోగించుకుంటున్నారు. బుర్జువ పార్టీలు స్వర్గదామంగా చెప్పే అమెరికాలో లాగా ఖాళీ ఇండ్ల ఆక్రమణ తరహా పోరాటం రాకముందే డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను కేటాయించాలని ప్రజాసంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ప్రభుత్వం వాగ్దానం చేసిన అర్హులైన వారికి డబుల్ బెడ్ రూమ్, ఇంటి స్థలం ఉన్నవారికి రూ.లక్షలు ప్రభుత్వం ఇవ్వాలి. అలాగే ఇంటి స్థలం లేనివారికి స్థలంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం రూ.5లక్షలు, కేంద్ర ప్రభుత్వం 10లక్షలు ఇవ్వాలని భూ పోరాటంలో పాల్గొంటున్న పేదలు కోరుతున్నారు.

అభివృద్ధికి ఆటంకమైన ప్రభుత్వ భూముల వేలం, రియల్ ఎస్టేట్ బూమ్‌నే అభివృద్ధికి నమునగా పాలకులు భావిస్తున్నారు. భూవేలం ద్వారా ప్రభుత్వం ఆదాయం పొందాలనుకుంటున్నది. ప్రభుత్వమే భూవేలానికి వెళ్లిన తర్వాత ప్రయివేటు భూముల ధరలు హద్దు, అదుపు లేకుండా పెరిగిపోయాయి. దీనికి బదులుగా ప్రభుత్వ భూమిని అర్హులైన పేదలకు కేటాయిస్తే లక్షలాది ఇళ్ల నిర్మాణం జరిగేది. తద్వారా స్టీల్, సిమెంట్, ఇటుక, ఇసుక తదితర సరుకుల డిమాండ్ పెరిగి, ఉపాధి పెరుగుదల, అభివృద్ధి, ప్రభుత్వానికి ఆదాయం పెరిగేది. కానీ ప్రభుత్వాల వర్గ స్వభావం ఈ పని చేయనీయదు. ప్రజాపోరాటాల ద్వారానే ఇల్లు, ఇళ్ల స్థలాలు సాధించాలి.


సెల్:94900 98857

నిన్న శత్రువు, నేడు ఆయుధం

"యువత ముందు నిలుచొని చెబుతున్నాను. ఢిల్లీలోని ప్రభుత్వం సిబిఐని చూపించి మమ్మల్ని భయపెట్టలేదు", "సిబిఐ మీద దేశం విశ్వాసం కోల్పోయింది", "సిబిఐకి భయపడని వారిలో నేను ఒకడిని", "మీరు ఏమైనా చేసుకోండి, కానీ సిబిఐ భయంతో అభివృద్ధి బాటను వీడేది లేదు", "పరిణామాలు ఎలా మారతాయో నాకు తెలుసు. కానీ మేము సిద్ధపడి ఉన్నాం"... పాఠకులకు ఈ మాటలు ఎవరివో అర్థమయ్యే ఉంటాయి. ఇంకెవరివి! మోడీ ఏలుబడిలో వేధింపులకు గురవుతున్న ప్రతిపక్ష నేతలు చేసిన ప్రకటనలు అనుకుంటే పొరపాటు. సాక్షాత్తూ మన గౌరవనీయ ప్రధాని నరేంద్ర మోడీ గుజరాత్ సీఎం పదవిలో ఉన్నప్పుడు చేసిన ఆరోపణలు. సిబిఐ గురించి మోడీ చెప్పిన ఈ అంశాలు నరేంద్రమోడీ వెబ్‌సైట్‌లో ఇప్పటికీ దర్శనమిస్తున్నాయి. అంతే కాదు మోడీ చెప్పిన సుభాషితాలు ఇంకా ఇలా ఉన్నాయి. "సిబిఐ అంటే కాంగ్రెస్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్", "గుజరాత్‌ను కించ పరిచేందుకు అబద్ధాలు చెప్పవద్దు", "సిబిఐని రాజకీయమయం కావించేందుకు సమయం వెచ్చించే బదులు ఉత్తరాఖండ్‌లో ఇబ్బందులు పడుతున్న వారికి సహాయ పడేందుకు వెచ్చించండి"... అని కూడా చెప్పారు. 2013 జూన్ 24న గాంధీనగర్‌లో స్వామి వివేకానంద ఉపాధి వారంలో భాగంగా జరిగిన సభలో నరేంద్ర మోడీ ప్రసంగించారు. పైన పేర్కొన్న ఆరోపణలన్నీ అక్కడ చేసినవే.

ఇంతే కాదు... నరేంద్ర మోడీ పదే పదే సిబిఐపై దాడి చేశారు. ఒక్క సిబిఐ మీదనే కాదు, చివరికి కోర్టులు, జడ్జీలను కూడా లాగారు. భావనగర్‌లో 2010 జులై 31న మాట్లాడుతూ "గుజరాత్ నుంచి కేసులను బదిలీ చేయాలని సిబిఐ చెబుతున్నది. ఇది గుజరాత్‌లోని కోర్టులను, లాయర్లను అవమానించటమే, ఎంతకాలం దీన్ని సహించాలి? మన న్యాయ విశ్వవిద్యాలయాలను మూసుకోవాలా? లాయర్లు రోడ్డున పడాలా? తొలుత నన్ను లక్ష్యంగా చేసుకున్నారు. తరువాత పోలీసులు, ఇప్పుడు కోర్టులు. నా రక్తం ఉడికిపోతోంది... నా సన్నిహితుడు అమిత్ షా మీద సిబిఐ కేసు నమోదు చేసింది. ఇది ప్రభుత్వాన్ని బలహీనపరిచే రాజకీయ ప్రయత్నమే. నరేంద్ర మోడీని భయపెట్టే ప్రయత్నాలు మాను కోండి. అతన్ని భయపెట్టలేరు...." అని చెప్పారు.

ప్రస్తుతానికి వద్దాం... అవినీతిలో కూరుకుపోయిన వారందరూ ఒక దగ్గరకు చేరుతున్నారని ప్రధాని మోడీ ఇటీవల ఆరోపించారు. కాంగ్రెస్‌తో సహా 14పార్టీలకు చెందిన వారు సిబిఐ, ఈడీలను తమ నేతల మీద ప్రయోగిస్తున్నారంటూ సుప్రీంకోర్టు తలుపు తట్టగా విచారణకు స్వీకరించింది. దీంతో మో-షా రంగం లోకి దిగారు. యూపీఏ 2004-14 పాలనా కాలంలో అక్రమాలకు పాల్పడిన వారి నుంచి కేవలం రూ.5 వేల కోట్ల విలువ గల ఆస్తులు మాత్రమే పిఎంఎల్‌ఏ కేసుల్లో స్వాధీనం చేసుకున్నట్లు... తాము తొమ్మిది సంవత్సరాల్లో రూ.లక్షా పది వేల కోట్ల మేరకు స్వాధీనం చేసుకున్నట్లు ప్రధాని చెప్పారు. యూపీఏ పాలనా కాలంలో ఈడీ 112 దాడులు చేసి రూ.5,346 కోట్లు స్వాధీనం చేసుకోగా, మోడీ అధికారానికి వచ్చాక ఎనిమిది సంవత్సరాల్లో 3010 దాడులు రూ.99,356 కోట్ల ఆస్తి స్వాధీనం చేసుకున్నట్లుగా 2022 జులై 27న పార్లమెంటులో ప్రభుత్వం ప్రకటించింది. దీని ప్రకారం కాంగ్రెస్ ఏలుబడిలో



> గత తొమ్మిది సంవత్సరాలలో సిబిఐ, ఇతర కేంద్ర దర్యాప్తు సంస్థలు జరిపిన దాడులు, మోపిన కేసులు ప్రతిపక్షాలకు చెందిన వారి మీదనే. కేసులు మోపి కొంత మందిని లొంగదీసుకొని తమ పార్టీలో చేర్చుకోవటం, కొందరిని బెదిరించి పార్టీలోకి లాక్కోవటం వంటి ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇతరుల మీద ఆరోపణలు చేసే ముందు తమ నిర్వాకాలను చూసుకోవాలి. తమ ప్రభుత్వ చర్యలను సమర్థించుకోవటం చూస్తుంటే గురివిందలు గుర్తుకు వస్తున్నాయి.

సగటున ఒక్కో కేసులో రూ.47.7కోట్ల వంతున స్వాధీనం చేసుకోగా, మోడీ పాలనలో అది రూ.33 కోట్లుగా ఉంది. విదేశీ మారకద్రవ్య అక్రమాల కేసులు ఇదే విధంగా 8,586 నుంచి 22,320కి పెరిగినట్లు ప్రభుత్వం చెప్పింది. దాడులు జరిపిన 3,010 కేసులలో చార్జిషీట్లు దాఖలు చేసింది 888 కేసుల్లో కాగా, శిక్షలు పడింది 23 కేసుల్లో. వాటిలో స్వాధీనం చేసుకున్న ఆస్తి విలువ రూ.869 కోట్లని కూడా ప్రభుత్వం తెలిపింది. అందువలన దాడుల సంఖ్య పెరిగినా ఆస్తులను లక్ష కోట్ల మేరకు స్వాధీనం చేసుకున్నట్లు ప్రకటించినా తేలిన కేసులు, స్వాధీన మొత్తాలను చూస్తే అది నామమాత్రమే అన్నది స్పష్టం. మోడీ ఏలుబడిలో 2014 ఏప్రిల్ ఒకటి నుంచి 3,555 మనీలాండరింగ్ కేసులు నమోదు కాగా చార్జిషీట్లు దాఖలు చేసింది 2022 మార్చి వరకు 992 మాత్రమే. అవినీతి, అక్రమాల పట్ల తామెంత నిబద్ధతతో ఉన్నదీ తమ ఏలుబడిలో కేసుల సంఖ్య పెరగటాన్ని సూచిస్తున్నదని ప్రభుత్వం చెప్పుకుంది. వాటిలో ఎక్కువ భాగం బెదిరింపులు, కేసుల్లో ఇరికించేందుకు చేసిన దాడులే అన్నది విమర్శ.

అదానీకి 2014లో ఉన్న ఎనిమిది బిలియన్ డాలర్ల సంపద 2022 నాటికి 137 బి.డాలర్లకు పెరిగిందంటే అది సక్రమంగా జరిగింది కాదన్నది జగమెరిగిందే. గత తొమ్మిది సంవత్సరాల్లో మీకది నాకిది అన్నట్లుగా పంచుకుంటున్న ఉదంతాలు పెరిగాయి. పెద్దనోట్ల రద్దు, పారదర్శకతకు డిజిటల్ లావాదేవీలు, నల్లధనాన్ని అరికట్టినట్లు ఎన్నో కబుర్లు చెప్పారు. అంత పకడ్బందీగా చేస్తున్నపుడు అవినీతిపరులు తామర తంపరగా ఎలా పుట్టుకువస్తున్నట్లు? విదేశీ మారక ద్రవ్య అక్రమాల (ఫెమా) కేసులను చూస్తే యూపీఏ పాలనలో 8,586 కేసులు దాఖలు కాగా 2,780 కేసుల్లో షోకాజ్ నోటీసులు ఇచ్చారు. తీర్పులు వచ్చిన 1,312 కేసుల్లో రూ.1,754 కోట్ల మేరకు జరిమానా విధించారు. మోడీ ఎనిమిదేండ్ల పాలనలో 22,330 కేసుల్లో తీర్పులు వచ్చిన 5,160 కేసుల్లో విధించిన జరిమానా రూ.6,376 కోట్లు. అదానీ కంపెనీలపై వచ్చిన ఆరోపణల నిగ్గుతేల్చేందుకు పార్లమెంటరీ కమిటీ విచారణకు అంగీకరించని నరేంద్ర మోడీ ప్రతిపక్షాల మీద ఎదురు దాడికి దిగటం ఆశ్చర్యం కలిగించదు. గతంలో సిబిఐ మీద ఆరోపణలు చేసిన మోడీ సర్కార్ దాని డైరెక్టర్లుగా తమకు అనుకూలురైన అలోక్ వర్మ రాకేష్ అస్తానాలను నియమించటం వారిద్దరూ పరస్పరం అవినీతి ఆరోపణలు చేసుకోవటం, ఆ ఇద్దరినీ తప్పించి మరొక స్వంత మనిషి నాగేశ్వరరావును కూర్చోపెట్టటం తెలిసిందే. ఇలాంటి నిర్వాకం ద్వారా సిబిఐ మీద విశ్వాసం పెంచినట్లు బీజేపీ నేతలు చెబుతుంటే వాషింగ్ పౌడర్ నిర్మా గుర్తుకు వస్తున్నది.

గత తొమ్మిది సంవత్సరాలలో సిబిఐ, ఇతర కేంద్ర దర్యాప్తు సంస్థలు జరిపిన దాడులు, మోపిన కేసులు ప్రతిపక్షాలకు చెందిన వారి మీదనే. కేసులు మోపి కొంత మందిని లొంగదీసుకొని తమ పార్టీలో చేర్చుకోవటం, కొందరిని బెదిరించి పార్టీలోకి లాక్కోవటం వంటి ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇతరుల మీద ఆరోపణలు చేసే ముందు తమ నిర్వాకాలను చూసుకోవాలి. తమ ప్రభుత్వ చర్యలను సమర్థించుకోవటం చూస్తుంటే గురివిందలు గుర్తుకు వస్తున్నాయి.

- సత్య



ఛాంపియన్ కావడానికి హిజాబ్ అడ్డుకాదంటుంది. ఆడపిల్లలకు శిక్షణ ఇచ్చే కోచ్‌గా మారింది. హిజాబ్ ధరించే ఎందరికో శిక్షణ ఇస్తుంది. రెండు వారాల కంటే తక్కువ శిక్షణతో జిల్లా, డివిజనల్, జోనల్ ఛాంపియన్‌షిప్‌లలో తన విద్యార్థులను విజయతీరాలకు చేర్చింది. సంప్రదాయ ముస్లిం కుటుంబం నుండి వచ్చిన ఆడపిల్లలను క్రీడల్లో ప్రోత్సహిస్తుంది. ఆమే మునిస్సా జబ్బార్...

ఛాంపియన్ కావడానికి హిజాబ్ అడ్డుకాదు

రఫియా ఫాతిమా వయసు 12 ఏండ్లు. KFC నుండి హైఫైవ్స్, బర్గర్‌లు తెప్పించుకుని తినడమంటే చాలా ఇష్టం. అయితే ఇలాంటి అలవాట్లకు ఆమెను దూరంగా ఉంచగల వ్యక్తి ఎవరైనా ఉన్నారంటే అది ఆమె ఫుట్‌బాల్ కోచ్ మునిస్సా జబ్బార్. ప్రస్తుతం ఆమె 20 మంది బాలికలతో కూడిన బృందానికి శిక్షణ ఇస్తున్నారు. వారిలో ఎక్కువ మంది సనాతన ముస్లిం ఇళ్ల నుండి వచ్చినవారే. ఈ ఏడాది చాలా మంది క్రీడాకారులు రంజాన్ విరామం తర్వాత కేవలం రెండు రోజుల కిందటనే తమ శిక్షణ ప్రారంభించారు. ఈ తక్కువ వ్యవధిలో ఛాంపియన్‌లను సృష్టించడం వారికి కొత్త కాదు. బురఖాలో పవర్‌హౌస్ కోచ్ అయిన మునిస్సాకు ఇది ఎలాంటి ఇబ్బందీ కలిగించదు. గతంలోనూ హిజాబ్ ధరించిన ఈ కోచ్ తన విద్యార్థులను జిల్లా, డివిజనల్, జోనల్ ఛాంపియన్‌షిప్‌లలో రెండు వారాల కంటే తక్కువ శిక్షణతోనే విజయతీరాలకు చేర్చింది.

సంప్రదాయ ముస్లిం కుటుంబాలు

"ఇది ఒక సాధారణ ప్రకటనలాగా అనిపించవచ్చు. కానీ వారి పిల్లలు మంచి చేతుల్లో ఉన్నారని ఇది తల్లిదండ్రులకు భరోసా ఇస్తుంది" అని మునిస్సా చెప్పారు. ఏండ్లుగా ఆమె సంప్రదాయవాద ముస్లిం కుటుంబాల నుండి అనేక మంది యువతుల కోసం ఒక మాతృకగా ఉద్భవించింది. వారు వారి కట్టుబాట్లను తెంపుకొని ఫుట్‌బాల్‌లో గుర్తింపును పొందాలని ఆకాంక్షించారు. రాష్ట్ర ఛాంపియన్‌షిప్‌లలో ఆడపిల్లలు తమ హిజాబ్‌తోనే ఆడేలా శిక్షణ ఇచ్చింది. నెలల తరబడి ఆ కుటుంబాలతో వ్యక్తిగతంగా సంబంధాలు మెరుగుపరుచుకుంది.

భోజనం వండి పెట్టేది

ఆమె కోచ్‌గా ఏడేండ్లలో ప్రతిభావంతులైన అమ్మాయిలను జట్టులో చేర్చడానికి చాలా కష్ట పడింది. నిరుపేద కుటుంబాల నుండి వచ్చిన వారికి సహాయం చేసింది. వారి కోసం ఇంటి నుండే పోషకమైన భోజనాన్ని ప్యాక్ చేసి తీసుకొచ్చేది. తన పాఠశాల సెలవుల్లో తన బృందం ధరించే బూట్ల కోసం నిధులు సేకరించింది. శిక్షణ తో పాటు ప్రతిరోజూ వారికి భోజనం వండి పెట్టేది. "అమ్మా యిలు కాస్త పెద్దవారైతే శిక్షణ మానేసేవారు. ఎందు కంటే 18 ఏండ్లు నిండిన తర్వాత కుటుంబం వారికి పెండ్లి చేసేస్తారు" అని మునిస్సా అంటుంది.

మహిళా కోచ్‌గా...

మునిస్సా తన శిక్షణతో విద్యార్థుల జీవితాన్ని మార్చగలదనే దృఢవిశ్వాసం ఉందని, అందుకే తన కుమార్తెను శిక్షణకు పంపమని రఫియా తండ్రి మహ్మద్ రఫీవుల్లా చెప్పాడు. "చాలా సార్లు ముస్లిం కుటుంబాలు తమ కుమార్తెలను మహిళా కోచ్‌తో ఇతర నగరాల్లో టోర్నమెంట్‌లు ఆడేందుకు పంపకుండా నిరోధించే మత విశ్వాసాలు ఉన్నాయి. మరికొందరు తమ కూతుళ్ల ఎండలో ఆడుతూ రంగు తగ్గిపోతారని, లేదా మగవారి పర్యవేక్షణ లేకపోతే ఏదో ఒక ప్రమాదంలో పడవచ్చని ఆందోళన చెందుతున్నారు. కానీ నాకు నా కుమార్తెను సంతోషంగా చూడటం ముఖ్యం. ఆమె ఆటలో నైపుణ్యం పొందడం మరింత ముఖ్యం" అని అతను చెప్పాడు. కుటుంబాల్లో ఇటువంటి మార్పు రావడం వెనుక మునిస్సా కృషి ఎంతో ఉంది. ఫుట్‌బాల్ పట్ల యువ మహిళా క్రీడాకారులను ప్రోత్సహించడం, వారిని ఛాంపియన్స్‌గా తీర్చి దిద్దడం ఆమె కల. దీని కోసం ఆమె ఎంతో పోరాటం చేస్తుంది.

రాష్ట్రస్థాయి మ్యాచ్‌లో

1997లో చెంగల్‌పేట్‌లో విద్యార్థిగా ఉన్నప్పుడు ఫుట్‌బాల్‌తో ఆమె పరిచయం మొదలైంది. ఆడిన రెండేండ్ల లోపే కాంచీపురంలో జరిగిన రాష్ట్రస్థాయి మ్యాచ్‌లో విజయం సాధించింది. అయితే 1999లో ఊటీలో జరిగిన తమిళనాడు రాష్ట్ర టోర్నమెంట్‌లో గెలిచిన తర్వాత ఆమె కుటుంబంలో ఎన్నో బాధాకర సంఘటనలు జరిగాయి. "నా గురించి వార్తా చదివినప్పుడు మా నాన్నగారు కన్నీళ్లు పెట్టుకున్నారు. నేను ఈ స్థానంలో నిలబడి నందుకు సంతోషిస్తున్నాను. కానీ ఈ గేమ్‌లో నాకు మంచి భవిష్యత్తు ఉందని నా కుటుంబానికి హామీ ఇచ్చి కోచ్‌గా మారక పోయివుంటే 18 ఏండ్లు నిండిన క్షణంలోనే వివాహం చేసుకుని ఉండేదాన్ని" అని ఆమె చెప్పింది.

భయాలను పోగొట్టడానికి

21 ఏండ్ల షమ్నా రెహమాన్ మునిస్సా వద్ద శిక్షణ తీసుకుంటున్న ఏకైక సీనియర్ విద్యార్థి. ఆమె తన ఆటను కొనసాగిస్తుంది. ఆమె ఇప్పుడు స్వయంగా కోచ్. మునిస్సా వారసత్వాన్ని ముందుకు తీసుకువెళు తోంది. "నేను 2008లో తమీమ్ ఆధ్వర్యంలో శిక్షణ ప్రారంభించాను. పాఠశాల పోటీ నుండి ప్రారంభించి నా ఆట చిన్న చిన్న విజయాలతో మరింత ఉత్సాహాన్ని ఇచ్చింది" అని రెహమాన్ చెప్పారు. కుటుంబం, సంఘం లేదా సమాజంలో వారి భయాలను పోగొట్టడానికి వారికున్న ఏకైక మార్గం మైదానంలో విజయం సాధించడం. భారతదేశంలో వారు ఫుట్‌బాల్ ఛాంపియన్స్‌గా మారినప్పుడు దేశమే కాదు ప్రపంచం మొత్తానికి వారు ప్రత్యేకంగా కనిపిస్తారు.







ఆర్థిక క్రమశిక్షణ అవసరం

ఈ రోజుల్లో ప్రతి అంశం డబ్బుతోనే ముడిపడి ఉంటోంది. కాబట్టి ప్రతి ఒక్కరూ ఆర్థిక క్రమశిక్షణను అలవరచుకుంటే చాలా సమస్యలను దీటుగా ఎదుర్కోవచ్చంటున్నారు ఆర్థిక నిపుణులు. ముఖ్యంగా 20ల్లో ఉండే యువత ఆర్థిక విషయాల్లో పలు రకాల జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు. ఈ రోజుల్లో చాలామంది చిన్నవయసులోనే ఉద్యోగాలు తెచ్చుకొని సొంతంగా డబ్బు సంపాదిస్తున్నారు. అయితే కొంతమంది ఆర్థిక క్రమశిక్షణ పాటించకపోవడం వల్ల వివిధ సమస్యలు కొని తెచ్చుకుంటున్నారు. అలా జరగకుండా ఉండాలంటే ఏం చేయాలో తెలుసుకుందాం...



ఆర్థిక క్రమశిక్షణలో మొదటి, ముఖ్యమైన అంశం బడ్జెట్ కేటాయించుకోవడం. మీ ఆదాయం ఎంత? దాన్నుంచి మీరు ఎంత ఖర్చు చేస్తున్నారు? వంటి అంశాలను ముందుగా లెక్కలు వేసుకోవాలి. ఆ తర్వాత మీ ఖర్చులకు తగ్గట్టు బడ్జెట్ వేసుకోవాలి. ఇది చాలా కష్టమైన పనే. ఇందుకోసం ప్రస్తుతం చాలా మొబైల్ యాప్స్ అందుబాటులో ఉన్నాయి. అందులో ఏదైనా ప్రయత్నిం చవచ్చు. ఒక్కసారి బడ్జెట్ వేసుకున్నాక దానికి అనుగుణంగానే ఖర్చు చేయాలి. అయితే అన్ని సందర్భాల్లో అది సాధ్యం కాకపోవచ్చు. కానీ ఆ తేడా మాత్రం స్వల్ప మొత్తంలోనే ఉండేట్టు చూసుకోవాలి.

స్కోర్ పడిపోకుండా...

కొన్ని లక్ష్యాలను సాధించడానికి అధిక మొత్తంలో డబ్బు అవసరమవు తుంటుంది. అలాంటి సందర్భాల్లో లోన్ కోసం బ్యాంకులను ఆశ్రయించాల్సిన అవసరం ఉంటుంది. అలాగే మరికొన్ని అవసరాల కోసం క్రెడిట్ కార్డును ఉపయోగించాల్సిన అవసరం రావచ్చు. అయితే ఇవి పొందాలంటే బ్యాంకులు క్రెడిట్ స్కోర్‌ను చెక్ చేస్తుంటాయి. ఈ స్కోరే మీ ఆర్థిక క్రమశిక్షణను నిర్ణయిస్తుంటుంది. కాబట్టి ఇరవైల్లో ఉన్నప్పటి నుంచే మీ క్రెడిట్ స్కోర్ పడిపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. ఇందుకోసం నెలవారీ బిల్లులు ఏవైనా ఉంటే వాటిని ఎప్పటి కప్పుడు చెల్లించాలి. అలాగే క్రెడిట్ కార్డుకి సంబంధించిన లావాదేవీలను సాధ్యమైనంత మేరకు అదుపులో పెట్టు కోవాలి. ఆ బిల్లులను కూడా గడువులోపు చెల్లించాలి. ఇలా చేయడం వల్ల భవిష్యత్తులో ఇల్లు కొనుక్కోవడం, సొంతంగా బిజినెస్ పెట్టుకోవడం వంటి లక్ష్యాలను బ్యాంక్ లోన్ల ద్వారా సులభంగా సాధించవచ్చు.

రెండో ఆదాయం కోసం...

ఎప్పుడూ ఒకే ఆదాయంపై ఆధారపడద్దు. 'పెట్టుబడులతో ఇతర ఆదాయ మార్గాలను అన్వేషించాలి' అంటారు ఆర్థిక నిపుణులు. ఈ పద్ధతిని ఇరవైల్లో ఉన్నవారు పాటిస్తే మంచి ఫలితాలను రాబట్టవచ్చు. చాలామంది కష్టపడి ఉద్యోగం తెచ్చుకున్న తర్వాత కేవలం ఆ సంపాదనపైనే ఆధారపడుతుంటారు. మిగతా సమయాన్ని వృథా చేస్తుంటారు. అయితే దీనికి బదులుగా రెండో ఆదాయ మార్గాన్ని సృష్టించుకోవడం ద్వారా ఆర్థిక స్థిరత్వాన్ని సంపాదించు కోవచ్చు. ఇందుకోసం ఫ్రీలాన్సింగ్ చేయడం, పార్ట్‌టైమ్ బిజినెస్ పెట్టుకోవడం.. వంటివి చేయచ్చు. ఈ చిట్కా మీ ఆర్థిక వృద్ధితో పాటు ఆత్మవిశ్వాసాన్నీ పెంచుతుంది.

అత్యవసర నిధి అవసరం

అత్యవసర పరిస్థితుల్లో అప్పులు చేయకుండా ఖర్చుల్ని వెల్లదీయాలంటే అత్యవసర నిధి తప్పనిసరి అంటున్నారు నిపుణులు. ఇందుకోసం ప్రతి నెలా మీ వేతనంలో కొంత మొత్తాన్ని కేటాయించాలి. ఆ డబ్బుని ఎప్పుడు పడితే అప్పుడు తీయడానికి వీలు లేకుండా ప్రత్యేక ఖాతాను ఓపెన్ చేసి పెట్టుకోండి. ఇలా చిన్న వయసులోనే ఇలాంటి పద్ధతిని పాటించడం ద్వారా ఆర్థిక అత్యవసర పరిస్థితి వచ్చినప్పుడు సులభంగా బయటపడగలుగుతారు.

మంత్రి కేటీఆర్‌ను జైల్లో పెట్టేవరకు పోరాటం

(మొదటిపేజీ తరువాయి)

పోయేదాకా పోరాడతామని చెప్పారు. అంబేద్కర్ సిద్ధాంతాలపై పెద్ద ఎత్తున్న ఉపన్యాసమిచ్చిన కేసీఆర్...24గంటలు తిరగకముందే వాటిని మరిచారని ఎద్దేవా చేశారు.సోమవారం రేవంత్ జూబ్లీహిల్స్ నుంచి నూతన సచివాలయానికి పోతున్న క్రమంలో సెక్రటేరియట్ లోపలికి అనుమతి లేదంటూ లక్డికాపూల్‌లోని టెలిఫోన్ భవన్ వద్ద ఆయన్ను పోలీసులు ఆపారు. ఈ సందర్భంగా పోలీసులకు, రేవంత్‌కు వాగ్వాదం చోటుచేసుకుంది. నేనొక ఎంపీని నన్ను కూడా అడ్డుకుంటారా? అని ఆయన పోలీసులను ప్రశ్నించారు. గత 20 ఏండ్లలో ఎప్పుడూ ఎమ్మెల్యేలు, ఎంపీలను సచివాలయానికి రాకుండా అడ్డుకోలేదనీ, కేసీఆర్ పాలనలో ఒక ఎంపీగా ఉన్న తనను సచివాలయానికి రాకుండా అడ్డుకున్నారని విమర్శించారు. అధికారులను కలిసి సమాచార హక్కు కింద దరఖాస్తు చేయడానికి వెళ్తున్నానంటూ చెప్పినా పోలీసులు వినలేదన్నారు. ఒక ఎంపీ ప్రత్యేకంగా అనుమతి తీసుకోవాల్సిన అవసరమేంటని ప్రశ్నించారు. తన కార్డే గుర్తింపు తనకు అనుమతి అని చెప్పారు. తనను రోడ్డుపై పోలీసులు అడ్డుకోవడం దుర్మార్గమైన చర్య ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్ మహానగరానికి మణిహారంగా ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం ఓఆర్ఆర్ ను నిర్మించిందన్నారు. ఇందుకోసం రూ.6,696 కోట్లను ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం ఖర్చు చేసిందని తెలిపారు. ఖర్చు చేసిన డబ్బులను తిరిగి రాబట్టుకోవడానికి టోల్ విధానాన్ని ప్రభుత్వం తీసుకొచ్చిందనీ, అందుకే హైదరాబాద్ గ్రోత్ కారిడార్ లిమిటెడ్ ను ఏర్పాటు చేసి టోల్ వసూలుకు చర్యలు చేపట్టిందన్నారు. తమ పార్టీ అధికారంలోకి వచ్చిన మరుక్షణమే మొత్తం టెండర్ల పై విచారణ చేయిస్తామనీ, ఇందులో ఎవరినీ వదిలే ప్రసక్తి లేదని హెచ్చరించారు.

రోడ్డుపై రేవంత్ బైఠాయింపు

తాను దరఖాస్తు ఇచ్చి తర్వాతే తిరిగి వెళతానని రేవంత్ భీష్మించుకు కూర్చున్నారు. రోడ్డుపై ఆయన బైఠాయించారు. దాదాపు అరగంట హైడ్రామా అనంతరం పోలీసులు మాసబ్ ట్యాంక్ లోని కార్యాలయంలో దరఖాస్తు ఇవ్వాలని ఆయన సూచించారు. తామే దగ్గరుండి మాసబ్ ట్యాంక్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కార్యాలయానికి తీసుకెళ్లారు. అక్కడ సెక్షన్ అధికారికి ఆయన దరఖాస్తును సమర్పించారు.

ది కేరళ స్టోరీ ఆర్ఎస్ఎస్ ప్రచారమే : విజయన్

(మొదటిపేజీ తరువాయి)

విమర్శిం చారు. లవ్ జిహాద్ అంశాన్ని లేవనెత్తడం ద్వారా తమ రాష్ట్రాన్ని మత తీవ్రవాద కేంద్రంగా చిత్రీకరించేందుకు ఈ ప్రచారాన్ని చేపట్టిందని ఆయన తెలిపారు. లవ్ జిహాద్ అనేది హిందూత్వ సంస్థలు ప్రవచించిన కుట్ర సిద్ధాంతమని చెప్పారు. 'హిందూ మహిళలను ఇస్లాంలోకి మార్చేందుకు ముస్లింలు కుట్ర పన్నారంటూ ప్రచారం చేశారు. దీనిని న్యాయస్థానాలు, విచారణ సంస్థలు, కేంద్ర హోం మంత్రిత్వ శాఖ తోసిపుచ్చాయి' అని విజయన్ వివరించారు.

'ది కేరళ స్టోరీ' చిత్రానికి సుదీప్తో సేన్ దర్శకత్వం వహించారు. కేరళకు చెందిన 32 వేల మంది మహిళలను ఇస్లాంలోకి మార్చారని, ఆ తర్వాత వారిని ఇస్లామిక్ స్టేట్ అనే ఉగ్రవాద సంస్థ నియమించుకుందని ఆ చిత్రంలో చూపారు. ఈ చిత్రం ఐదవ తేదీన విడుదల అవుతుంది. కాగా కేరళపై విద్వేష భావాన్ని కలిగించేందుకే ఈ చిత్రాన్ని ఉద్దేశపూర్వకంగా నిర్మించారని విజయన్ తన ఫేస్‌బుక్ పోస్ట్‌లో విమర్శించారు.

'కేరళలో రాజకీయ ప్రయోజనాన్ని పొందేందుకు సంఘ్ పరివార్ చేస్తున్న ప్రయత్నాలలో భాగంగానే ఇలాంటి ప్రచార చిత్రాలను, ముస్లింలను సమాజం నుండి వేరు చేసే వాటి ప్రయత్నాలను మనం చూడాల్సి ఉంది' అని విజయన్ అన్నారు. అయితే ఇలాంటి ఎత్తుగడలు కేరళలో ఫలించబోవని, అందుకే ఆ సంస్థలు బూటకపు కథనాల ఆధారంగా తీసిన సినిమాల ద్వారా విచ్ఛిన్నకర రాజకీయాలను వ్యాప్తి చేస్తున్నాయని విమర్శించారు. భావ ప్రకటనా స్వేచ్ఛ ముసుగులో దేశంలో విభజనను, మతోన్మాదాన్ని సృష్టించేందుకు సినిమాలను ఉపయోగించుకుంటున్నారని ఆయన అన్నారు. భావ ప్రకటనా స్వేచ్ఛ అనేది దేశంలో మతోన్మాదాన్ని పెంచేందుకు, అబద్ధాలను వ్యాపింపచేసేందుకు, ప్రజలను విభజించేందుకు ఉద్దేశించింది కాదని విజయన్ తన ఫేస్‌బుక్ పోస్ట్‌లో తెలిపారు.

అవని నిండా ఎర్రజెండా...

(మొదటిపేజీ తరువాయి)

ప్రమాదాలకు బాధ్యులను చేస్తూ యాజమాన్యాలకు విధిస్తున్న శిక్షలను తగ్గించవద్దని డిమాండ్ చేశారు. ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసించారు. చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్నాయన్న కారణంతో కొన్ని కార్మిక సంఘాలపై నిషేధం విధించడాన్ని తప్పుపట్టారు. తమ వేతనాలు తప్ప అన్నింటి ధరలు పెరిగాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పని గంటలు తగ్గించాలని, వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. ఉత్తర కొరియాలో కార్మికులు పెద్ద సంఖ్యలో కదం తొక్కారు. దేశాధ్యక్షుడు కిమ్ జాంగ్ ఉన్‌కు మద్దతుగా నినాదాలు చేశారు. ఇండొనేషియాలోని ప్రధాన నగరాలలోనూ ప్రదర్శనలు జరిగాయి. నూతన ఉద్యోగ కల్పన చట్టాన్ని వ్యతిరేకిస్తున్న కార్మికులు ప్లకార్డులు చేబూని నిరసన వ్యక్తం చేశారు. జపాన్‌లో ఎలాంటి కోవిడ్ ఆంక్షలు లేకపోవడంతో కార్మికులు ఆనందో త్సాహాల మధ్య మేడే ఉత్సవాన్ని జరుపుకున్నారు. పెరుగుతున్న నిత్యావసరాల ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని వారు డిమాండ్ చేశారు. సైనిక విస్తరణను, పన్ను పెంపుదలను వ్యతిరేకించారు. ఫ్రాన్స్‌లో పదవీ విరమణ వయసును 62 నుండి 64 సంవత్సరాలకు పెంచాలన్న దేశాధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ యోచనను నిరసిస్తూ కార్మిక సంఘాలు పెద్ద ఎత్తున ప్రదర్శనలు జరిపాయి. పెన్షన్ సంస్కరణలు కార్మిక హక్కులను కాలరాస్తున్నాయని ఆ సంఘాలు మండిపడ్డాయి. మహిళలపై జరుగుతున్న హింసను నిరసిస్తూ జర్మనీలో ర్యాలీలు నిర్వహించారు. ఈ ప్రదర్శనలలో వేలాది మంది పాల్గొన్నారు. తైవాన్‌లో అమలు చేస్తున్న కార్మిక విధానాలను నిరసిస్తూ రాజధాని తైపై వీధుల్లో వేలాది మంది కదం తొక్కారు.

దేశవ్యాప్తంగా...

దేశవ్యాప్తంగా ఎర్ర జెండా రెపరెపలాడింది. దేశ రాజధాని ఢిల్లీ నుంచి గల్లీ వరకు దేశవ్యాప్తంగా నగరాలు, పట్టణాలు, గ్రామాల్లో కార్మికులు కదంతొక్కారు. అంతర్జాతీయ కార్మిక దినోత్సవం (మేడే)ని పురస్కరించుకొని దేశవ్యాప్తంగా సంబురాలు జరిగాయి. ఎర్రజెండాలను చేబూని నినాదాలు ఇచ్చుకుంటూ కార్మికులు ప్రదర్శనలు చేపట్టారు. ఎక్కడికక్కడే జెండాలు ఆవిష్కరించారు. మేడే అమరవీరుల త్యాగాలను గుర్తు చేసుకుంటూ ప్రస్తుత పాలకుల కార్మిక వ్యతిరేక విధానాలపై గర్జించారు. జాతాలు, బహిరంగ సభలు, ర్యాలీలు, మోటర్ సైకిల్, ఆటో ర్యాలీలు జరిగాయి. రాష్ట్రాల్లో తమ తమ సాంస్కృతిక కళారూపాలు ప్రదర్శించారు. ఢిల్లీ, కేరళ, పశ్చిమ బెంగాల్, త్రిపుర, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కర్నాటక, మహారాష్ట్ర, బీహార్, ఒరిస్సా, రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, పంజాబ్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్, ఉత్తరప్రదేశ్, జార్ఖండ్, గోవాతో పాటు ఈశాన్య అస్సాం, మణిపూర్, సిక్కిం, మేఘాలయా, నాగాలాండ్, మిజోరం రాష్ట్రాల్లో మేడే వేడుకలు భారీగా జరిగాయి.

కేంద్ర పాలిత ప్రాంతాలు జమ్ముకాశ్మీర్, పుదుచ్చేరి, అండమాన్ నికోబర్ దీవుల్లో కూడా మేడే కార్యక్రమాలు పెద్ద ఎత్తున జరిగాయి. కార్మికులకు రైతు, విద్యార్థి, యువజన, మహిళ, సమాజిక సంఘాలతో పాటు ఇతర ప్రజా సంఘాలు మద్దతుగా ర్యాలీలు చేపట్టాయి. త్రిపురలోని అగర్తలలో జరిగిన ర్యాలీలో మాజీ ముఖ్యమంత్రి, సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు మాణిక్ సర్కార్ పాల్గొన్నారు. తమిళనాడులో సీపీఐ(ఎం) కార్యాలయం వద్ద సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు రామకృష్ణన్ జెండా ఆవిష్కరించారు. జమ్మూకాశ్మీర్‌లోని శ్రీనగర్‌లో జరిగిన ర్యాలీలో సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు యూసఫ్ తరిగామి పాల్గొన్నారు.

వెనక్కి తగ్గిన తమిళ సర్కారు

(మొదటిపేజీ తరువాయి)

పనిదినాలను అనుమతించే ఫ్యాక్టరీల చట్టానికి చేసిన సవరణను ఉపసంహరించుకున్నది. దీనిపై ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎం.కె స్టాలిన్ ప్రకటించారు. ఏప్రిల్ 21న, తమిళనాడు అసెంబ్లీ ఫ్యాక్టరీల చట్టానికి సవరణను ఆమోదించింది. ఇది కార్మికులు వారానికి నాలుగు రోజులు 12 గంటల షిఫ్టులను, మూడు రోజుల సెలవులను ఎంచుకోవడానికి అనుమతించింది. ప్రస్తుతం, కర్మాగారాల్లో ఇది ఎనిమిది గంటల షిఫ్టులుగా ఉండేది. అయితే, స్టాలిన్ సర్కారు తీరుతో కార్మికులు, ట్రేడ్ యూనియన్ల నుంచి వ్యతిరేకత ఎదురైంది.

నిరసనలు వ్యక్తమయ్యాయి. దీంతో స్టాలిన్ ప్రభుత్వం ఏప్రిల్ 25 న చట్టాన్ని నిలిపివేసింది. చట్టం కార్మికులను దోపిడీకి గురి చేస్తుందని యూనియన్లు వాదించాయి. సీపీఐ(ఎం), సీపీఐ, విడుతలై చిరుతైగల్ కట్చి లు కొత్త చట్టాన్ని వ్యతిరేకించాయి. చెన్నైలో జరిగిన మే డే కార్యక్రమంలో స్టాలిన్ ప్రసంగిస్తూ చట్టాన్ని ఉపసంహరించుకుంటున్నట్టు ప్రకటించారు. తమిళనాడులోని ఎమ్మెల్యేలందరికీ త్వరలోనే ఈ నిర్ణయం గురించి తెలియజేస్తామని చెప్పారు.

పోరాటాలతోనే సంక్షోభాలకు అడ్డుకట్ట

(మొదటిపేజీ తరువాయి)

దాడులను ప్రతిఘటించాలనీ, తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. కార్మిక వ్యతిరేక విధానాలపై ఎదురుదాడికి పోరాటాలను బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. అంతర్జాతీయ కార్మిక దినోత్సవం (మేడే) సందర్భంగా సోమవారం నాడిక్కడ సీపీఐ(ఎం) కేంద్ర కార్యాలయం (ఏకేజీ భవన్)లో ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి ఎర్రజెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీతారాం ఏచూరి మాట్లాడుతూ అంతర్జాతీయ కార్మిక వర్గానికి మే డే శుభాకాంక్షలు, సంఘీభావం తెలిపారు. మేడే విశిష్టత, చారిత్రాత్మక అంశాలను వివరించారు.

ప్రపంచ వ్యాప్తంగా పెట్టుబడిదారీ, సామ్రాజ్యవాద వ్యవస్థలు ప్రజలను దోపిడీ చేసి, లాభాలను దండుకుంటున్నాయని అన్నారు. ఈ వ్యవస్థలు సామాన్య ప్రజల జీవితాలు చిన్నాభిన్నం చేస్తున్నాయని విమర్శించారు. ప్రజల జీవన ప్రమాణాలు మరింత దుర్భరంగా తయారయ్యాయని వివరించారు. ప్రపంచం సంకట స్థితిలో ఉందనీ, ఆర్థిక సంక్షోభంతో పాటు రాజకీయ సంక్షోభం కూడా నెలకొందని పేర్కొన్నారు. పోరాటాల ద్వారా తప్పితే వీటిని అడ్డుకోలేమని అన్నారు. ప్రపంచంలో నెలకొన్న సంకటాలను అంతం చేయడానికి కార్మికులంతా ఐక్యంగా పోరాడాలనీ, కార్మికుల పోరాట ఐక్యతను బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాల్లో ముఖ్యంగా అభివృద్ధిచెందిన దేశాల్లో కార్మికులు, కర్షకులు, కష్టజీవుల పోరాటాలు పెరిగాయని అన్నారు.

దేశంలో స్వాతంత్రం రాకముందు కార్మికుల రక్షణ కోసం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను మోడీ ప్రభుత్వం రద్దు చేసి, కార్మికుల హక్కులను హననం చేస్తున్నదని విమర్శించారు. ఎనిమిది గంటల పని దినం కోసమే కార్మిక దినోత్సవం ఏర్పడిందనీ, కానీ ప్రస్తుతం దేశంలో కేంద్ర ప్రభుత్వ సూచనలతో చాలా రాష్ట్రాల్లో ఎనిమిది గంటల పని దినం అమలు కావటం లేదని విమర్శించారు. ఎనిమిది గంటల పనికి బదులు పది గంటలు, 12 గంటల పని విధానాన్ని తీసుకొచ్చారన్నారు. అందుకోసం చాలా రాష్ట్రాలు చట్టాలు చేశాయనీ, చట్టాల రూపంలోనే ఈ మార్పులు తీసుకొచ్చేందుకు ప్రభుత్వాలు పని చేస్తున్నాయని విమర్శించారు. ఈ మార్పులు, చట్టాలకు వ్యతిరేకంగా కార్మికులతో కలిసి పోరాటాలను బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. దేశ ప్రజల సంపద లూటీ అవుతున్నదని, ఆ లూటీకి వ్యతిరేకంగా ఆందోళనలు ఉధృతం చేయాలని అన్నారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా కార్మికులు, రైతుల ఆందోళనలు జరుగుతున్నాయనీ, వీటిని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ పోరాటాల్లో యువత, విద్యార్థులు, మహిళలు భాగస్వామ్యం కావాలన్నారు. ఈ పోరాటాలకు మద్దతుగా సీపీఐ(ఎం) పున్నసంకల్పించిందని అంటూ "ప్రపంచ కార్మికులారా ఏకంకండి. విప్లవం వర్ధిల్లాలి" అంటూ నినదించారు. అంతర్జాతీయ పాటతో ఈ కార్యక్రమం ముగిసింది. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు ప్రకాశ్ కరత్, సుభాషిణి అలీ, సీఐటీయూ అధ్యక్షురాలు కె.హేమలత, ఐద్వా ప్రధాన కార్యదర్శి మరియం ధావలే, ఏఐకేఎస్ ప్రధాన కార్యదర్శి విజూ కృష్ణన్, సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు మురళీధరన్, అరుణ్ కుమార్, విక్రమ్ సింగ్, అవదేశ్ కుమార్, ఏఐకేఎస్ ఉపాధ్యక్షులు, మాజీ పొలిట్ బ్యూరో సభ్యులు హన్నన్ మొల్లా తదితరులు పాల్గొన్నారు.

వచ్చే ఐదేండ్లలో జాబ్ మార్కెట్‌లో పెరగనున్న కోతలు

(మొదటిపేజీ తరువాయి)

అవలంబిస్తున్నందున, ప్రపంచ జాబ్ మార్కెట్ రాబోయే ఐదేళ్లలో గణనీయమైన అంతరాయాలను ఎదుర్కొంటుందని పేర్కొంది.

ఈ కాలంలో, లేబర్ మార్కెట్ అస్థిరతకు అనేక అంశాలు దోహదం చేస్తాయి. పునరుత్పాదక ఇంధన వ్యవస్థలకు మార్పు కొత్త ఉద్యోగ అవకాశాలను సృష్టించేందుకు బలమైన చోదక శక్తిగా ఉంటుంది. అయితే మందగించిన ఆర్థిక విస్తరణ మరియు పెరిగిన ద్రవ్యోల్బణం రేట్లు ఉద్యోగ నష్టాలకు దారితీస్తాయి. వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ ప్రకారం, డేటా విశ్లేషకులు మరియు శాస్త్రవేత్తలు, మెషీన్ లెర్నింగ్ నిపుణులు మరియు సైబర్ సెక్యూరిటీ నిపుణుల ఉపాధి 2027 నాటికి సగటున 30శాతం పెరుగుతుందని అంచనా వేశారు.

కృత్రిమ మేధస్సు విస్తృత వినియోగం కొన్ని సందర్భాలలో మానవులను భర్తీ చేసే యంత్రాలు అనేక స్థానాలను ప్రమాదంలో పడేస్తుంది. వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ 2027 నాటికి 26 మిలియన్ల రికార్డ్ కీపింగ్ మరియు అడ్మినిస్ట్రేటివ్ పాత్రల్లో క్షీణత ఉంటుందని అంచనా వేసింది. డేటా ఎంట్రీ క్లర్క్‌లు మరియు కార్యనిర్వాహక కార్యదర్శులు తమ ఉద్యోగాలను కోల్పోవలసి ఉంటుందని ఈ సర్వేలో వెల్లడైంది. 2020-2025 నాటికి 47 శాతం టాస్క్‌లు ఆటోమేట్ చేయబడతాయని అంచనా వేయగా... ఇప్పుడు ఆ సంఖ్య 2027 నాటికి 42 శాతం పెరుగుతుందని అంచనా వేస్తున్నారు. వ్యవసాయ నిపుణులు, ప్రత్యేకించి వ్యవసాయ పరికరాల ఆపరేటర్లు, గ్రేడర్లు, సార్టర్లకు ఉద్యోగాలు 15-30శాతం పెరిగే అవకాశం ఉంది. ఇది అదనంగా 40 లక్షల ఉద్యోగాల కల్పనకు దారితీస్తుందని తెలిపింది. ప్రపంచ వ్యాప్తంగా 2027 నాటికి పది మంది కార్మికుల్లో ఆరుగురు శిక్షణ పొందాల్సి వుంటుందని, అయితే ప్రస్తుతం సగం మందికి మాత్రమే సరైన శిక్షణను అందించే సదుపాయాలు ఉన్నాయి. అదే సమయంలో సగటున 44శాతం వ్యక్తిగత కార్మికుల నైపుణ్యాలను పెంపొందించాల్సి ఉందని నివేదిక స్పష్టం చేసింది. జీవన వ్యయ సంక్షోభానికి ప్రతిస్పందనగా 36శాతం కంపెనీలు నైపుణ్యత కలిగిన అభ్యర్థుల కోసం వేతనాల పెంపుదల ఉండాలని యోచిస్తున్నాయని నివేదిక పేర్కొంది.

ఎన్ఈపీని పార్లమెంట్ పరిశీలనకు పంపాలి

(మొదటిపేజీ తరువాయి)

ఎన్ఈపీ గత విధానం డాక్యుమెంట్ల ప్రభావాన్ని అధ్యయనం చేయడానికి ఎప్పుడూ ప్రయత్నించలేదు"అని బిందు విమర్శించారు. రాష్ట్రం, దాని ప్రజల నిర్దిష్ట అవసరాలకు సరిపోయే ఉన్నత విద్యా నమూనాతో ఎన్ఈపీని నిరోధించడం కేరళలో చేస్తున్నామని బిందు చెప్పారు. యుజిసి మాజీ చైర్మన్, ప్రొఫెసర్ సుఖ్‌దేవ్ థోరట్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థను బలోపేతం చేసే మంచి అవకాశాన్ని దుర్వినియోగం చేస్తోందని విమర్శించారు. సమానత్వం, అందరికీ విద్యాపై నూతన విద్యా వ్యవస్థలో ఎటువంటి ప్రతిపాదనలు లేవని అన్నారు. ఢిల్లీ యూనివర్శిటీ మాజీ డీన్, ప్రొఫెసర్ అనిత రాంపాల్ మాట్లాడుతూ విద్యార్థులకు విద్యను దూరం చేసే విధానమే ఎన్ఈపి అని పేర్కొన్నారు. ఎన్‌యుఈపీఏ మాజీ వైస్ చాన్సలర్ ఎన్‌వి వర్గీశ్ మాట్లాడుతూ ఉన్నత విద్యా వ్యవస్థను మార్కెట్‌గా, విద్యను సరుకుగా ఎన్ఈపీ చూస్తోందని విమర్శించారు. కార్పొరేట్లకు అనుసంధానం చేసే వ్యవస్థను ఇప్పుడు అమలు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తుందని విమర్శించారు. సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు యూసఫ్ తరిగామి మాట్లాడుతూ దేశ ప్రజలకు మంచి భవిష్యత్తు ఇచ్చే విద్యా విధానం ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐపీఎస్ఎన్ ప్రధాన కార్యదర్శులు సత్యజిత్ రాత్, ఆశా మిశ్రా, ఏఐపీఎస్ఎన్ కోశాధికారి ఎస్ఆర్ ఆజాద్, శాస్త్రవేత్త డి. రఘునందన్, బీజీవీఎస్ ప్రధాన కార్యదర్శి కాశ్‌నాథ్ ఛటర్జీ ఐద్వా ప్రధాన కార్యదర్శి మరియం ధావలే, జేఎస్‌యూటీఏ అవినాష్ మిశ్రా, జేఎఫ్ఎంఈ చైర్ పర్సన్ నందితా నారాయన్, ఎస్ఎఫ్ఐ ప్రధాన కార్యదర్శి మయూక్ బిశ్వాస్, సహాయ కార్యదర్శులు డినిత్ డెంటా, నితీష్ నారాయణ్ మాట్లాడారు. వివిధ సాంస్కృతిక బృందాలు నృత్య ప్రదర్శన చేయగా, మరికొన్ని బృందాలు గీతాలాపన చేశాయి. నూతన విద్యా విధానంపై షార్ట్ ఫిల్మ్‌లు, డాక్యుమెంటరీలను ప్రదర్శించారు.

ఫొటోగ్రఫీ బేబీ స్టూడియోను ప్రారంభించిన ఎమ్మెల్సీ

నవతెలంగాణ - వనస్థలిపురం

బీఎన్ రెడ్డి నగర్ డివిజన్ బాలాజీ నగర్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన ఫొటోగ్రఫీ బేబీ స్టూడియోను ఎమ్మెల్సీ యగ్గం మల్లేశ్, బీఎన్ రెడ్డి నగర్ డివిజన్ జీహెచ్ఎంసీ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డిలు సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్టూడియో యజమానులు జైపాల్ రెడ్డి, సుధాకర్, నరేష్, డివిజన్ ప్రధాన కార్యదర్శి ముడుపు సందీప్ రెడ్డి, నాయకుడు పవన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



రామంతపూర్‌లో ఘనంగా మే డే వేడుకలు

నవ తెలంగాణ-ఉప్పల్

బీఆర్‌టీయూ సీనియర్ నాయకులు తిప్పని సంపత్ ఆధ్వర్యంలో రామంతపూర్‌లో సోమవారం మే డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్‌టీయూ నాయకులు మాట్లాడుతూ కార్మిక సంక్షేమమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు తీసుకొచ్చిందని తెలిపారు.



లోతట్టు ప్రాంతాలలో కార్పొరేటర్ పర్యటన



నవ తెలంగాణ- ఉప్పల్

రామంతాపూర్ లోని లోతట్టు ప్రాంతాలలో జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి సోమవారం కార్పొరేటర్ బండారు శ్రీవాణి పర్యటించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్ లోని శాంతినగర్, భరత్ నగర్లలో చిన్నపాటి వర్షానికే రోడ్లు పూర్తిగా నిండిపోయి.. ఇండ్లలోకి నీళ్లు వస్తున్నాయన్న అన్నారు. ఈ విషయాన్ని జోనల్ కమిషనర్ దష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ఎస్ఈ అశోక్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ శాంతినగర్, భరత్ నగర్ స్ట్రీట్ నెంబర్ 2, 3 లో విస్తతంగా పర్యటిం.. బస్తీ వాసులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకున్నట్లు తెలిపారు. వెంటనే పనులు చేపడుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఈఈ నాగేందర్, డీఈ నాగమణి, ఏఈ శ్వేత, శాంతినగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు రాజు, గోపాల్, సత్యనారాయణ, బీజేపీ నాయకులు పడిగం నగేష్, పర్రి శ్రీనివాస్, మహిళా నాయకురాలు వీన తదితరులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి

నవతెలంగాణ-తుర్కయాంజల్

మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తానని తుర్కయాంజల్ మున్సిపాలిటీ చైర్ పర్సన్ మల్ రెడ్డి అనురాధ రాంరెడ్డి అన్నారు. సోమవారం తుర్కయాంజల్ మున్సిపాలిటీ పరిధి కమ్మగూడ 22వ వార్డు ఇందిరమ్మ కాలనీలో రూ. 40లక్షలు, నవ భారత్ కాలనీలో రూ.15లక్షలతో నిర్మించే సీసీ రోడ్డు పనులకు కౌన్సిలర్ కోశికే ఐలయ్య, కో ఆప్షన్ సభ్యులు కాకుమాను మరియమ్మ చిన్నయ్యలతో కలిసి ఆమె ప్రారంభించారు. తర్వాత రాజ్ రంజిత్ కాలనీలో రూ.11లక్షలతో చేపట్టిన బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి కాలనీ అభివద్ధికి తనవంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. అందులో భాగంగానే నవ భారత్ కాలనీలో రెండు పార్క్ ల అభివద్ధికి రూ.35లక్షలు, ఇందిరమ్మ కాలనీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ.5లక్షలు కేటాయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కాలనీ అధ్యక్షులు హన్మంత్ గౌడ్, సంఘ సభ్యులు, నవ భారత్ కాలనీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, అసోసియేషన్ సభ్యులు, రాజ్ రంజిత్ కాలనీ అధ్యక్షులు ఆంజనేయులు, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



మన హక్కుల అమలు కోసం ఉద్యమిద్దాం

కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు జి.మనోహర్



నవతెలంగాణ - నాగోల్

ఎన్నో పోరాటాల ఫలితంగా సాధించుకున్న మన హక్కులను అమలు చేయడం కోసం ఐక్య ఉద్యమాలు చేద్దామని కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు జి.మనోహర్ పిలుపునిచ్చారు. మే డే సందర్భంగా సోమవారం నాగోలు డివిజన్ లోని స్నేహపురి కాలనీలో ఆ డివిజన్ సీఐటీయూ కమిటీ ఆధ్వర్యంలో మే డే ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. భవన నిర్మాణ కార్మిక సంఘం రంగారెడ్డి జిల్లా కోశాధికారి, నాగోల్ డివిజన్ ప్రధాన కార్యదర్శి జి.చైతన్యలు సీఐటీయూ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మనోహర్ మాట్లాడుతూ పెట్టుబడిదారులకు కొమ్ముకాస్తున్న ప్రభుత్వాలకు తగిన గుణపాఠం చెప్పాలని ప్రజా సంఘాలను కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టేందుకు అన్ని రంగాల్లో పనిచేస్తున్న కార్మికులంతా ఐక్య ఉద్యమాలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో సరూర్ నగర్ సీఐటీయూ మండల కన్వీనర్ మల్లెపాక వీరయ్య, మండల సీపీఎం కన్వీనర్ వెంకన్న, నాగోలు డివిజన్ భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు లతీఫ్, సీఐటీయూ నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

ఇది రోడ్డా.. నాలా..?

జీహెచ్ఎంసీ అధికారులు ఉన్నారా..? | ఉంటే ఇది కనబడటం లేదా..? | గుర్రుమంటున్న కాలనీవాసులు

అకాల వర్షాల కారణంగా డ్రయినేజీలు పొంగి రోడ్లు నాలాలను తలపిస్తున్నాయి. అది చూసిన కాలనీవాసులు ఇది రోడ్డా..? లేక నాలా..? అని ప్రశ్నిస్తున్నారు. అలను జీహెచ్ఎంసీ అధికారులు ఉన్నారా..? ఉంటే వారికి ఈ సమస్య కనబడటం లేదా..? అని అధికారులపై కాలనీవాసులు గుర్రుమంటున్నారు. ఫిర్యాదులు చేసినా పట్టించుకోకపోవడంతో అక్కడి ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



నవతెలంగాణ - వనస్థలిపురం :

నిన్నటి వర్షానికి గాంధీనగర్ కాలనీ రోడ్డు నెంబర్ 4, 5లో డ్రయినేజీలు పొంగి రోడ్లపై బురద నీరు నిలిచిపోయింది. ఈ విషయంపై జీహెచ్ఎంసీ అధికారులకు ఫిర్యాదు చేసినట్టు కాలనీవాసులు తెలిపారు. కానీ ఎలాంటి స్పందన లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

నాలా బురద కారణంగా రోడ్డు మీద నడవడానికి వీలు లేకుండా ఉందని వాపోతున్నారు. ఈ సమస్య కొంత కాలంగా కొనసాగుతోందని దీనిపై అధికారుల దృష్టికి తీసుకెళ్లితే నామమాత్రం పనులు చేసి పబం గడుపుకుంటున్నారని ఆరోపిస్తున్నారు. ఈ సమస్యను పరిష్కరించాలని కోరుతూ జీహెచ్ఎంసీకి కంప్లైంట్ నెంబర్ 105233180639 ద్వారా తెలియజేసినట్టు కాలనీవాసులు తెలిపారు. ఇప్పటికైనా నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ డ్రయినేజీ వ్యవస్థను మెరుగుపరచాలని కాలనీవాసులు కోరుతున్నారు.

చారిత్రాత్మక చైతన్య దినం మే డే

మాజీ కార్పొరేటర్ లక్ష్మీప్రసన్న రామ్మోహన్‌గౌడ్



నవతెలంగాణ - వనస్థలిపురం

మే డే ఒక చారిత్రాత్మక చైతన్య దినం అని మాజీ కార్పొరేటర్ లక్ష్మీప్రసన్న రామ్మోహన్‌గౌడ్ అన్నారు. ప్రపంచ కార్మికుల దినోత్సవం సందర్భంగా ఆటో యూనియన్, వనస్థలిపురం ప్రయివేటు ఎలక్ట్రిషన్ అసోసియేషన్ నాయకులు మకుటం విజయ్ శంకర్ ఆధ్వర్యంలో సోమవారం ప్రపంచ కార్మికుల దినోత్సవాన్ని బిఎన్ రెడ్డి డివిజన్ సచివాలయనగర్ కాలనీ లోని రెడ్ ట్యాంక్ వద్ద నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటం ఎలక్ట్రిషన్ కార్మికులకు సన్మానం చేసి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కె.సత్యనారాయణ, కార్మిక నాయకులు దేవయ్య, జ్ఞానేశ్వర్, బి.ఆర్.ఎస్ నాయకురాలు సరస్వతి, తిరుపతయ్య అమరనాథ్, సురేష్,సతీష్, సుధాకర్, రాజు తదితరులు పాల్గొన్నారు.



కేరాఫ్ చందన చెరువు

కరోనా కాలం తర్వాత ఎప్పుడు ఏం జరుగుతుందో.. ఎన్ని రోజులు బతుకుతామో అనే భయంతో.. ఆందోళనతో.. ప్రజలు జీవిస్తున్నారు.. దీంతో మనిషి జీవన విధానం పూర్తిగా మారిపోయింది.. దీని నుండి బయట పడేందుకు, పాత జీవన విధానం గడిపేందుకు ప్రజల కోసం ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించేందుకు జిల్లెలగూడ చందన చెరువును అందుబాటులోకి తీసుకొచ్చారు. ఈ పార్కు ఆహ్లాదం.. ఆరోగ్యం.. ఆనందానికి కేరాఫ్‌గా మారిపోయింది. అంతేకాదు ఇది మినీ ట్యాంక్ బండ్‌ను తలపిస్తుంది.

నవతెలంగాణ - మీర్ పేట్

పిల్లలు పెద్దలతో ఉదయం.. సాయంత్రం.. సందడే సందడి..

ఉదయం, సాయంత్రం పిల్లలు,పెద్దలతో చందన చెరువు సందడితో ప్రతీ రోజు జాతరను తలపిస్తోంది. చిన్న పిల్లలు ఆడుకోవడానికి పార్కు (స్లైడ్స్, మంకీ క్రైమ్, క్లైమ్బింగ్ బాక్స్, సీసా తదితర),పెద్దలకు ఓపెన్ జిమ్, ప్రశాంతమైన పచ్చటి గడ్డిలో బుద్ధుడి విగ్రహం ఎదురుగా యోగాసనాలు చేస్తూ సేద తీరుతున్నారు. చందన చెరువు చుట్టూ వాకింగ్ కూడా చేస్తున్నారు. వేసవి సెలవులు కావడంతో సాధారణ రోజుల కంటే ప్రస్తుతం ప్రతి ఒక్కరూ కుటుంబ సమేతంగా పిల్లలను తీసుకొని వచ్చి కాసేపు వ్యాయామం చేస్తూ ప్రశాంతమైన వాతావరణంలో సేద తీరుతున్నారు. దీంతో సాయంత్రం అయ్యిందంటే చాలు చిన్న చిన్న పిల్లలను తీసుకొని కొన్ని వందల సంఖ్యలో రావడంతో చందన చెరువు సందడిగా నెలకొంది.

పర్యాటక కేంద్రంగా చందన చెరువు..

మినీ ట్యాంక్ బండ్ ను తలపిస్తూ పర్యాటక కేంద్రంగా చందనచెరువు తయారయింది. సాయంత్రం అయ్యిందంటే చెరువు చుట్టూ విద్యుత్ కాంతులతో చెరువు మెరిసిపోతోంది. చిన్న పిల్లలు ఆడుకోవడాని చిల్డ్రన్స్ పార్కు, పెద్దలు శరీరాన్ని వ్యాయామం దఢత్వం చేసుకోవడానికి ఓపెన్ జిమ్, చెరువు చుట్టూ వాకింగ్ ట్రాక్, అలసిపోయిన శరీరాన్ని కుదుట పడేందుకు బుద్ధుని ఎదురుగా పచ్చని గడ్డిలో యోగాసనాలు చేస్తూ ఆహ్లాదమైన వాతావరణాన్ని ఆస్వాదిస్తూ ఆరోగ్యంగా ఉంటూ ఆనందంగా గడిపేందుకు జనాలు పోటెత్తుతున్నారు. దీంతో చందన చెరువు పర్యాటక కేంద్రాన్ని తలపిస్తుంది.



పది తరాలకు ఉపయోగపడేలా అభివద్ధి కార్యక్రమాలు..: మంత్రి సబితా ఇంద్రారెడ్డి.



మహేశ్వరం నియోజకవర్గంలో అభివద్ధి కార్యక్రమాలను ప్రజలకు పది తరాలపాటు గుర్తుండిపోయేలా అభివద్ధి చేస్తున్నాం. దీనిలో భాగంగానే జిల్లెలగూడ చందన చెరువు సుందరీకరణ. మీర్ పేట్, జిల్లెలగూడ పరిధిలో దాదాపు 2లక్షల మందికి పైగా ప్రజలు జీవిస్తున్నారు. రోజంతా కష్టపడి కొంత సమయం సేద తీరేందుకు పార్కు, ఆరోగ్యం కోసం వాకింగ్ ట్రాక్, ఓపెన్ జిమ్, పిల్లలు ఆడుకోవడానికి చిల్డ్రన్స్ పార్కు చందన చెరువు పక్కన ఏర్పాటు చేశాము. దీంట్లోనే ఫుడ్ కోర్టు సైతం ఏర్పాటు చేయాలని అనుకున్నాం. తొందరలో ఏర్పాటు చేస్తాం.

మంత్రి సబితా ఇంద్రారెడ్డి చొరవతోని అభివద్ధి.. :డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి.



నిరంతరం ప్రజల కోసమే పని చేస్తూ, ప్రజల అభివద్ధి తన అభివద్ధి అంటూ పనిచేస్తున్న సబితా ఇంద్రారెడ్డితోనే ఇన్ని అభివద్ధి పనులు జరుగుతున్నాయి. కేవలం మున్సిపల్ నిధులే కాకుండా ముఖ్యమంత్రి కేసీఆర్, మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ తో మాట్లాడి జీహెచ్ఎంసీ హెచ్ఎండీఏ, ఎల్ఆర్ఎస్, ఎస్ఎన్డిపి, నియోజకవర్గ తదితర నిధులు తీసుకొచ్చి అభివద్ధి చేస్తున్నారు. నిరంతరం ప్రజల అభివద్ధి పైనే దష్టి పెట్టాలని అధికారులను, ప్రజాప్రతినిధులను ఆదేశించటం వల్లనే ఇంత అభివద్ధి పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. ఈ క్రెడిట్ అంత మంత్రి సబితా ఇంద్రారెడ్డికే దక్కుతుంది.

పలు చోట్ల ఘనంగా మే డే వేడుకలు







నవతెలంగాణ- బడంగ్‌పేట

మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్, జల్ పల్లి మున్సిపల్ పరిధిలో సీఐటీయూ, బీఆర్ ఎస్ కార్మిక విభాగం ఆధ్వర్యంలో సోమవారం కార్మికులు మే డే సంబరాలు జరుపుకున్నారు. జల్ పల్లి మున్సిపల్ పరిధిలోని శ్రీరాం కాలనీలో మహేశ్వరం నియోజకవర్గం బీఆర్ ఎస్ కార్మిక విభాగం అధ్యక్షులు డి.దామోదర్ రెడ్డి ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పల్లవు శంకర్ నాయకులు బాల్ రాజ్,నర్సిహ్మ,శ్రీనివాస్ కార్మికులు పాల్గొన్నారు.

బాలాపూర్ మండల సీఐటీయూ కన్వీనర్ పెంటయ్య,దాసరి బాబు ఆధ్వర్యంలో బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్, జల్ పల్లి మున్సిపల్ లో మే డే సందర్భంగా జెండా ఆవిష్కరిం చారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎం.యాదయ్య, ప్రభాకర్, యాదగిరి చారి, ఎలీషా, అభిమానులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా కార్మిక సంఘం సీఐటీయూ అనుబంధ సంఘం అధ్యక్షులు శ్యామ్, ఉపాధ్యక్షులు చిన్నబాయ్ ఆధ్వర్యంలో బడంగ్ పేట్ లో కార్యాలయం వద్ద మే డే సందర్భంగా జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం కోశాధికారి రాము,నాయకులు నవీన్,చిన్న, చందు,నర్సిహ్మ,వెంకటేశ్వర్లు, సుధాకర్, శ్రీను, శివరాం, లక్ష్మణ్, దుర్గాప్రసాద్ ,సుకుమార్, ప్రభాకర్, నాగరాజు పాల్గొన్నారు.



వనస్థలిపురం

బీఎన్ రెడ్డి డివిజన్‌లోని గాయత్రీనగర్ బ్యాంక్ కాలనీలో సోమవారం మే డే సందర్భంగా కార్మికులను మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ మారుతీ దివాకర్ శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం గద్దె విజయనేత ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ ఫిలిం చాంబర్ బోర్డు మెంబర్ పి.కష్ణాది శేషు, గాయత్రీ నగర్ బ్యాంక్ కాలనీ అధ్యక్షురాలు భవాని లక్ష్మీ, మారుతి అమ్మ మధు, మనోహర్, రవి, యూత్ మెంబర్స్ శ్రీను, సంతోష్ కుమార్, శ్రీకాంత్ రెడ్డి, రాజు, రఘు, హరికష్ణ తదితరులు పాల్గొన్నారు.



ఎల్బీనగర్

మే డే సందర్భంగా ఎల్బీనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి మల్ రెడ్డి రాం రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం పారిశుద్ధ్య కార్మికులకు, ఆటో డ్రైవర్లకు, ఆర్టీసీ కార్మికులకు, చీరలు, శాలువాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో లింగాల కిషోర్, మల్లారం శ్రీను,నరసింహ యాదవ్,శ్రీపాల్ రెడ్డి,గుర్రం శీను రెడ్డి,మకడం సదాశివుడు,మతిన్ భాయ్,రమేష్ నాయక్, సురేందర్ రెడ్డి, పన్యాల జైపాల్ రెడ్డి, యాదగిరి, నారాయణ, కిరణ్,బంటి,యాదమ్మ,మాధవి,అనిత,శరత్ రెడ్డి,సౌమ్య రెడ్డి,శివ,అరుణ్,భాను పాల్గొన్నారు.

నాగోల్

న్యూ నాగోల్ లోని సీపీఐ అనుబంధ ప్రజాసంఘాల కార్యాలయ ఆవరణలో మే డే సందర్భంగా సోమవారం జెండా ఎగరవేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన బొడ్డుపల్లి కష్ణ, రాష్ట్ర ప్రజా సంఘాల సబ్ కమిటీ సభ్యులు, సీపీఐ మేడ్చల్ జిల్లా సమితి నాయకులు మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పాలన వ్యవస్థలను, అన్ని రంగాల సంస్థలను తమ చెప్పు చేతుల్లో పెట్టుకొని ప్రజలను తప్పుదోవ పట్టించడానికి చూస్తున్నాయని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో శ్యామల యాదగిరి, ఆదినారాయణ, సిహెచ్ లలిత, సురేష్, వివిధ కార్మిక సంఘాల నాయకులు, మహిళలు పాల్గొన్నారు.



చైతన్యపురి

తెలంగాణ ప్రభుత్వం కార్మికుల జీవితాల్లో వెలుగులు నింపుతుందని కార్మిక విభాగం బీఆర్ఎస్కెవీ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, రంగారెడ్డి జిల్లా మాజీ ఇంచార్జి మారోజు రామాచారి అన్నారు. ఆర్కేపురం డివిజన్ లో సోమవారం డివిజన్ కార్మిక విభాగ అధ్యక్షుడు సోమరాజు శ్రీరాములు ఆధ్వర్యంలో ఘనంగా మే డే వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సాజిద్, దుబ్బాక శేఖర్, జగిని రమేష్,యాదవ రెడ్డి, ముచింతల జగన్,వెంకటేష్ గౌడ్, పగడాల ఎల్లన్న, పబ్బు శ్రీనివాస్,దీప, రమేష్,పబ్బు శేఖర్,పాషా, పటేల్, నవీన్,అంజయ్య, బాలస్వామి, అనురాధ, బుజ్జి బాయి,యాదమ్మ, ప్రమీల,సైదా, బేగం, పుష్పమ్మ తదితరులు పాల్గొన్నారు.





ఉప్పల్

ఉప్పల్ బీరప్ప గడ్డలోని సీఐటీయూ కార్యాలయం వద్ద సీఐటీయూ నాయకులు జే.వెంకన్న ఆధ్వర్యంలో సోమవారం మేడే దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జెండాను ఆవిష్కరించి కార్మికుల ఐక్యతను చాటి చెప్పారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు వెంకటేష్, భీష్మచారి, జోసఫ్, ఉపేందర్, ఊర్మిళ,అంజయ్య,జంగయ్య,నరసింహ, సీపీఎం పార్టీ నాయకులు ఎం.వినోద తదితరులు పాల్గొన్నారు.



ఎల్బీనగర్

మే డే వారోత్సవాల ముగింపు సభ ఈ నెల 6న ఆటో నగర్ లో జరుగుతుందని సీఐటీయు నాయకులు యల్లయ్య తెలిపారు. ఎల్బీనగర్ సీఐటీయూ కమిటీ ఆధ్వర్యంలో వనస్థలిపురం ప్రాంతంలో రెడ్ ట్యాంకు లేబర్ అడ్డా సోమవారం మే డే సందర్భంగా ప్రొఫెసర్ బలవంత రెడ్డి జెండా ఎగరవేశారు. ఈ సందర్భంగా భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు రామ్మోహన్ బలవంత రెడి, రిటైర్డ్ జీజేఎం రెడి, సీఐటీయూ ఆలేటిలు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ పి. శ్రీనివాస్, నాయకులు దుర్గారావు, బి. మూర్తి, పురుషోత్తం చారి, నగేష్, ఆంజనేయులు, అంజయ్య గౌడ్, జీహెచ్ఎంసీ జవాన్ లక్ష్మయ్య, జీహెచ్ఎం సూపర్వైజర్ శేఖర్, పద్మ, కళ్యాణి, సత్యనారాయణ, లక్ష్మణ్, సుగుణ తదితరులు పాల్గొన్నారు.

నాలా పనులు పరిశీలించిన కార్పొరేటర్

నవతెలంగాణ-మల్కాజిగిరి



ఈస్ట్ ఆనంద్ భాగ్ డివిజన్ పరిధిలోనీ సత్య రాఘవేంద్ర కాలని సత్తి రెడ్డి నగర్ కాలనీ ఏరియాలలో కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్ నాలా పనులను అధికారులతో కలిసి పరిశీలించి నాలాలో పేరుకు పోయిన చెత్తను క్లినింగ్ చేయాలని అధికారులకు సూచించారు. డ్యామేజీ అయిన పైప్‌ను తొలగిం చి కొత్త పైప్ ను వేయాలని తెలిపారు. ఏఈ శ్రీకాంత్, జలమండలి మేనేజర్ వేణుగోపాల్ నాయుడు వర్క్ ఇన్‌స్పెక్టర్ రజినీకాంత్, నాయకులు బాబు, సత్యనారాయణ, సంపత్ రావు,కిషోర్, కాలని వాసులు తదితరులు పాల్గొన్నారు బీజేఆర్ నగర్ పెంటర్స్ ఆధ్వర్యంలో కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్ జెండా ఆవిష్కరణ చేశారు. కార్యక్రమంలో బాబు, ఎస్ ఆర్ ప్రసాద్, సంతోష్, అధ్యక్షుడు బాబు రావు,విగ్నేష్,మురళీధర్,భాస్కర్ పాల్గొన్నారు

కార్మికుల శ్రమే దేశ సంపద



- సీపీఐ(ఎం) నాయకులు శివ న్నారాయణ

నవతెలంగాణ-జవహర్‌నగర్

కార్మికుల శ్రమే ఈ దేశ సంపద అని సీపీఐ(ఎం) జవహర్‌నగర్‌కార్యదర్శి శివన్నారాయణ అన్నారు. జవహర్‌నగర్‌లోని కేసీఆర్ కూరగాయల మార్కెట్ వద్ద జెండా ఎగురావేసి నినాదాలు చేసారు అనంతరం శివన్నారాయణ మాట్లాడుతూ.కేంద్రంలో అధికారంలో కొనసాగుతున్న బీజేపీ తమ భావజాలలకు గురువైన అర్.యస్.యస్. దేశభక్తి ముసుగులో, నిరంతరం హిందూ జాతీయోన్మాదాన్ని, భావోద్వేగాలను రెచ్చగొడుతూ దేశంలో ఏకస్వామ్య పాలన నెలకొల్పాలని తీవ్రంగాప్రయత్నిస్తున్నదన్నారు. వాటికి వ్యతిరేకంగా సంఘటిత కార్మికోద్యమం చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. సీపీఐ(ఎం) నాయకులు కర్ని సురేందర్, సీఐటీయూ ఆటో ట్రాలీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు ఎండీ కాజామియా, సీఐటియు నాయకులు ఆంజనేయులు, వెంకటేశ్వరు, మత్తయ్య, లక్ష్మణ్, ట్రాక్టర్స్ వర్కర్స్ యూనియన్ నాయకులు రాజు, నర్సింహా, ఐద్వా నాయకురాలు హేమలత, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

కార్మికులు చిందిన నెత్తుటి సాక్షిగా మే డే ఉత్సవాలు



నవతెలంగాణ-నాచారం

చికాగో నగరంలో కార్మికులు చిందించిన నెత్తుటి సాక్షిగా పలు ప్రాంతాల్లో కార్మికుల ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలు కార్మికులు ఘనంగా నిర్వహిం చుకున్నారు. ఈ సందర్భంగా ఎర్రజెండాలను ఎగురవేసి కార్మికుల పోరాటాలు, త్యాగాలను స్మరించుకున్నారు.

మల్లాపూర్ డివిజన్ పరిధిలోని మున్సిపల్ కార్మికుల ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా తెలంగాణ సివిల్ సప్లై హమాలి యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు చిగుళ్ల శ్రీనివాస్ హమాలీ శీను హాజరై జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జి కురుమన్న, మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

మల్లాపూర్ ఎఫ్‌సీఐ హమాలి యూనియన్ అధ్యక్షులు చిగుళ్ల శ్రీనివాస్ (హమాలి శ్రీను) ఆధ్వర్యంలో నిర్వహించిన మేడే ఉత్సవాలకు ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి, కార్పొరేటర్ పన్నాల



దేవేందర్ రెడ్డి పాల్గొన్నారు.హమాలీ కార్మికులు పాల్గొన్నారు.

నాచారం భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన మేడే ఉత్సవాలలో తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ చైర్మన్ నల్ల రాధాకృష్ణ, బిఆర్ఎస్ నాయకుడు నందికొండ శ్రీనివాస్ రెడ్డి పాల్గొని జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టి యు జెఎసి కన్వీనర్ కనుకుంట్ల విజయకుమార్, నాయకులు రాగిరి మోహన్ రెడ్డి, కార్మికులు బాలరాజ్, చింత మధు పాల్గొన్నారు.

కంటోన్మెంట్ : కంటోన్మెంట్ ప్రాంతంలోని రసూల్‌పూర సీపీఐ(ఎం) కార్యాలయంలోచ సిబిన్ నగర్ కమిటీ హాల్ వద్ద పార్టీ జెండావిష్కరణ చేశారు. కామ్రేడ్ రాజన్న జెండాను ఆవిష్కరిం చారు. సీఐటీయూ ఆధ్వర్యంలో సీఐటీయూ జోన్ కన్వీనర్ ఎం సత్యనారాయణ, రసూల్‌పూర వద్ద, అర్జున్ నగర్ సెంట్రింగ్ కార్మికుల అడ్డా వద్ద, అన్న నగర్ కార్మిక అడ్డాలలో సీఐటీయూ



జెండా ఆవిష్కరణలు చేసి సిటీ నగర ర్యాలీకి బయలుదేరి వెళ్లి ర్యాలీలో పాల్గొన్నారు .ఈ సందర్భంగా సెంట్రింగ్ కార్మిక నాయ కులు వీ రాజు, జీ యాదగిరి, ఏ రాజు, కార్మికరాలు అంజమ్మ జెండా ఎగరేశారు. అలాగే సెంటర్ పాయింట్ వద్ద సీఐటీయూ జెండా ఎగరేశారు. బూపల్ చంద్రయ్య పాల్గొన్నారు. బొల్లారం వద్ద స్వామి రమేసు,రాజు పికెట్ కామ్రేడ్ పీ ప్రసాద్, వీ రాజు పలు ప్రాంతాల్లో పాల్గొన్నారు .ఈ సందర్భంగా బైకుల ద్వారా పసుల్వార్ ఆఫీస్ నుంచి ర్యాలీగా వెళ్లి జెండావిష్కరణలు చేశారు. ఆఫీస్ వద్ద జి. సత్యనారాయణ, శంకర్, బిక్షపతి, రమేష్, వెంకటేష్, చేరాల్ తదితరులు , పాల్గొన్నారు.

తెలంగాణ ఆల్ డ్రైవర్స్ ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో మారెడేపల్లి నుంచి జేబీఎస్ వరకు ర్యాలీ నిర్వహించారు.



బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఉద్యమకారుడు బొట్టు ప్రభాకర్ హాజరై జెండా ఆవిష్కరించారు . అలాగే యూని యన్ కార్యవర్గ సభ్యులు గిరబోయిన రాజు, కిరణ్బలు, పద్మారావు అంజనేయులు, వెంకటేష్, స్వామి, భూపతి, డ్రైవర్ నిజ్యాలు పాల్గొన్నారు.

నేరేడ్‌మెట్ : ఏఐటీయూసీ అల్వాల్ పట్టణ సమితి ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. అల్వాల్ మున్సిపల్ కార్యాలయం ఎదుట ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఏఐటీయూసీ కార్యవర్గ సభ్యులు కే రవిచంద్రన్ హజరై అరుణ పతాకం ఎగురవేసి మే డే శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కార్మికులచే ర్యాలీ నిర్వహించారు. తదనంతరం మున్సిపల్ ఆఫీస్ ఎదురుగా నిర్వహించిన బహిరంగ సభనుద్దేశించి ఆయన మాట్లా డారు. ప్రపంచ వ్యాప్తంగా శరవేగంతో మారుతున్న రాజకీయ ఆర్థిక పరిస్థితుల్లో కార్మిక వర్గం ఐక్యంగా పోరాడి సాధించుకున్న హక్కులను కాపాడుకోవడం కోసం, నూతన సమాజ ఆవిర్భావం కోసం పట్టుదలతో ఉద్యమా లు కొనసాగించాలన్నారు. కనీస వేతనం రూ 26,000 నిర్ణయించాలని, కనీస పెన్షన్ రూ 6000



నిర్ణయించి అమలు చేయాలన్నారు. మల్కాజిగిరి నియోజకవర్గ పరిధిలోని వివిధ మున్సిపాల్టీలలో, జీహెచ్ఎంసీలో పనిచేసే కార్మి కులకు అండగా ఉండి వారికి రావలసిన హక్కుల కోసం అనేక పోరాటాలు చేసి రూ 17000 కార్మికులకు ఇప్పించడం జరిగిం దన్నారు. ఏఐటీయూసీ జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రెటరీ జి మహేందర్, శేఖర్, సుధాకర్, కష్ణ, వెంకటేష్ బాలరాజ్ తిరుపతి శ్రీనివాస్ ,భాస్కర్, శ్రీనివాస్ రావు, కార్మికులు పాల్గొన్నారు.



కాప్రా : మీర్‌పేట్ హెచ్‌బీ కాలనీ డివిజన్ పరిధిలో బీఆర్ఎస్ కార్మిక విభాగం, భవన నిర్మాణ కార్మిక సంఘం, పెయింటర్ సంఘం, కార్మిక సేవా సంఘం ఆధ్వర్యంలో తాపీ కార్మికులతో పారిశుధ్య కార్మికులతో కలిసి స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి జెండా ఎగురవేశారు. నాయకులు, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఈసీఐఎల్ కమలానగర్ ఆఫీసు నందు జెండా పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే రవి జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జె చంద్రశేఖర్, జిల్లా కమిటీ సభ్యులు, జీ శ్రీనివాసులు, పీ వెంకట్ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



మల్కాజిగిరి : మే డే స్ఫూర్తితో కార్మికులు ఐక్య పోరాటాలు నిర్వహించాలని సీఐటీయూ మండల కార్యదర్శి బంగారు నర్సింగరావు అన్నారు. సోమవారం మల్కాజిగిరి మండలంలో 19 సెంటర్‌లో సీఐటీయూ జెండావిష్కరణలు చేశారు. ఈస్ట్ ఆనంద్ బాగ్, సంతోషిమాత అడ్డా, మల్కాజిగిరి చౌరస్తా, మల్కాజిగిరి బీసీ డబ్ల్యూ అడ్డా , ఐఎన్ నగర్, జీహెచ్ఎంసీ మున్సిపల్ ఆఫీస్ ,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవనం మూడు గుళ్ళు, డైట్ సెంటర్ , నేరేడ్మెట్ చౌరస్తా ,అంతయ్య కాలనీ, ఆఫీసర్స్ కాలనీ , అమ్ముగూడ చంద్ర బాబు కాలనీ, ఆర్టీసీ కాలనీ, పిఎస్ఆర్ కాలనీ, బీజేఆర్ పెయింటర్స్ యూనియన్, సీఐటీయూ కార్యాలయం వద్ద జెండాలు ఆవిష్కరిం చారు. సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఎం . కపాసాగర్, సీఐటీ యూ నాయకులు కొండల్, మంగ హిమాంపాషా, యాదగిరి, చంద్రశేఖర్, నాగరాజు, వెంకన్న, కృష్ణ, రాజేష్, నాగమణి,సుమిత్ర ,రామచందర్ ,శ్రీనివాస్, బాబురావు, ఉపేందర్, అశోక్ కార్మికులు పాల్గొన్నారు.



నాలలో పడి మృతి చెందిన బాలిక కుటుంబానికి రూ. 5 లక్షలు అందజేసిన మంత్రి



నవతెలంగాణ-బేగంపేట్

చిన్నారి మౌనిక మతి ఘటన చాలా బాధాకరమని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. గత నెల 29వ తేదీన సనత్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని కళాసిగూడ నాలాలో పడి మరణించిన చిన్నారి మౌనిక కుటుంబానికి సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు ప్రభుత్వం మంజూరు చేసిన రూ. 5 లక్షల ఆర్థిక సహాయం చెక్కును మంత్రి సోమవారం బాధిత కుటుంబ సభ్యులకు వారి నివాసంలో అందజేశారు. తమ బిడ్డను తలుచు కుంటూ రోధిస్తున్న మౌనిక తల్లిదండ్రులు శ్రీనివాస్, రేణు కలను మంత్రి ఓదార్చారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లా డుతూ అభంశుభం తెలియని చిన్నారి మతి ప్రతి ఒక్కరినీ ఎంతో కలచి వేసిందని చెప్పారు. ఎంత చేసినా చిన్నారి లేని లోటును తీర్చలేనిదని పేర్కొన్నారు. నిరుపేదరికంలో ఉన్న మౌనిక కుటుంబం అవసరాలను తెలుసుకొని వారి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉండి ఆదుకుం టామని భరోసా ఇచ్చారు. మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ ప్రత్యేక చొరవతో నగరంలో కోట్లాది రూపాయల వ్యయంతో అనేక అభివృద్ధి పనులు చేపట్టి ప్రజల సమస్యలను పరిష్కరిస్తున్నట్లు చెప్పారు. ఎన్నో సంవత్సరాల నుండి ఉన్న వరదముంపు సమస్య శాశ్వత పరిష్కారం కోసం సమగ్ర నాలా అభివృద్ధి కార్యక్రమం చేపట్టి నాలాలను పూర్తిస్థా యిలో అభివద్ధి చేస్తున్నట్లు వివరించారు. ప్రభుత్వం చేపట్టిన చర్యల ఫలితంగా నే పలు కాలనీలు, బస్తీలలో ప్రజలు ఎదు ర్కొంటున్న వరద సమస్యను పరిష్కరిం చినట్టు వివరిం చారు. డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత రెడ్డి, మాజీ కార్పొరేటర్ అత్తిలి అరుణ గౌడ్, జోనల్ కమిష నర్ శ్రీనివాస్ రెడ్డి, ఈఈ సుదర్శన్, స్థానిక నాయకులు ఆంజనేయులు, విజయ్, భాస్కర్, జగత్ రావు తదితరులు ఉన్నారు.

ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి ప్రజావాణి కార్యక్రమం

- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహారెడ్డి



నవతెలంగాణ-మేడ్చల్ కలెక్టరేట్

ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి ప్రజావాణిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహారెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో భాగంగా జిల్లాలో వివిధ సమస్యల పై పిర్యాదులను సమర్పించడానికి వచ్చిన ప్రజల నుంచి జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహారెడ్డి , జిల్లా రెవెన్యూ అధికారి లింగ్యా నాయక్ తో కలిసి 32 దరఖాస్తులను స్వీకరించారు ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వివిధ సమస్యలపై ప్రజలు అందించిన దరఖాస్తులను నిబంధనల మేరకు పరిష్కరించాలని, ఏ ఒక్క దరఖాస్తు కూడా పెండింగ్ లో పెట్టకూడదన్నారు. దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు వెంటనే పరిష్కారించాల్సిందిగా ఆదేశించారు. కార్యక్రమంలో సంబంధిత శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

విద్య కార్పొరేటీకరణకు వ్యతిరేకంగా పోరాడుతాం : ఎస్ఎఫ్ఐ



నవతెలంగాణ-సిటీబ్యూరో

కార్మిక వ్యతిరేక విధానాలపై, విద్య ప్రయివేటీకరణ, కార్పొరేటికరణకు వ్యతిరేకంగా పోరాడుతామని భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) తెలిపింది. మేడే సందర్భంగా మేడ్చల్-మల్కాజిగిరి ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సోమవారం కార్మిక వర్గానికి మద్దతుగా ర్యాలీ నిర్వహించింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాథోడ్ సంతోష్ మాట్లాడుతూ కార్మిక వ్యతిరేక విధానాలపై కార్మిక వర్గం నిర్వహించే పోరాటంలో ఎస్ఎఫ్ఐ భాగస్వామ్యం ఉంటుందని తెలిపారు. ప్రతి కార్మికునికి కనీస వేతనం కల్పించేంతవరకు పోరాడుతామని తెలియజేశారు. నిత్యావసర ధరలు విపరీతంగా పెంచి ప్రజల నడ్డి విరుస్తున్న బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా రానున్న రోజుల్లో పోరాటం చేయా లని కోరారు. పేద, బడుగు, బలహీన విద్యార్థులకు ఉచిత విద్య అందే వరకు తమ పోరాటం కొనసాగుతుందన్నారు. ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయకార్యదర్శి వం శి, జిల్లా కమిటీ సభ్యు లు అరుణ్, ప్రవీణ్, నాయకులు జీవన్, గిరి, గాయత్రి, శివ, శ్రావణి విద్యార్థులు పాల్గొ న్నారు.

ఘనంగా మేడే వేడుకలు



నవతెలంగాణ-కాప్రా

చర్లపల్లి పారిశ్రామిక ప్రాంతంలో 17వ మే డే దినోత్సవ సంబరాలను అత్యంత ఘనంగా ఘనంగా నిర్వహించారు. సూరానా చౌరస్తా వద్ద ఉన్న సీఐటీయూ చర్లపల్లి ఇండస్ట్రియల్ జెండాను ఇండస్ట్రియల్ మున్సిపల్ స్లీపింగ్ కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి డి మరియమ్మ ఎగరేశారు. ముఖ్య అతిథులుగా పాల్గొన్న చర్లపల్లి ఇండస్ట్రియల్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు బీవి సత్యనారాయణ, జి. శ్రీనివాసులు మాట్లాడుతూ సీఐటీయూ అనుబంధ యూనియన్స్ ఏపీరాక్ ఎంప్లాయిస్ యూనియన్, గండూరి ఫుడ్స్ ఎంప్లాయిస్ యూనియన్ ,గోదావరి పాలిమర్స్ ఎంప్లాయిస్ యూనియన్, శివప్రక్రేన్ ఎంప్లాయిస్ యూనియన్, ఆశీస్ క్రేన్సు ఎంప్లాయిస్ యూనియన్ ,ఎస్‌పీఎం పవర్ అండ్ టెలికాం ఎంప్లాయిస్ యూనియన్, 3డీ ఫోమ్ కట్ ఎంప్లాయిస్ యూనియన్, హై క్యూట్ ఎంప్లాయిస్ యూనియన్, థాయ్సన్ కప ఎంప్లాయిస్ యూనియన్, తదితర యూనియన్‌ల ఆధ్వర్యంలో జెండాలను ఎగరేశారు.కార్మిక నాయకులు ఎంసీ. వీరయ్య, మణికంఠ, జే వెంకటేష్, ఎండీ రసూల్, టీ. నరసింహ, డీ ప్రభాకర్, బీ ఆదామ్, ఎస్ సంతోష్ ,మునిస్వామి రాజు, సోమాచారి తదితరులు పాల్గొన్నారు

ఏఐసీటీయూ జిల్లా కార్యాలయంలో మేడే వేడుకలు



నవతెలంగాణ-మేడ్చల్ కలెక్టరేట్

కార్మికుల త్యాగఫలితమే మేడే వేడుకలు అని ఎంసీపీఐయూ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ గాధగోని రవి అన్నారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నాగారం మున్సిపాల్టీ ఏఐసీటీయూ జిల్లా కార్యాలయంలో మేడే వేడుకల్లో వారు ముఖ్య అతిథిగా పాల్గొని ఎర్ర జెండాను ఊపి బైక్ ర్యాలీని ప్రారం భించారు. ఏఐసీటీయూ జిల్లా కార్యాలయం నుంచి దమ్మాయిగూడ మీదుగా నాగారం, రాంపల్లి చౌరస్తా వరకు బైకు ర్యాలీగా వెళ్లారు. అనంతరం రాంపల్లి చౌరస్తా వద్ద జెండా ఆవిష్కరించారు. గాదగోని రవి. ఏఐసీటీయూ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర రాజేష్ మాట్లాడుతూ కేంద్రం ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా నియంతత్వ పోకడలను గమనిస్తే మళ్ళీ మేడే ఆవిర్భావానికి పూర్వం ఉన్న పరిస్థితులు పునరావృతం అనిపిస్తుంది అన్నారు ఏఐసీటీయూ జిల్లా అధ్యక్షులు ఈ బాలయ్య, కార్యదర్శి ఎన్ నాగరాజ్, ఐక్య బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు వి వెంకటేశ్వర్లు, కార్యదర్శి ఈ యాదగిరి, ఉపాధ్యక్షులు ఆర్ రామచందర్, టి కష్ణ ,పి రాజు, రాజు యాదవ్, ఏ వరదరాజ్, ఫాల్ సీలింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు విష్ణు తదితరులు పాల్గొన్నారు.

ఎం.ఎల్.ప్రసన్న కుమార్ మృతి తీరని లోటు

- జలమండలి ఎండీ దానకిశోర్
- కన్నీటి పర్యంతమైన ఉద్యోగులు



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఎం.ఎల్.ప్రసన్న కుమార్ మృతి తీరనిలోటని జలమండలి ఎండీ దానకిశోర్ అన్నారు. జలమండలిలో చీఫ్ జనరల్ మేనేజర్ (సీజీఎం)గా సేవలందించిన ఎం.ఎల్.ప్రసన్న కుమార్ ఆదివారం గుండె పోటుతో ఆకస్మికంగా మతి చెందారు. ఆయన సంస్మరణ సభను ఖైరతాబాద్‌లోని ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎండీ దానకిశోర్ తోపాటు డైరెక్టర్లు, సీజీఎంలు, జీఎంలు, డీజీఎంలు, ఇతర ఉద్యోగులు పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎండీ మాట్లాడుతూ బోర్డులో మేనేజర్‌గా తన ఉద్యోగ జీవితాన్ని ప్రారంభించిన ఆయన సీజీఎం స్థాయికి ఎదిగారన్నారు. వివిధ విభాగాల్లో పనిచేస్తూ 35 ఏండ్ల పాటు సుదీర్ఘ సేవలందించారని పేర్కొన్నారు. అతనిది మంచి వ్యక్తిత్వమని కొనియాడారు. నగరంలో ఎస్టీపీలు 93 శాతం సమర్థంగా పనిచేయడంలో ఆయన ముఖ్య పాత్ర పోషించారన్నారు. అత్యవసర సేవల్లో పనిచేసే వారికి ఒత్తిడి సహజంగానే ఉంటుందని, కానీ అటు ఉద్యోగంతో పాటు ఇటు కుటుంబాన్ని రెండింటినీ సమన్వయం చేసుకుకోవాలని సూచించారు. బోర్డులో ఆయన లోటు తీర్చలేనిదని పేర్కొన్నారు. మిగతా డైరెక్టర్లు, సీజీఎంలు, జీఎంలు, ఉద్యోగులు ఆయనతో ఉన్న అనుబంధాలను గుర్తు చేసుకుంటూ కన్నీటి పర్యంతమయ్యారు.

జలమండలి మేనేజర్‌గా...

సీజీఎం ప్రసన్న కుమార్ 1963లో జన్మించారు. ఆయనకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. 1989లో స్ట్రక్చరల్ ఇంజినీరింగ్‌లో ఎంటెక్ పూర్తి చేసి అదే సంవత్సరంలో జలమండలి మేనేజర్‌గా చేరారు. ఆయన జలమండలి చేపట్టిన ప్రాజెక్టులు సింగూరు, కష్ణా, గోదావరి తాగునీటి పథకాల రూపకల్పన, తాగునీటి శుద్ధి కేంద్రాల నిర్మాణంలో ప్రసన్నకుమార్ ముఖ్య పాత్ర పోషించారు. తెలంగాణ ప్రభుత్వం 2005లో ప్రతిష్ఠాత్మక మిషన్ భగీరథ పథకంలో ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్‌గా ఇంజినీరింగ్ ప్లాన్లను రూపొందించిన బందానికి నాయకత్వం వహించారు. హైదరాబాద్ సీవరేజి మాస్టర్ ప్లాన్‌లో ఎస్టీపీల ప్రణాళికలను రూపొందించడంతో పాటు వాటి నిర్మాణంలో సీజీఎంగా పనులు పర్యవేక్షించారు. అంతేకాకుండా యాదాద్రిలో సీవరేజి మాస్టర్ ప్లాన్ రూపకల్పనలో పాలుపంచుకున్నారు. సర్క్యులర్ ఎకానమీలో.. ఎస్టీపీల్లో వెలువడిన వ్యర్థాలను సేంద్రియ ఎరువుల్లో ఆదాయం పొందవచ్చని నిరూపించారు.

నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాటాలు చేయాలి

- సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జే చంద్రశేఖర్
- సీఐటీయూ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం



నవతెలంగాణ-నాచారం

మే డే కార్మిక వారోత్సవాల్లో భాగంగా నాచారం చౌరస్తాలో సీఐటీయూ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జే చంద్రశేఖర్ హాజరై కార్మిక వర్గ నాయకుడు పుచ్చలపల్లి సుందరయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి చలివేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఐటీయూ నిరంతరం కార్మికులు హక్కుల కోసం పోరాటంతో పాటు సేవా కార్యక్రమాల్లో కూడా ముందుండడం అభినందనీయమని అన్నారు. ప్రధాని మోడీ నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ఐక్య పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. ప్రజల పక్షాన పనిచేస్తున్న వామపక్ష నాయకులపై నిర్బంధాలను ప్రయోగిస్తూ ప్రజాస్వామ్యాన్ని కాలరాస్తున్న బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా కార్మిక వర్గం పనిచేయాలని అన్నారు. సీఐటీయూ నాచారం నాయకులు పి గణేష్, వై శేఖర్ రెడ్డి, మహంకాళి శ్రీనివాస్, అబ్దుల్లా, బి కష్ణ, శ్రీనివాస్, మాస్, పలు కంపెనీల కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

'ప్రతీ ఇంట్లో కుటుంబ సభ్యుడిగా సీఎం కేసీఆర్'



నవతెలంగాణ-కాప్రా

కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకం తీసుకొచ్చి ప్రతీ ఇంట్లో కుటుంబ సభ్యుడిగా మారాడని ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి అన్నారు. సోమవారం ఉప్పల్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మీర్‌పేట్ హెచ్ బీ కాలనీ డివిజన్‌లోని 15 మంది లబ్దిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే సుభాష్‌రెడ్డి, కార్పొరేటర్ జెర్రీపోతుల ప్రభుదాస్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ పథకం పేదింటి ఆడపడుచుల పెండ్లీలకు ఎంతో ఉపయోగపడుతోందన్నారు. ఎమ్మెల్యేకు లబ్దిదారులు ధన్యవాదాలు తెలిపారు. కార్పొరేటర్లు శాంతి జెన్ శేఖర్, పన్నాల దేవేందర్ రెడ్డి, ఉప్పల్ ఎమ్మార్వో గౌతమ్ కుమార్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గరిక సుధాకర్, లబ్దిదారులు పాల్గొన్నారు.



చర్లపల్లి డివిజన్ రోమన్ కాలనీ చర్చ్‌లో చర్చ్ ఫెస్ట్ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ పాల్గొన్నారు. అధ్యక్షులు జ్ఞాన ప్రకాష్, సెక్రెటరీ రోమన్, నాయకులు ప్రభు గౌడ్, పాస్టర్లు ఆరోగ్య స్వామి, కుమార్ దేవిడ్, విజయ్, శ్రీను,తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-కాప్రా



చర్లపల్లి పారిశ్రామిక వాడలోని హెచ్.పీ గ్యాస్ కంపెనీ, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్, భారత్ గ్యాస్, పెట్రోలియం కంపెనీ లోడింగ్ అన్ లోడింగ్ వర్కర్లతో కలిసి సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి ఎస్ బోస్ జెండాను ఆవిష్కరించారు.

నవతెలంగాణ-కాప్రా

IN THE COURT OF V JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, AT: HYDERABAD
O.S.NO. 1647 OF 2023

Between:
Allanki Saraswathi &4 others ....Plaintiffs
And
The Tahasildar
Ameerpet Mandal &Others ...Defendants

To,
ALL CONCERNED

Whereas the plaintiffs have filed the above suit for Declaration declaring that the plaintiffs are the Legal Heirs and successors of Late Sri Allanki Krishna Goud who died on 19.04.2008 against you and others and said suit stands posted to 04-05-2023 for the claims/objections. Hence if any person or persons having any claims/objections, they may appear before the above Hon'ble Court on 04-05-2023 at 10.30 am, either in person or through an Advocate, Failing which the matters will be decided basing on the documents available on record.

(BY ORDER OF HON'BLE COURT)
Council for Plaintiffs
A.VENKATESH ,
VISHAL REDDY, Advocates,
D.No: 10-5-779/18/B, Venkat Nagar, Thukarmgate,East Marredpally, Hyderabad. Cell No:-9700226120

IN THE COURT OF THE HON'BLE XXV ADDL. CHIEF JUDGE, CITY CIVIL COURT, AT: HYDERABAD
O.S. NO. 204 OF 2019

Between:
Minto P. Gupta S/o. Mohanlal Gupta .....Plaintiff
And
Omega herbs Private Limited,
A company registered under the Companies Act, 1956,
having its Registered office at Flat no.203, Amezan Towers,Omega Township, Nainital Highway, Rudrapur,Uttarkhand-263153,Rep. by its Director,
Mr. Mohak Gupta S/o. Minto P. Gupta, Office of Central Plaza, 3rd Floor, -6-3-902/A, Somajiguda, Hyd- 500082 ...Defendant No:3

NOTICE

Please take notice that the Plaintiff have filed the above Suit for Mandatory Injunction under Order VII, Rule 1 R/W Section 26 of CPC. That Defendant No.3 is hereby directed to appear either in person or by duly appointed Advocate on 21-06-2023 on the aforesaid court at 10.30 A.M., failing which the matter will be decided and heard on merits in your absence.

(BY ORDER OF THE HON'BLE COURT)
Sd/-
V. Sai Krishna
Advocates for Plaintiff
#3-18-26/A, Pragati Nagar, Ramanthapur, Hyderabad - 30.

IN THE COURT OF THE HONBLE II ADDL JUNIOR CIVIL JUDGE-CUM- IX ADDL.METRPOLITAN MAGISTRATE AT: MEDCHAL
O.S.NO. 863 OF 2022

Between:-
Benuka Janaki and others ....Plaintiffs
And
1.The Tahsilder, Quthbullapur Mandal,Medchal - Malkajgiri Dist.
2. All Concerned ...Defendants

NOTICE

Sub:- Kindly Publish the Public Notice in your Nava Telangana Telugu Daily News Paper on 02-05-2023 at Quthbullapur Zone - Reg.

Please take notice that my clients Smt.Benuka Janaki W/o. Late Veeranna 2.Benuka Pavan Kumar S/o. Late Veeranna and B.Prasuna Chandraka D/o.Late Veeranna, All R/o. H.No. 24-33/1, Ranga Reddy Nagar, Near Shakti Paint Company, Ranga Reddy Nagar, Quthbullapur Mandal, Medchal - Malkajgiri Dist, filed a suit against Defendants i.e.1.The Tahsildar, Quthbullapur Mandal, Medchal - Malkajgiri Dist and All concerned avoided to take notice, as such instead of court notice here with sending summons through this publication to said Defendants and the said case is posted for your appearance on dt: 02-05-2023 at 10.30 A.M. and make it convenient and appear personally or through your counsel, otherwise the matter will be decided on merits.

//BY ORDER OF THE COURT//
(T.SATYANARAYANA)
Advocate
Shop No.3, N.H.7, Beside Police Station, Medchal Village and Mandal, Medchal - Malkajgiri District
Cell: 9848466533

IN THE COURT OF THE HON'BLE I ADDITIONAL JUNOR CIVIL JUDGE CUM I ADDITIONAL JUDICIAL MAGISTRATE OF FIRST CLASS AT SANGAREDDY
O.S. NO. 1295 OF 2022

Between:
P. Aruna Devi ... Plaintiff
AND
Battu Narender Raju & others ... Defendants

To,
Ch.Prasad Rao S/o Abbi Shetty, Aged 65 years, occ : business R/o G2, First Floor, Sri Venkateswara Residency, Beside Rajadhani Theater Opp : Abhinav Orthopedic Hosptial, Dilsukhnagar, Hyderabad

NOTICE

Please take notice that the Plaintiffs have filed the suit vide O.S. NO. 1295 OF 2022 against you and others on the file of the Hon'ble I Additional Junior Civil Judge Cum I Additional Judicial Magistrate of First Class at Sangareddy, and the Hon'ble Court was pleased to order for substituted service on you through this news paper for your appearance on 05.06.2023 at 10:30 AM, and if you fail to appear before the Hon'ble Court on the above said date and time, the matter will be decided in your absence.

//By order of the Hon'ble Court//
P. SAMARA SIMHA REDDY
Advocate
Sangareddy

నవతెలంగాణ
హైదరాబాద్
మంగళవారం 02 ఏప్రిల్ 2023

జలమండలికి ఉత్తమ యాజమాన్య అవార్డు

నవతెలంగాణ-సిటీబ్యూరో



జలమండలికి ఉత్తమ యాజమాన్య అవార్డు వరించింది. తమ సంస్థలో పని చేస్తున్న కార్మికుల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, తీసుకుంటున్న చర్యలు, మంచి పారిశ్రామిక సంబంధాలకుగానూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తమ యాజమాన్య పురస్కారాన్ని అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా ప్రకటించింది. ఈ అవార్డును జలమండలి ఎండీ దానకిశోర్ రవీంద్ర భారతిలో రాష్ట్ర కార్మిక, ఉపాధి శాఖ మంత్రి మల్లారెడ్డి చేతుల మీదుగా సోమవారం అందుఖ/న్నారు. ఈ సందర్భంగా మంత్రి జలమండలి సేవలను కొనియాడారు. ప్రభుత్వ విభాగాల్లో జలమండలికి మాత్రమే ఈ అవార్డు దక్కడం విశేషం. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీధర్ బాబు, సీజీఎం మహమ్మద్ అబ్దుల్ ఖాదర్ పాల్గొన్నారు.



ఎమ్మెల్సీ ఎంఎస్ ప్రభాకర్‌రావు జన్మదినం సందర్భంగా ఆయనకు పూల బొకే అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన రెడ్‌హిల్స్ మహిళా మండలి అధ్యక్షురాలు అనిత, వినోద్‌కుమార్, నందిని, హేమ శ్రీ. నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

ఉద్యోగుల క్రమబద్ధీకరణ పట్ల హర్షం

నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

ఏండ్లుగా ఎదురు చూస్తున్న వైద్య ఆరోగ్యశాఖలో పని చేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగుల జీవితాల్లో వెలుగులు నింపే జీవో 38 ద్వారా సీఎం కేసీఆర్ క్రమబద్ధీకరించడం పట్ల టీఎన్జీవోస్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ సెంట్రల్ ఫోరం పక్షాన సీఎం కేసీఆర్, వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి హరీష్‌రావుకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్టు టీఎన్జీవోస్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ సెంట్రల్ ఫోరం అధ్యక్షులు కిరణ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, అసోసియేట్ ప్రెసిడెంట్ హరినాథ్, వైస్ ప్రెసిడెంట్ ఎన్‌సీ.రాజేందర్, కోశాధికారి విష్ణుమూర్తి, ఎంయూ. నరసింహారెడ్డి.

అమరుల త్యాగ ఫలితమే మే డే

- సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు బాస్కర్
- నారాయణగూడ-ముషీరాబాద్ చౌరస్తా వరకు ర్యాలీ
- ఆటాపాటా, డప్పు వ్యాయిద్యాలు, మహానాయకుల ఫోటోలతో పదర్శన
- పూలతో స్వాగతం, నినాదాల హెూరు..





నవతెలంగాణ-సిటీబ్యూరో

అమరుల త్యాగఫలితమే మే డే అని సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు బాస్కర్ అన్నారు. మే డే సందర్భంగా సీఐటీయూ గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం నారాయణగూడ వైఎంసీఏ చౌరస్తా నుంచి ఆర్టీసీ క్రాస్ రోడ్డు, ముషీరాబాద్ చౌరస్తా వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు. కళారూపాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, డప్పువాయిద్యాలు, ఆటాపాటాలతో హెూరెత్తించారు. చికాగో అమవీరుల స్తూపం, మార్క్స్, లెనిన్, ఎంగిల్స్, స్టాలిన్, చేగువేరా, భగత్‌సింగ్, పుచ్చలపల్లి సుందరయ్య, మల్లు స్వరాజ్యం వంటి మహా నాయకుల ఫ్లెక్సీలతోపాటు విచిత్ర వేషాలతో ఉత్సాహంగా భారీ ఊరేగింపు నిర్వహించారు. ర్యాలీ కొనసాగుతున్న సమయంలో ఫ్లైఓవర్లు, మెట్రో స్టేషన్లపై నుంచి పూలు చల్లుతూ ఘనంగా స్వాగతం పలికారు. ప్రపంచ కార్మికుల ఐఖ్యత వర్థిల్లాలి, కార్మికులంతా ఏకం కావాలంటూ నినాదాలతో రహదారులు దద్దరిల్లాయి. ముఖ్య అతిగా పాలడుగు భాస్కర్ మాట్లాడుతూ కొందరు మేడే అంటే సెలవుదినంగాను మరికొందరు అన్ని పండుగల మాదిరిగా భావిస్తున్నారన్నారు. మేడే అంటే పోరాటం, ఐక్యతకు సంకేతం అన్నారు. కార్మికుల రక్తంతో తడిసిందే ఎర్రజెండా అన్నారు. పెట్టుబడిదారి వర్గం పైన కార్మికులు కన్నెర్ర చేసిన రోజు మే డే అన్నారు. 8 గంటల పనిదినంతోపాటు మరికొన్ని కార్మికుల హక్కులను పోరాడి సాధించుకున్న రోజు అని తెలిపారు. దేశంలో ఇప్పుడున్న బీజేపీ ప్రభుత్వం కార్మికుల 8 గంటల పని దినాన్ని 12 గంటలకు పొడిగించాలని కుట్రలు చేస్తున్నదనీ, మేడే స్ఫూర్తితో ఆ కుట్రలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. కులాలు, మతాలు ప్రాంతాల పేరుతో కార్మిక వర్గాన్ని చీల్చాలని బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్ ప్రయత్నం చేస్తున్నాయన్నారు. మేడే స్థానంలో విశ్వకర్మ జయంతిని ప్రవేశ పెట్టాలని బీజేపీ కుట్రలు చేస్తున్నదన్నారు. బీ.ఎం.ఎస్ కూడా ఈరోజు మే డే నిర్వహించడం లేదన్నారు. కార్మికులంగా ఐక్యంగా పోరాడి బీజేపీ అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు.

ఆర్‌ఎస్‌ఎస్ విధానాలను అమలు చేస్తున్న బీజేపీ : సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జే.వెంకటేశ్

పెరుగుతున్న ధరలు కార్మిక వర్గంపై పడుతున్న భారాలకు వ్యతిరేకంగా మే డే పోరాట స్ఫూర్తితో పోరాటాలు ఉధృతం చేయాలని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జె.వెంకటేశ్ అన్నారు. మోడీ అధికారంలోకి వచ్చి తొమ్మిదేండ్ల కాలంలో కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలనే అవలంభిస్తున్నారన్నారు. మతం, కులం పేరుతో బీజేపీ ప్రజలను విడగొడుతుందన్నారు. పేదలకు ఇండ్లు, నిరుద్యోగులకు ఉద్యోగాలతోపాటు పేదల అకౌంట్లో రూ.15లక్షలు వేస్తామని హామీనిచ్చిన మోడీ అధికారంలోకి వచ్చారని గుర్తు చేశారు. తమిళనాడు, కర్నాటక తదితర రాష్ట్రాల్లో 8గంటల పని దినాన్ని 12గంటలకు పొడిగిస్తూ ఆ ప్రభుత్వాలు ఆమోదించడం దారుణమన్నారు. ఇప్పటికే 139 దేశాల్లో సంఘాలు పెట్టుకోకుండా నిర్ణయించారని తెలిపారు. కులం, మతం, మహిళలను అడ్డుపెట్టుకుని బీజేపీ మరోసారి అధికారంలోకి రావాలని ప్రయత్నిసోందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను గద్దెదించేందుకు కార్మికలోకం ఏకమై పోరాటాలను మరింత ఉధృతం చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం తన ప్రయివేటీకరణ విధానాలను మానుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర కార్యదర్శి పద్మశ్రీ మాట్లాడుతూ శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా వేలాది గొంతుకలు ఒక్కటై తమ హక్కుల కోసం కార్మికులు రక్తం చిందించి, వీరోచితంగా పోరాడి సాధించిన రోజే మేడే అన్నారు. కార్మికులు చిందించిన రక్తంలో తెల్ల అంగీలను ముంచి ఎగిరేసారని గుర్తు చేశారు. ఇప్పటికీ ఎంతో మందికి మే డే అంటే తెలియదన్నారు. ప్రభుత్వ, ప్రయివేటుతోపాటు అన్ని రంగాల్లో నేటికీ 10గంటలపాటు కార్మికులు పని చేస్తున్నారని తెలిపారు. కార్మికుల హక్కులపై దాడులు జరుగుతున్నాయనీ, వాటిని పోరాడి సాంధించుకోవాల్సిన అవసరముందన్నారు. సీఐటీయూ గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ కమిటీ కార్యదర్శి ఎం.వెంకటేష్ మాట్లాడుతూ మేడే అంతర్జాతీయ కార్మికవర్గ ఐక్యతకు సంకేతమన్నారు. కార్మికవర్గ చైతన్యానికి ప్రతి రూపమన్నారు. ఆ నాడు పోరాడి సాధించుకున్న పనిదినాలతోపాటు హక్కులను నేడు పాలకులు తీసివేసే ప్రయత్నం చేస్తున్నారన్నారు. మేడే స్ఫూర్తితో ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న పాలకులను ఎదుర్కోవటానికి మరింత పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నగర అధ్యక్ష, కార్యదర్శులు జె.కుమార్ స్వామి, ఎం.వెంకటేష్, నగర ఆఫీస్ బేరర్స్ ఆర్.వాణి, కె.అజయ్ బాబు, వి.కామేష్ బాబు, సి.మల్లేష్, జి.రాములు, డీఎల్ మోహన్, ఎం.సత్యనారాయణ, శ్యామలీల, పి.శ్రీనివాస్, జె.స్వామి పాల్గొన్నారు.

డిగ్రీ స్థాయిలోనే పరిశోధనా సంస్కృతిని పెంచాలి

- కళాశాల విద్యాశాఖ కమిషనర్ నవీన్ మిట్టల్



నవతెలంగాణ-ధూల్‌పేట్

చదువంటే కేవలం పాఠ్య పుస్తకాలకు, మార్కులకు పరిమితం చేయకూడదనీ, డిగ్రీ స్థాయిలోనే విద్యార్థుల్లో పరిశోధనా సంస్కృతిని పెంచాలనే ఉద్దేశంతోనే జిజ్ఞాస-స్టూడెంట్ స్టడీ ప్రాజెక్టుల పోటీలు నిర్వహిస్తున్నామని కళాశాల విద్యాశాఖ కమిషనర్ నవీన్ మిట్టల్ అన్నారు. తెలంగాణ కళాశాల విద్యాశాఖ ఆరేండ్లుగా ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జిజ్ఞాస-విద్యార్థి స్టడీ ప్రాజెక్టుల రాష్ట్ర స్థాయి ప్రదర్శనల ప్రారంభ వేడుక సిటీ కళాశాల అజామ్ హాల్‌లో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిగ్రీ స్థాయి నుంచే విద్యార్థుల్లో పరిశీలన, అవగాహన, విశ్లేషణను పెంపొందిస్తే, విశ్వవిద్యాలయాల్లో పరిశోధనా ప్రమాణాలు మెరుగవుతాయని చెప్పారు. సరైన తర్ఫీదు అందించి, పర్యవేక్షణ చేస్తే వారి నుంచి వినూత్న ఆవిష్కరణలను ఆశించవచ్చు అని తెలిపారు. తాము చదువుకున్న అంశాలను సామాజిక కోణంలో విశ్లేషించి అందుకు అవసరమైన పరిశోధనా దృక్పథాన్ని అలవరచుకుంటే విద్యార్థుల్లో అవగాహనా స్థాయి పెరుగుతుందని చెప్పారు. ప్రతి ఏడాదీ ప్రాజెక్టుల సంఖ్య పెరుగుతూ వస్తుందనీ, ఈ ఏడాదీ కళాశాల స్థాయిలో 2400కు పైగా ప్రాజెక్టులపై 12000 మంది విద్యార్థులు కృషి చేశారనీ, అందులో నుంచి 1129 ప్రాజెక్టులు రాష్ట్రస్థాయి పోటీకి ఎంపికయ్యాయని సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగాళీ విద్యార్థులను, వారి పర్యవేక్షకులను అభినందించారు. కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి.బాల భాస్కర్ అధ్యక్షత వహించిన ఈ సభలో సంయుక్త సంచాలకులు ఆచార్య జి.యాదగిరి, ఆచార్య రాజేందర్ సింగ్, డాక్టర్.డి.టి.చారి, డాక్టర్.సౌందర్య జోసెఫ్, డాక్టర్ కుమార స్వామి, డాక్టర్ దినేష్ పాల్గొన్నారు. తొలిరోజు ఆంగ్లం, తెలుగు, సబ్జెక్టుల్లో 55 ప్రాజెక్టుల ప్రదర్శన, మూల్యాంకనం సిటీ కళాశాలలో సాగింది. 2, 3 తేదీల్లో సిటీ కళాశాలతో పాటు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఖైరతాబాద్, నాంపల్లి కూడా ఈ కార్యక్రమ నిర్వహణకు సహకరిస్తున్నాయి. ఆయా ప్రాజెక్టు విద్యార్థులు తమ పరిశోధనాంశానికి సంబంధించిన విశేషాలను పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించి అందరినీ ఆకట్టుకున్నారు.

కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా పోరాడాలి



నవతెలంగాణ-అడిక్‌మెట్

కనీస వేతనాల కోసం, మోడీ ప్రభుత్వ కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్‌కు వ్యతిరేకంగా పోరాడాలి అని ఐఎఫ్‌టీయూ నాయకులు మేడే సభ ద్వారా పిలుపు నిచ్చారు. సోమవారం అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా ఐఎఫ్టీయూ హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల కమిటీ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు ఎస్.ఎల్.పద్మ అధ్యక్షతన విద్యానగర్‌లోని మార్క్స్ భవన్ ఎదుట 138వ అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా సభ నిర్వహించారు. ఈ సభలోలో సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ లక్ష్మీనారాయణ, ఐఎఫ్‌టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.సూర్యం, జిల్లా ప్రధాన కార్యదర్శి వి.ప్రవీణ్, ఉపాధ్యక్షులు వి.కిరణ్, ప్రగతిశీల భవన, ఇతర నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం.హన్మేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ లక్ష్మినారాయణ మాట్లాడుతూ దేశంలోని కార్మికవర్గం తీవ్ర సమస్యలతో సతమతమవుతుందన్నారు. కనీస వేతనాల్లేక, సామాజిక భద్రత లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రభుత్వాలు కార్మికవర్గం గురించి పట్టించుకోకుండా, నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల నాయకులు లింగం గౌడ్, రవీందర్, నల్లన్న, నర్సిరెడ్డి, అఫ్జల్, శ్రీనివాస్, లక్ష్మి, జయ, తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ ఆధ్వర్యంలో మేడే వేడుకలు

నవతెలంగాణ-హిమాయత్‌నగర్



తొమ్మిదేండ్ల నుంచి కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా విఫలమయ్యాయని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఈ.టి. నరసింహ అన్నారు. ఏఐటీయూసీ, సీపీఐ సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం గోల్నాక, తిలక్‌నగర్, నల్లకుంట తదితర ప్రాంతాల్లో 'మేడే' సందర్భంగా సీపీఐ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను రద్దు చేసి ఆటో, క్యాబ్, బిల్డింగ్ వర్కర్స్, ఆశా, అంగన్ వాడీ, పలు కంపెనీల్లో పని చేసే కార్మికులకు తీవ్ర అన్యాయం చేసిందన్నారు. రాబోయే రోజుల్లో కార్మిక వ్యతిరేక ప్రభుత్వాలను ఓడించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి బి.వెంకటేశం, కార్మిక నాయకులు బి.రాజు గౌడ్, టి.రాజశేఖరరెడ్డి, బి.తిరుమలేష్ గౌడ్, రవీందర్ రెడ్డి, భూపాల్ గౌడ్, ఏల్లేష్, సత్తయ్య నర్సింగ్, భూపతి పాల్గొన్నారు.

భారీ ప్రదర్శన..



దేశవ్యాప్తంగా కార్మికులు అనేక పోరాటాలు నిర్వహించి, తమ సంక్షేమం కోసం సంపాదించిన 44 కార్మిక చట్టాలను రద్దు చేసి, శ్రామికవర్గానికి బానిసలుగా మార్చే మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేసే వరకు దేశవ్యాప్తంగా కార్మికులు ధైర్యమైన పోరాటాలను తీవ్రతరం చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు వి.ఎస్.బోస్ పిలుపునిచ్చారు. చట్టాలను క్రోడీకరించే పేరుతో కార్పొరేట్ కంపెనీలకు అనుకూలంగా కార్మికుల హక్కులను హరించడానికి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ల అమలుకు రాష్ట్రాలపై ఒత్తిడి తేవడం దుర్మార్గమన్నారు. 137వ అంతర్జాతీయ కార్మిక దినోత్సవం 'మేడే' సందర్భంగా ఏఐటీయూసీ హైదరాబాద్ జిల్లా సమితి ఆధ్వర్యంలో సోమవారం హిమాయత్‌నగర్‌లోని ఎస్.సత్యనారాయణరెడ్డి భవన్ నుంచి నారాయణగూడ వాటర్ ట్యాంక్, శ్రీ వెంకటేశ్వర కమ్యూనిటీ హాల్ వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు. ఈ ప్రదర్శనలో కార్మికులు ఎర్ర జండాలు చేతబూని రోడ్లపై కవాతు చేస్తూ, మెరుగైన పని పరిస్థితులు, కార్మిక హక్కులను విస్తరించాలని డిమాండ్ చేస్తూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. కార్యక్రమం ముందు సత్యనారాయణ రెడ్డి భవన్ వద్ద వి.ఎస్.బోస్ అరుణ పతాకాన్ని ఆవిష్కరించి, ప్రదర్శనను ప్రారంభించారు. ప్రదర్శన అనంతరం శ్రీ వెంకటేశ్వర కమ్యూనిటీ హాల్‌లో జరిగిన బహిరంగ సభలో వి.ఎస్.బోస్ మాట్లాడారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం.నరసింహ, హైదరాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి కమతం యాదగిరి, జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి బొడ్డుపల్లి కిషన్, వర్కింగ్ ప్రెసిడెంట్ పి.వెంకటయ్య, తెలంగాణ శ్రామిక మహిళా ఫోరమ్ రాష్ట్ర కన్వీనర్ పి.ప్రేమ్ పావని, సీపీఐ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి ఎస్.ఛాయాదేవి పాల్గొన్నారు.

ముషీరాబాద్‌లో ఘనంగా మే డే వేడుకలు

నవతెలంగాణ-ముషీరాబాద్



సీపీఐ ముషీరాబాద్ నియోజకవర్గం కార్యదర్శి బి.వెంకట స్వామిగౌడ్ ఆధ్వర్యంలో సోమవారం బాగ్ లింగంపల్లిలోని సుందరయ్య పార్క్, శంకర్‌మట్ వెజిటేబుల్ మార్కెట్‌లో ఘనంగా మేడే ఉత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటస్వామి గౌడ్ కార్మిక జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ క్లబ్ అధ్యక్షుడు రమేష్‌రెడ్డి, కార్యదర్శి నిరంజన్ రెడ్డి, సీపీఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి సురేందర్, నాయకులు ఉపేందర్, ఆనంద్, కుర్మయ్య సత్యం, విశాల్, పాండు, మధు, తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేట్ల సేవలో మోడీ..



నవతెలంగాణ-అడిక్‌మెట్

కార్పొరేట్ల సేవలో మోడీ అనుసరిస్తున్నది కార్మిక వ్యతిరేక విధానాలు అనీ, మోడీకి బినామీ ఆదానే అని హిడెన్‌బర్గ్ నివేదికతో స్పష్టం అయ్యిందని ఇఫ్టూ జాతీయ అధ్యక్షులు సాదినేని వెంకటేశ్వరరావు అన్నారు. అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మే డే సందర్భంగా విద్యానగర్ ఐఎఫ్‌టీయూ కార్యాలయం చంద్ర పుల్లారెడ్డి భవన్‌లో సాధినేని వెంకటేశ్వరరావు, ఐఎఫ్టియు జాతీయ నాయకులు సాధినేని వెంకటేశ్వరరావు, సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శివర్గసభ్యుల కె.గోవర్ధన్, ఐఎఫ్ టీయూ హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల అధ్యక్షులు జి.అనురాధ, ప్రముఖ న్యాయవాది ఏడీ రామ, పీడీఎస్ నగర కార్యదర్శి పి.నాగరాజు హాజరై మేడే జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మల్లేష్, నరసింహ, ఏడి.రాము ఇంద్రసేనారెడ్డి, నాగరాజు, మధుకర్, సరళ, భారతి, గణేష్, కొండల్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మే డే వేడుకలు

నవతెలంగాణ-అంబర్‌పేట

కార్మిక హక్కులను కాలరాస్తూ కార్పొరేట్ కంపెనీలకు దేశ సంపదను కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం దోచిపెడుతుందని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. సోమవారం అంబర్‌పేట మహారాణ ప్రతాప్ ఫంక్షన్ హాల్‌లో ఆటో, జీహెచ్‌ఎంసీ



కార్మికులు, ఆశా వర్కర్లతో కలిసి మేడే వేడుకలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అంబర్‌పేట కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్, నాయకులు గెలువయ్య నిరంజన్, నరేందర్, యాదగిరి, చంద్రమోహన్, మేడి ప్రసాద్, రెడ్డపాక రాము, మిర్యాల రవీందర్, రమేష్ నాయక్ పాల్గొన్నారు.

జూబ్లీహిల్స్ : జూబ్లీహిల్స్ నియోజకవర్గం, వెంగళరావు నగర్ డివిజన్‌లోని మహిళా శిశు సంక్షేమశాఖ, శిశువిహార్‌లో సీపీఐటీయూ ఆధ్వర్యంలో మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర నాయకులు కె.ఈశ్వరరావు పాల్గొని కార్మిక హక్కులపై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో యూనియన్ సెక్రెటరీ సుజాత, వర్కింగ్ ప్రెసిడెంట్ ఆర్.అశోక్, నాయకులు లక్ష్మీబాయి, రోజా, భిక్షపతి, రాజేశ్వరి, సుశీల పాల్గొన్నారు.



అంబర్‌పేట : మేడే ను పురస్కరించుకుని అంబర్‌పేట నియోజకవర్గంలోని అనేక ప్రాంతాల్లో సీపీఐ(ఎం) సీఐటీయూ నాయకులు పలు ప్రాంతాల్లో జెండా కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మహేందర్, జి రాములు, మోహన్, సుబ్బారావు, ధనరాజ్, షబానా వరలక్ష్మి, నాగమ్మ, అఖిల్, వెంకటయ్య ఏసు, పర్వతాలు, గోపి, తదితరులు పాల్గొన్నారు.

ఓయూ : బీజేపీ ప్రభుత్వం కుల మతాల పేర విభేదాలు సృష్టిస్తూ





ఇటు కార్మిక హక్కులు కలరాస్తూ, ప్రజలు కూడా అవస్థలు పడుతున్నారని ఎస్‌సీఆర్‌ఎంయూ ప్రధాన కార్యదర్శి, ఎఐఆర్ఎఫ్ ట్రెజరర్ సిహెచ్.శంకర్‌రావు అన్నారు. సోమవారం లాలాగూడ వర్క్ షాప్‌లో క్యాకేజీ వర్కుషాప్ బ్రాంచ్ లాలాగూడ ఆధ్వర్యంలో సౌత్ సెంట్రల్ రైల్వే మాజ్దూర్ యూనియన్ ఆధ్వర్యంలో మేడే సందర్భంగా జెండాను ఎగరేసిన అనంతరం ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డివిజన్ వర్క్‌షాప్ సెక్రెటరీ జి.బుచ్చిరెడ్డి, సెక్రెటరీ బాలకృష్ణరెడ్డి, చైర్మన్ నవీన్ కుమార్, ఉదయ్ భాస్కర్, ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ సెక్షన్ లీడర్స్, ఇంజినీర్స్, ముత్యాలు, రమాదేవి, శ్రీను, చంద్రయ్య రాజు, సురేందర్, కౌషల్ 3 వేల మంది పాల్గొన్నారు.



ఎస్ఎన్‌టీ వర్కుషాప్‌లో

ఎస్ఎన్‌టీ వర్కుషాప్‌లో సోమవారం సౌత్ సెంట్రల్ రైల్వే మాజ్దూర్ యూనియన్ ఆధ్వర్యంలో మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు.కార్యక్రమంలో సీహెచ్ శంకర్ రావు, డివిజనల్ సెక్రెటరీ జి.బుచ్చిరెడ్డి, అసిస్టెంట్ జనరల్ సెక్రెటరీ ఉదయ్ భాస్కర్, నరేందర్ సెటి, వర ప్రసాద్, సరోజిని రెడ్డి, కార్మికులు పాల్గొన్నారు.

విజయ డెయిరీలో..

లాలాపేట విజయ డెయిరీ ఆవరణలో బీఆర్‌టీయూ-బీ 22 ఆధ్వర్యంలో మేడే సందర్భంగా జెండాను ఎగరేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు సాల యాదగిరి, ప్రధాన కార్యదర్శి ఎం.విజయ్ కుమార్ మాట్లాడారు. కార్యక్రమంలో ప్రవీణ్, వందన, కృష్ణ,



ప్రమీల, శ్రీశైలం, క్రాంతి, మధు, తదితరులు పాల్గొన్నారు.

ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో

ఓయూ లేడీస్ హాస్టల్ ఎదుట ఐ ఎఫ్‌టీయూ అనుబంధ ప్రోగ్రెసివ్ కాంట్రాక్టు అండ్ క్యాజువల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మేడే జెండాను ఎగరేశారు. ఈ కార్యక్రమంలో ఓయూ కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు, నాయకులు పద్మ, ముత్యం, కౌసర్ బేగ్, శంకర్, శివ, జయ, భారతి, పద్మ పాల్గొన్నారు.

తార్నాకలో..

తార్నాక చౌరస్తాలో సీపీఐ జెండాను తార్నాక డివిజన్ కార్యదర్శి షేక్ లతీఫ్ అధ్యక్షతన ఎగరేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ సహాయ కార్యదర్శి ఎండీ ఉమర్ ఖాన్ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ మిరాజ్, మమ్మద్ మస్తాన్ యాదగిరి పాల్గొన్నారు.

జూబ్లీహిల్స్ : జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఎస్‌పీఆర్ హిల్స్ రెండు బొమ్మల సెంటర్ వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో జెండాను జోన్ కన్వీనర్ స్వామి ఎగరేశారు. అనంతరం లేబర్ ఇన్సూరెన్స్ కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జోన్ కన్వీనర్ ఏఆర్ నరసింహ, పి.భాగ్యరాజు, బాలయ్య, లక్ష్మయ్య, దేవదాసు, జైపాల్, లాలు, మహిళా నాయకురాలు పార్వతమ్మ ఆదిలక్ష్మి, సమాధానం, సువర్ణ, తదితరులు పాల్గొన్నారు.



బోరబండ బస్టాండ్ సెంటర్‌లో..

బోరబండ బస్ స్టాండ్ సెంటర్‌లో ఎల్.వెంకటేష్ నాయకత్వంలో మే డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ మున్సిపల్ వర్కర్లు పాల్గొన్నారు. మహిళా కార్మిక నాయకురాలు తులసి బాయి జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎల్.వెంకటేష్, తులసీబాయి, రుక్మిణి, ఆండాళ్ల, అలివేలు, మమత, కవిత, సరళ, శాంతాబాయి, రుక్కీ బాయ్, నగేష్ గంగులప్పా, సికిందర్, నవీన్, ప్రకాష్, శత్రుసింగ్ పాల్గొన్నారు.

మోతీనగర్‌లో..



మోతీనగర్ లేబర్ వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో జెండాను మహిళా కార్మిక నాయకురాలితో ఎగరేయించారు. 1000 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) జూబ్లీహిల్స్ జోన్ నాయకుడు టి.సాయి శేషగిరిరావు మాట్లాడారు.

బంజారాహిల్స్ : కార్మికులకు మేడే దినంను సెలవుగా ప్రకటించాలని కోరుతూ సోమవారం నిమ్స్ ఆస్పత్రిలో ఊర్మిళ జెండాను ఆవిష్కరించారు. నిమ్స్ ఆవరణలో సీఐటీయ ఆధ్వర్యంలో ఫ్లెక్సీ ప్రదర్శిస్తూ భారీగా సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు. ఈ కార్యమంలో యూనియన్ జనరల్ సెక్రెటరీ నరసింహ, అసిస్టెంట్ సెక్రెటరీ, డేవిడ్, బాలయ్య వెంకటేష్, పాండురంగ రెడ్డి, రాజేష్, శ్రీనివాస్, రాధిక, మాధవి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఓయూ : ప్రపంచ కార్మికుల దినోత్సవం సందర్భంగా తార్నాక డివిజన్‌లోని డిప్యూటీ క్యాంపు కార్యాలయం, ఉస్మానియా యూనివర్సిటీ శివం రోడ్, ఆర్యనగర్ వద్ద నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి జెండా ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో జింకల హరి, వరికుపల్ల శ్యామ్, జాంగిర్, సాయి, నాను నాయక్, పవన్ కళ్యాణ్, మహేష్, ఇతర యూనియన్ సభ్యులు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులుపాల్గొన్నారు.



నిరుద్యోగ భరోసా బస్సు యాత్ర పోస్టర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-ఓయూ

తెలంగాణ రాష్ట్ర యూనివర్సిటీల విద్యార్థి నిరుద్యోగ భరోసా బస్సు యాత్ర పోస్టర్‌ను తెలంగాణ జన సమితి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ప్రొ.కోదండరాం, బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు డా.ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ వేర్వేరుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రొ.కోదండరాం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర విద్యార్థి సంఘాల జేఏసీ, ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి జేఏసీ, తెలంగాణ రాష్ట్ర నిరుద్యోగ జేఏసీ చేస్తున్న ఈ పోరాటానికి తమ పూర్తి సహకారం ఉంటుందన్నారు. ఈ భరోసా బస్సు యాత్ర విజయవంతం కావాలని ఆకాంక్షించారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర విద్యార్థి సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ మిడతనపల్లి విజయ్ మాట్లాడారు. ఈ బస్సు యాత్ర ఓయూ ఆర్ట్స్ కాలేజ్ నుంచి ఈ నెల 3వ తేదీన ఉదయం 9 గంటలకు ప్రారంభం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి జేఏసీ నాయకులు రెడ్డి శ్రీనివాస్ ముదిరాజ్, ఆంజనేయ ముదిరాజ్, ఉరిబెండి వెంకట్‌యాదవ్, కాంపాటి వెంకట్‌గౌడ్, వీర రాజుయాదవ్, మోహన్‌నాయక్, వినోద్, రమేష్, జనార్థన్ ముదిరాజ్, పులిందర్, రవి, కిరణ్, నవీన్, అశోక్, మహేష్ యాదవ్, మోహన్ పాల్గొన్నారు.

రవాణాశాఖ అధికారులపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-ధూల్‌పేట్



స్క్రాప్‌గా మారిన ఆటోలను అడ్డగోలుగా అమ్ముకుంటున్న రవాణాశాఖ అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని సిటీ ఆటో, మోటార్ క్యాబ్ డ్రైవర్స్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు మహముద్ మక్కి డిమాండ్ చేశారు. సోమవారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అక్తర్ అహ్మద్, జావీద్ ఖాన్‌తో కలిసి ఆయన మాట్లాడుతూ.. స్క్రాప్‌గా మరిన ఆటోలు రోడ్డుపై తిడుతూ అక్రమంగా అమ్మకాలు చేస్తున్న అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నెల 3వ తేదీన ఖైరతాబాద్ ఆర్టీఏ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్నామన్నారు. 2008 నుంచి 2022 వరకు మొత్తం 80 వేల ఆటోలు తుక్కుగా స్క్రాప్‌గా పడి ఉన్నాయని ఆర్టీఏ రికార్డులు చెబుతున్నాయన్నారు. అయినప్పటికీ ఆ ఆటోలు సైతం రోడ్డుపై తిరుగుతున్నాయని మండిపడ్డారు. ఈస్ట్, వెస్ట్ జోన్‌ల ఆర్టీఏ అధికారులు స్క్రాప్ డీలర్లు కుమ్మక్కై ఆటోలను అక్రమంగా రూ.50వేల నుంచి రూ.70వేలకు విక్రయిస్తున్నారన్నారు. ఇప్పటి వరకు దాదాపు 7వేల ఆటోలు రోడ్డుపైకి వచ్చినట్లు సమాచారం ఉందని పేర్కొన్నారు. పేపర్లపై స్క్రాప్‌గా చూపించిన ఆటోలను స్క్రాప్ డీలర్ల ద్వారా అక్రమంగా అమ్మకాలు సాగిస్తున్నారన్నారు. ఇప్పటికే ఆధారాలతో వాటిని గురించి అధికారులకు సమాచారం అందించమన్నారు. ఇదే విషయంపై సీఎం, గవర్నర్, చీఫ్ సెక్రెటరీ, రవాణాశాఖ మంత్రి, జాయింట్ ట్రాన్స్‌పోర్టు కమిషనర్, జిల్లా కలెక్టర్‌కు ఆధారాలు సమర్పించినట్టు ఆయన గుర్తు చేశారు. తుక్కుగా పరిగణించిన ఆటోల విషయంలో ఇప్పటి వరకు రూ.వంద కోట్ల కుంభకోణం జరిగినట్టు ఆరోపణలు ఉన్నాయన్నారు. ఈ కుంబకోణం పై సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదనీ, దీంతో అధికారులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారన్నారు. ఇప్పటికైనా వెంటనే ఉన్నత అధికారులు తుక్కు ఆటోల కుంభకోణంలో ప్రమేయం ఉన్న అధికారులను సస్పెండ్ చేసి కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవాలనీ, లేదంటే ఆటో, మోటర్ క్యాబ్ డ్రైవర్లు పెద్ద సంఖ్యలో రవాణా శాఖ కార్యాలయాన్ని, ప్రగతి భవన్ ను ముట్టడి స్తామని హెచ్చరించారు.

నేడు రాజీవ్ స్వగృహ ఫ్లాట్ల కేటాయింపు

- బండ్లగూడ, పోచారంలలో మిగిలిన ఫ్లాట్లకు నేడు లాటరీ

నవతెలంగాణ-సిటీబ్యూరో

రాజీవ్ స్వగృహ కార్పొరేషన్‌కు సంబంధించిన బండ్లగూడ (నాగోల్), పోచారం(ఘట్కేసర్) లలో మిగిలిన ఫ్లాట్ల కేటాయింపులు మంగళవారం జరగనున్నాయి. ఏప్రిల్ 15 నాటికి టోకెన్ అడ్వాన్స్ కట్టిన వారి పేర్లతో పారదర్శకంగా లాటరీ పద్ధతిన ఎంపిక చేయనున్నారు. మంగళవారం ఉదయం 11 గంటల నుండి పోచారం, బండ్లగూడలలో మిగిలిపోయిన ఫ్లాట్ల కేటాయింపులు లాటరీ ప్రక్రియ ద్వారా ఎంపిక జరుగుతుంది. టోకెన్ అడ్వాన్స్ కట్టిన దరఖాస్తుదారులు లాటరీ పద్ధతిని ప్రత్యక్షంగా చూడాలని అధికారులు సూచించారు.

ఐక్యంగా పోరాడాలి : మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి



నవతెలంగాణ - కుత్బుల్లాపూర్

మేడే సందర్భంగా సోమవారం సుభాష్ నగర్ డివిజన్ పరిధిలో గల వివిధ ప్రాంతాలలో మేడే వేడుకల్లో మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి పాల్గొని కార్మికులతో కలిసి జెండాలను ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో తాను ఎల్లప్పుడూ ముందు ఉంటానన్నారు. నిత్యం రాజకీయాలలో ప్రజలతో ఉంటూ కూడా తన నియోజకవర్గ పరిధిలోని పారిశ్రామిక వాడలలో కార్మికుల కష్ట సుఖాలలో పాలుపంచుకుంటున్నాను అన్నారు. కార్మిక లోకం లేకపోతే మనిషి జీవితంలో గాని, సమాజంలో గాని, కంపెనీల మనుగడ ఉండదని అన్నారు. కార్మికుల కష్టానికి తగిన ఫలితం ఇచ్చేలా ప్రభుత్వం కూడా ఎన్నో చట్టాలను అమలు చేస్తుందని అన్నారు. కార్మిక నాయకులు కార్మికులు పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాలు చేపడితే చర్యలు తప్పవు

- మున్సిపల్ కమిషనర్ సత్యనారాయణ రావు
- అక్రమ నిర్మాణాలు కూల్చివేత



నవతెలంగాణ-దుండిగల్

కుతుబుల్లాపూర్ నియోజక వర్గం దుండిగల్ మున్సిపాలిటీ లో గత కొన్ని నెలలుగా అనుమతులు లేకుండా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అక్రమ షెడ్ల నిర్మాణాలు, బహుళ అంతస్తుల నిర్మాణాలు చేపడుతుండడంతో దుండిగల్ మునిసిపల్ కమిషనర్ కే సత్యనారాయణ రావు అక్రమ నిర్మాణాలపై కన్నెర్ర చేసి సోమవారం కూల్చివేతలు చేపట్టారు.దుండిగల్ మున్సిపల్ పరిధిలో జరుగు అక్రమ కట్టడాలపై ప్రధానంగా,గాగిల్లాపూర్ వార్డ్ యందు సర్వే నెంబర్ 217, ప్లాట్ నెంబర్లు.64,65 మున్సిపల్ అనుమతులు లేకుండా నిర్మిస్తున్నా సెల్లార్ ను ఆపి కులగొట్టటం జరిగింది. అదేవిధంగా దొమ్మార పోచంపల్లి వార్డ్ యందు సర్వే నెంబర్ 94, మున్సిపల్ అనుమతులు లేకుండా నిర్మిస్తున్న షెడ్ నిర్మాణాలను కూల్చివేశారు. బహదూర్ పల్లి సర్వేనెంబర్.110/ ఏ, ప్లాట్ నెంబర్: 8 పార్ట్,లో అనుమతులు లేకుండా నిర్మిస్తున్న సెల్లార్‌ను ఆపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ దుండిగల్ మున్సిపల్ పరిధిలో నిర్మాణాలు చేపట్టే ప్రతీ ఒక్కరు టీ ఎస్ బీ పాస్ ద్వార బిల్డింగ్ పర్మిషన్లు దరఖాస్తు చేసుకోని నిర్మించాలని లేనియడల అక్రమ నిర్మాణాలు చేపట్టితే ఎట్టి పరిస్థితుల్లో ఊపేక్షించబోమని మున్సిపల్ యాక్ట్-2019 చట్టం ప్రకారం చర్యలు తీసుకొంటామని తెలిపారు, ఈ కార్యక్రమం లో మున్సిపల్ టౌన్ ప్లానింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

డయాగ్నొస్టిక్ సెంటర్‌ను ప్రారంభించిన మేయర్



నవతెలంగాణ-దుండిగల్

నిజాంపేట్ కార్పొరేషన్ పరిధి బాచుపల్లిలో నూతనంగా ఏర్పాటు చేసిన తపాడియ డయాగ్నొస్టిక్ సెంటర్‌ను నిజాంపేట్ మేయర్ కొలన్ నీలాగోపాల్ రెడ్డి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత, కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించిన్నారు. తపాడియా డయాగ్నొస్టిక్ సెంటర్ నిర్వాహకులు అడ్డిచేర్ల శివరంజని చక్రధర్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు విజయ లక్ష్మీ సుబ్బా రావు, ఏనుగుల శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్ సాయి యాదవ్, నాయకులు సుబ్బారావు, శామీర్ పేట హనుమంత్ రావు, జయవీర్, మహిళా నాయకురాలు సబితా జలంధర్ రెడ్డి, స్థానికులు తదితరులు పాల్గొన్నారు...

కార్మిక శక్తి లేనిదే వ్యవస్థ లేదు : ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



నవతెలంగాణ - కూకట్ పల్లి

కార్మికుల దినోత్సవం సందర్భంగా కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కష్ణారావు, తన క్యాంప్ కార్యాలయంలో పారిశుధ్య కార్మికులను సత్కరించి వారికి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆనాడు కార్మికుల హక్కుల కోసం నినదించిన 'మేడే' కారల్ మార్క్స్ సిద్ధాంతాలుకు అనుగుణంగా కార్మికుల అనాటి నుండి బానిసల చేర నుండి విముక్తి చెందారన్నారు. దేశంలో స్వాతంత్ర వచ్చిన తర్వాత డాక్టర్ అంబేద్కర్ చేసిన కార్మికుల హక్కులు లేబర్ కమిషన్ ద్వార వేతనలు ఈఎస్.ఐ, మహిళలకు ఆరోగ్య సమస్యల పై మెటర్నిటీ సెలవులు, బోనస్, పింఛను పోందుతున్నారు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు, జి.హెచ్.ఎం.సి సిబ్బంది,స్వీపర్లు, పారిశుధ్య కార్మికులు,తదితరులు పాల్గొన్నారు.

కర్క నాగరాజుకు అరుదైన గౌరవం



నవతెలంగాణ - బాలానగర్

అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మేడే ను పురస్కరించు కుని తెలంగాణా ప్రభుత్వం కార్మిక శాఖ సోమవారం నిర్వహించిన మేడే వేడుకలు నగరంలోని రవీంద్ర భారతి ఆడిటోరియంలో నిర్వహించారు. తెలంగాణ ప్రభుత్వం ఇచ్చే ప్రతిష్టాత్మక 2023 శ్రమశక్తి అవార్డును కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి మరియు బిత్తిరి సత్తి చేతుల మీదుగా అవార్డును బాలానగర్ లోని హెచ్ఏఎల్ పరిశ్రమలో కార్మికుడిగా పనిచేస్తున్న కూకట్ పల్లి నియోజకవర్గం కార్మిక విభాగం అధ్యక్షుడు కర్కనాగరాజుకు అందజేశారు. అనంతరం కర్కనాగరాజు మాట్లాడుతూ కార్మిక రంగానికి చేస్తున్న సేవలను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం తనకు శ్రమశక్తి అవార్డుకు నన్ను ఎంపిక చేసినందుకు తెలంగాణా ప్రభుత్వానికి, కూకట్ పల్లి ఏమ్మెల్యే మాధవరం కష్ణారావుకు ప్రత్యేక కతజ్ఞతలు తెలియజేస్తూ కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాటం చెస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్, టూరిజం శాఖమంత్రి వి. శ్రీనివాస్ గౌడ్, కార్మిక శాఖ సెక్రటరీ రాణి కుమిదిని, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కర్క పెంటయ్య, కొండల్ రెడ్డి, శ్రావణిరెడ్డి, వెంకన్న, కర్కలోహిత్ రాజ్, కార్తీక్ రాజ్ పాల్గొన్నారు.

'ప్రజలందరికీ తాగునీటి సరఫరా అందించడమే ధ్యేయం'



నవతెలంగాణ-దుండిగల్

దుండిగల్ మునిసిపాల్టీ మల్లంపేట్ పరిధిలోని ప్రణీత్ ప్రణవ్ లీఫ్ లో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటింటికి తాగు నీటి సరఫరాను దుండిగల్ పురపాలక చైర్ పర్సన్ శంభీపూర్ క్రిష్ణవేణి క్రిష్ణ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి కాలనీలో ఎల్లవేళలా ఉంటు కాలనీ లో వివిధ మౌలిక వసతులు కల్పించడానికి కృషి చేస్తామన్నారు. ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించే దిశగా పనిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ, ప్రణీత్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ నరేందర్ రాజు, కాలనీ ప్రెసిడెంట్ రాజేందర్ రెడ్డి, మాజీ ప్రెసిడెంట్ క్రిష్ణ, కాలనీ సభ్యులు శ్రీకాంత్, మధు, అశోక్, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

దుండిగల్ మునిసిపాల్టీ దుండిగల్ గ్రామం 5వ వార్డులో బీఆర్ఎస్ నేత, కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ, కౌన్సిలర్లు పర్యటించారు. అనంతరం వార్డులో నూతనంగా ఏర్పాటు చేసిన 2 మంచినీటి బోర్లను వారు ప్రారంభించారు. కౌన్సిలర్లు ఆనంద్ కుమార్, జక్కుల క్రిష్ణ యాదవ్,అమరం గోపాల్ రెడ్డి, మహేందర్ యాదవ్, సాయి యాదవ్, పాక్స్ వైస్ చైర్మన్ నల్తూరీ క్రిష్ణ, ఎక్స్ యం.పి.టి.సి వెంకటేష్ నాయకులు జక్కుల శ్రీనివాస్ యాదవ్, బిక్షపతి గౌడ్, ఇ.శ్రీనివాస్, హన్మంత్, ఉప్పరీ క్రిష్ణ, శంకర్, కే.వీరమల్లు, ఆకుల భాస్కర్, ఆకుల భారత్, పిట్ల వెంకటేష్, ప్రకాష్, డి.వీర స్వామి, యస్.స్వామి, డి.మహేష్, సి.హెచ్ మల్లేష్, ముత్యాలు, తదితరులు పాల్గొన్నారు....



బాలానగర్ నర్సాపూర్ చౌరస్తాలో కార్మికుల భారీ ర్యాలీ



నవతెలంగాణ - బాలానగర్

కేంద్ర ప్రభుత్వం కార్మిక హక్కులను కాలరాస్తూ ప్రజల మధ్య మత విద్వేషాలు రెచ్చగొడుతోందని, కుల మతాలకు అతీతంగా కార్మిక లోకం హక్కుగా శ్రమ శక్తిని చాటే నినాదాలతో కార్మిక లోకం ఏకం కావాలని సిఐటియు సీనియర్ నాయకులు బి.ఎన్ సుదర్శన్, మండల కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్ అన్నారు. సోమవారం అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా కూకట్ పల్లి సర్కిల్ సిఐటియు బాలానగర్ మండల కమిటి ఆధ్వర్యంలో పలు కాలనీలలో జెండాను ఆవిష్కరించి మేడే ను ఘనంగా నిర్వహించారు. అనంతరం 200 మంది కార్మికులతో భారీ ర్యాలీని నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక హక్కులను కాలరాస్తూ నాలుగు లేబర్ కోడ్లను విడుదల చేస్తుందని, ఆ కోడ్లను వెంటనే రద్దు చేయాలని, లేనిఎడ ల్లో కార్మిక, కర్షక లోకం ఉద్యమిస్తుందని హెచ్చరించారు. అదేవిధంగా కార్మికులకు 8 గంటల పని విధానాన్ని రద్దు చేస్తూ 12 గంటల పని విధానాన్ని అమలు చేయడం కార్మికులను నట్టేట ముంచుతున్నారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలు ప్రభుత్వానికి గుండెకాయలు కాగా, వాటికి నష్టం వాటిల్లుతోందన్న పేరుతో అంగడిలో సరుకుల్లా అంబానీ, ఆదానీలకు కట్టబెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని, రాజ్యాంగాన్ని కి తూట్లు పొడుస్తూ దేశాన్ని అంధకారంలోకి నెట్టివేస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్మికులు సుగుణ, చైతన్య రెడ్డి, జగన్, ఆనంద్, సుల్తాన్, మోహన్, సతీష్, నవనీత, లక్ష్మి, శ్రీలత, రజియా బేగం , వంశీ రాజు, పి.శంకర్, దామోదర్ తదితర కార్మిక వర్గం పాల్గొన్నారు.

బహుజన మహిళా కలాలు' పుస్తక ఆవిష్కరణ



నవతెలంగాణ-సిటీబ్యూరో

మహిళలు సమిష్టిగా కృషి చేస్తే సాధ్యం కానిదంటూ లేదని బోయి భీమన్న కుమార్తె ప్రొ.విజయ భారతి అన్నారు. మహిళలకు చేయూతనిచ్చే సంస్థ చంటి ప్రసన్న కేంద్రం ఆధ్వర్యంలో 'బహుజన మహిళా కలాలు' పేరిట రూపొందించిన పుస్తకావిష్కరణ కార్యక్రమం సోమవారం బాగ్ లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగు శాఖ అధ్యాపకులు ఆచార్య సూర్య ధనంజయ్, విశ్రాంత ఆచార్యులు సక్కు భవ్య, సీనియర్ ముస్లిం రచయిత్రి షహనాజ్ బేగం, దేవనార్ విజువల్లీ ఛాలెంజ్ద్ స్కూల్ వ్యవస్థాపకులు జ్యోతి సాయిబాబాతోపాటు పలువురు రచయిత్రులు పాల్గొన్నారు. చంటి ప్రసన్న కేంద్రం(సిపికె) నిర్వాహకురాలు రాజీవ వాసన్ సారథ్యంలో బహుజన మహిళా కలాలు పేరిట ఆవిష్కరించిన ఈ పుస్తకంలో 75మంది బహుజన రచయిత్రుల స్వగతాలను పొందుపరిచారు. ఈ పుస్తకం చారిత్రాత్మక పుస్తకం అవుతుందని విజయ భారతి ఆకాంక్షించారు. ప్రముఖ కవయిత్రులు తెలంగాణ సాహితి బాధ్యులు నస్రీన్ ఖాన్, సలీమా, డాక్టర్ యాకమ్మ పాల్గొన్నారు.

మేడే ఉత్సవాల్లో పాల్గొన్న కార్మిక నాయకుడు ముద్దాపురం మదన్ గౌడ్



నవతెలంగాణ - కుత్బుల్లాపూర్

జీడిమెట్ల ఇండస్ట్రియల్ ఏరియాలలో జరిగిన మేడే ఉత్సవాల్లో కార్మిక నాయకుడు, శ్రమ శక్తి అవార్డు గ్రహీత ముద్దాపురం మదన్ గౌడ్ పాల్గొన్నారు. వివిధ కంపెనీలలో మేడే ఉత్సవాలలో పాల్గొని జెండా ఎగరవేయడం జరిగింది. అనంతరం జీడిమెట్లలో అతిపెద్ద పారిశ్రామిక వాడలో గల శ్రమశక్తి కూలి సంఘం దగ్గర సమావేశం ఏర్పాటు చేసి కార్యక్రమంలో కార్మికులకు జరుగుతున్న అన్యాయాలపై మాట్లాడారు. కాంట్రాక్టు విధానం వల్ల కార్మిక లోకానికి తీరని అన్యాయం జరుగుతుందని మదన్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులందరూ ఐక్యంగా ఉండి యూనియన్ స్థాపించి వారికి జరుగుతున్న అన్యాయాన్ని ఐక్యంగా ఎదుర్కోవాలని సూచించారు. అదేవిధంగా ఈఎస్ఐ, పీఎఫ్ లేకుండా కూడా కార్మికులకు అన్యాయం చేస్తున్నారన్నారు. అలాంటి యాజమాన్యులపై తాగిన చర్యలు తీసుకోవలసిందిగా అధికారులకు తెలియజేశారు. అనంతరం రవీంద్రభారతిలో జరిగిన మేడే ఉత్సవాల్లో కార్మిక మంత్రివర్యులు మల్లారెడ్డి తో పాటు కార్మిక నాయకుడు ముద్దాపురం మదన్ గౌడ్, బిత్తిరి సత్తి, అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

హైదరాబాద్ ఆర్ట్ సొసైటీ జనరల్ బాడీ ఏకగ్రీవం



నవతెలంగాణ-సిటీబ్యూరో

హైదరాబాద్ ఆర్ట్ సొసైటీ 2023 జనరల్ బాడీ ఏకగ్రీవంగా ఎన్నికైంది. గత 82 సంవత్సరాలలో, హైదరాబాద్ సొసైటీ ఎన్నికలలో మూడుసార్లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. హైదరాబాద్ ఆర్ట్ సొసైటీని 1941లో స్థాపించారు, అప్పటి నుంచి ఎన్నికలు లేకుండా ఎన్నికలు నిర్వహించడం ఇది మూడోసారి. వైస్ ప్రెసిడెంట్ అనంతయ్య మాట్లాడుతూ అధ్యక్షులు ఎంవి రమణారెడ్డి చేసిన కృషి హైదరాబాద్ ఆర్ట్ సొసైటీకి జాతీయ ఖ్యాతిని తెచ్చిపెట్టాయన్నారు. సురభి అజిత ఉపాధ్యక్షురాలు. కాంతారెడ్డి, గుర్రం మల్లేష్ సంయుక్త కార్యదర్శులుగా, నాగుల రాజేందర్ కోశాధికారిగా ఎన్నికయ్యారు. 400 మంది హైదరాబాద్ ఆర్ట్ సొసైటీ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.



కార్మిక దినోత్సవం సందర్భంగా రవీంద్ర భారతిలో జరిగిన కార్యక్రమంలో మంత్రులు మల్లారెడ్డి, శ్రీనివాస్ గౌడ్ ల చేతుల మీదుగా శ్రమ శక్తి అవార్డును రాణిగంజ్ డిపో కండక్టర్ పాకాల ప్రభాకర్ అందుకున్నారు.
నవతెలంగాణ-సిటీబ్యూరో



మే డే సందర్భంగా నిజాంపేట్ లో శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయం వద్ద భారత రాష్ట్ర సమితి కార్మిక విభాగం సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మేయర్ నీల గోపాల్ రెడ్డి హాజరై బీఆర్ఎస్ కెవి జెండాను ఆవిష్కరించి కార్మికులకు కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.కార్పొరేటర్ ఏనుగుల శ్రీనివాస్ రెడ్డి , మహిళా నాయ కురాలు సబిత జలంధర్ రెడ్డి ,సభ్యులు మేకల రమేష్, రాజేందర్, రమేష్, రాము, అంజయ్య, అంజి, రాజేందర్, రాజు, ప్రసాద్,ఇతర ముఖ్య సభ్యులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.
నవతెలంగాణ-దుండిగల్

కార్మిక పక్షాల అండ సీఐటీయూ జెండా : కీలుకానీ లక్ష్మణ్



నవతెలంగాణ:- కుత్బుల్లాపూర్

కార్మికుల పక్షాన హక్కుల సాధనకై పోరాడే అండ సిఐటియు జెండా అని కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి కీలుకానీ లక్ష్మణ్ తెలిపారు. కార్మిక దినోత్సవం సందర్భంగా ఆయన నవ తెలంగాణతో మాట్లాడుతూ శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా వేలాది గొంతుకలు ఒక్కటై తమ హక్కుల కొరకు రక్తం చిందించి వీరోచితంగా పోరాడి తమ హక్కులు సాధించుకున్న రోజే మేడే అన్నారు. పోరాడి సాధించుకున్న స్వరాష్ట్రంలోవెలుగులు నింపాలంటే నేటి ప్రభుత్వాలు కార్మిక చట్టాలను అమలు చేయాలన్నారు. సమాన పనికి సమాన వేతనం చెల్లించాలన్నారు. ఆసియా ఖండంలోని అతిపెద్ద పారిశ్రామిక వాడైన జీడిమెట్ల కర్మాగారాల్లో పనిచేస్తున్న కార్మికులు అనేక సవాళ్లను ఎదుర్కొంటు కుటుంబం పోషిస్తున్నారని, సంపదను సష్టించే కార్మికులకు ప్రభుత్వాలు అండగా ఉండాలన్నారు. పురుషులతో పాటు సమానంగా స్త్రీలకు సమాన వేతనం చెల్లించాలన్నారు, కెమికల్ ఇండస్ట్రీలో పని చేస్తున్న సిబ్బందికి సేఫ్టీ పరికరాలు కూడా ఇవ్వక అనేకమంది కార్మికులు అనునిత్యంప్రమాదాల బారిన పడుతున్నారన్నారు. కార్మికులకు పనికి తగిన వేతనాన్ని చెల్లించాలన్నారు, సీఐటీయూ పోరాట ఫలితంగా ఎనిమిది గంటల పని విధానాన్ని సాధించుకున్నామని. 8 గంటల పని దినాన్ని సహించలేని పెట్టుబడిదారీలు అమలు చేయకుండా కొన్ని పరిశ్రమలో 12 గంటల పని దినాన్ని అమలు చేస్తూన్నాయన్నారు. మరికొన్ని పరిశ్రమలలో శ్రమదోపిడి చేస్తున్నారన్నారు. పరిశ్రమలో హక్కుల గురించి మాట్లాడితే తొలగిస్తామని వేధింపు లకు గురి చేస్తున్నారన్నారు. బిజెపి పాలిత రాష్ట్ర అసెం బ్లీలో 12 గంటల పని దినాన్ని అమలు చేసే బిల్లును పాస్ చేసుకున్నారన్నారు. కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 44 చట్టాలలో 29 చట్టాలను రద్దుచేసి నాలుగు కోడ్ విధానాలను తెచ్చింది అన్నారు. దీనివల్ల కార్మికులకు శ్రమ దోపిడి తప్ప మిగిలేదేమి లేదన్నారు.సిఐటియు ఆధ్వర్యంలో కొనసాగుతున్న కొన్ని యూనిట్లలో కొంతవరకు కార్మికులకు లాభం చేకూరుతుంది అన్నారు. కార్మిక వర్గం మరొకసారి మేల్కొని తమ హక్కుల సాధనకై పోరాడితే తప్ప మన హక్కుల్ని మనం సాధించుకోలేము అన్నారు. పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్ల తప్ప నినాదాన్ని తీసుకొని కార్మికులంతా ఏక్యంగా పోరాడి తమ హక్కులు సాధించుకోవడానికి సీఐటీయూ అండగా ఉంటుందన్నారు.

లేబర్ కోడ్‌లను తిప్పికొడతాం..



- సీఐటీయూ రాష్ట్ర నాయకులు డీజీ నరసింహా రావు

నవతెలంగాణ-సిటీబ్యూరో

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోడ్‌లను వెనక్కి తీసుకునే వరకు కార్మికులు ఐక్యంగా పోరాడాలని సీఐటీయూ రాష్ట్ర నాయకులు డీజీ నరసింహా రావు పిలుపునిచ్చారు. అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా సోమవారం జవహర్‌నగర్ డంపింగ్ యార్డ్ వద్ద జరిగిన జండా ఆవిష్కరణకు సీఐటీయూ జిల్లా కార్యదర్శి జె. చంద్రశేఖర్‌తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీజీ నరసింహారావు మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్లకు ఉపయోగపడేలా కార్మిక చట్టాల్లో మార్పు చేసిందన్నారు.ధరల పెరుగుదలతో కార్మికుల జీవితాలు కుదేలవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కనీస వేతనాల జీవోలు సవరించకపోవడంతో కార్మికులకు అన్యాయం జరుగుతుందన్నారు. కార్మిక కోడ్‌లను తిప్పికొట్టాలని, కనీస వేతనాల జీవోల సవరణ కోసం పోరాటాలకు సిద్ధంకావాలని ఆయన పిలుపునిచ్చారు.

జిల్లావ్యాప్తంగా ఘనంగా మేడే ఉత్సవాలు

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో మేడే ఉత్సవాలు ఘనంగా జరిగాయి. జిల్లావ్యాప్తంగా సీఐటీయూ ఆధ్వర్యంలో 226 చోట్ల జెండాలు ఎగురవేశారు. ఈ ఉత్సవాల్లో 6వేల మంది కార్మికులు పాల్గొనగా.. జీడిమెట్ల, బాలనగర్ మేడ్చల్‌లో ప్రదర్శనలు జరిగాయి. శామీర్‌పేటలో బహిరంగ సభ నిర్వహించగా.. నాచారంలో సీఐటీయూ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేయగా.. బాచుపల్లిలో ఆటలు పోటీలు నిర్వహించారు. గుండ్ల పోచంపల్లి మున్సిపల్ కార్మికులు వందమంది సీఐటీయూలో చేరారు. ఇక మేడ్చల్‌లో.. సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఏ.అశోక్ పాల్గొనగా.. శామీర్‌పేటలో జిల్లా ఉపాధ్యక్షులు కె.కిష్టప్ప, రాష్ట్ర కమిటీ సభ్యులు పాలడుగు సుధాకర్, మూడు చింతలపల్లి మం డలంలో జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.శ్రీనివాసు, కోశాధికారి ఉన్నికృష్ణన్, చర్లపల్లి పారిశ్రామిక ప్రాంతంలో జిల్లా ఉపాధ్యక్షులు బివి సత్యనారాయణ, జిల్లా సహాయ కార్యదర్శి జి.శ్రీనివాసులు, నాచారంలో జిల్లా ఉపాధ్యక్షులు పి. గణేష్, ఉప్పల్‌లో జిల్లా ఉపాధ్యక్షులు జె.వెంకన్న, గండి మైసమ్మ సహాయ కార్యదర్శి లింగస్వామి, జీడిమెట్లలో జిల్లా ఉపాధ్యక్షులు బీరప్ప, జిల్లా నాయకులు లక్ష్మణ్, బాలానగర్‌లో జిల్లా సహాయ కార్యదర్శి ఐ.రాజశేఖర్, సీనియర్ నాయకులు సుదర్శన్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ నూతన కమిటీ నియమకం



నవతెలంగాణ- దుండిగల్ / కుత్బుల్లాపూర్

బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ సర్వసభ సమావేశం సోమవారం జరిగింది.ఇట్టి సమావేశంలో టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి ఆదేశాలతో జిల్లా పార్టీ డీసీసీ అధ్యక్షులు నందికంటి శ్రీధర్, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎంపీపీ,టీపీసీసీ ప్రతినిధి కోలన్ హన్మంత్ రెడ్డి సమక్షంలోఎస్.ఎం.సి అధ్యక్షునిగా కోలన్ రాజశేఖర్ రెడ్డి ఎంపిక చేసినందుకు వారికి కాంగ్రెస్ పార్టీ తరపున అభినందించడంతో పాటుగా పార్టీలో పూర్తి నియామకాలు జరుపుకొని అనుబంధ సంఘాలను పూర్తిగా చేసుకొని రాబోయే సార్వత్రిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేయాలని నిర్ణయించడం జరిగింది.ఇట్టి సమావేశాలలో ఎన్ ఎం సి,కాంగ్రెస్ పార్టీ మరియు ఓబీసీ - సెల్, ఎస్సీ - సెల్, ఎస్టీ - సెల్, మైనారిటీ - సెల్, మహిళా విభాగం, యూత్ కాంగ్రెస్ పూర్తి కమిటీ లో ఆవకాశం కల్పించాడం జరిగింది.

1. కొలన్ రాజశేఖర్ రెడ్డి -ప్రెసిడెంట్
2. టేకుల ప్రవీణ్ రెడ్డి -వర్కింగ్ ప్రెసిడెంట్
3. పసుపు కంటి అరవింద్ -వర్కింగ్ ప్రెసిడెంట్
4. ఏనుగుల మధుసూదన్ రెడ్డి -వైస్ ప్రెసిడెంట్
5. సయెద్ రఫాత్ -వైస్ ప్రెసిడెంట్
6. బి. ఇ. రాజు /జీవన్ రెడ్డి -ప్రధాన కార్యదర్శి
7. ఎం.ఎస్ చౌదరి - ప్రధాన కార్యదర్శి
8. మున్నూరు శ్రీశైలం -కార్యదర్శి

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ సలహాదారులుగా ఎన్నికైనవారు :

1. కొలన్ సత్తిరెడ్డి
2 ప్రతాప్ రెడ్డి
3.వెంకటేశ్వరరావు నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్

కాంగ్రెస్ పార్టీ ఓబిసి - సెల్ గా ఎన్నికైన వారు:

1.సిహెచ్ జీత్తయ్య - చైర్మన్
2. శేనిగల శ్రీశైలం యాదవ్- ప్రెసిడెంట్
3. ఏ కోటయ్య గౌడ్ - ప్రధాన కార్యదర్శి

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ- సెల్ గా ఎన్నికైన వారు:

1. దాసరి మహేష్ - ప్రెసిడెంట్
2.జీతయ్య - వర్కింగ్ ప్రెసిడెంట్

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ గా ఎన్నికైన వారు:

1.ఎండి ఆజాద్

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ (యువజన కాంగ్రెస్) గా ఎన్నికైన వారు:

1.కే ప్రవీణ్ - ప్రెసిడెంట్
2.ఏ మనీష్ రెడ్డి - ప్రధాన కార్యదర్శి
3.ఎం రవి - వైస్ ప్రెసిడెంట్
4.జె. మధు /అరవింద్ - వైస్ ప్రెసిడెంట్

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగంగా
1.బి. మార్తమ్మ - ప్రెసిడెంట్ 2.ఏ. రాధమ్మ -వైస్ ప్రెసిడెంట్
3.ఎం. వరలక్ష్మి - ప్రధాన కార్యదర్శి ఎన్నికైనారు.

PUBLIC NOTICE

The general public is here by informed that my client Mr. Pothuganti Manohar S/o P Praveen has entered into an agreement of sale to purchase a House No. 1-1-571/13, admeasuring 183.3 Sq. Yards or 153.23 Sq. Meter, Situated at Twinland Compound, Golconda X Roads, Musheerabad, Hyderabad, Telangana., with its legal heirs of owners 1.**Immadi Spencer Vijay Kumar** S/o Late. **Immadi Samson Vinod**, aged about 42 Years, occ: employee, 2. **Immadi John Pullen Chakravarthy** S/o Late. **Immadi Samson Vinod** aged about 41 Years, occ: employee. 3. **Immadi Samuel Azariah Madhur** S/o Late. Immadi Samson Vinod, aged about 35 Years, occ: employee. All are residents of H.No. 5-6-170/15, Parsi Bandham, Pakabanda Baar, Khammam, T.S. Original Owner of the property is **Mr. Immadi Samson Vinod** expired On 17-12-17, and has paid considerable amount towards part sale consideration. If any person or persons have got interest or claim over the above said property they are advised to approach to the under signed along with relevant material papers. If no objection is forthcoming within seven days, my client will proceed with the purchase of above said property and no claim of what so ever nature shall not be entertained later.

Sd/ -
THALLAPALLY KING SOLOMON
ADVOCATE
Off; H No 1-1-571/4/1,RTC X ROADS, Hyderabad. TS. Cell: 8374308414

IN THE COURT OF THE HON'BLE IV ADDL.DISTRICT JUDGE, AT:MAHABUBNAGAR
O.S.NO:119 OF 2019

BETWEEN:-
M.Giridhar Reddy & Others, ...Plaintiffs
AND
M.Jagieevan Reddy & Others ...Defendants

NOTICE

To,
D3.Omprakesh Agarwal S/o Jagdish Pershad Agarwal,Age:65 Yrs,Occ:Business, R/o.H.No.5-8-39/1,Maheshnagar Colony, Abids,Hyderabad.
D4. Narisng Gupta S/o Dwaraka Pershad Gupta,Age:55 Yrs,Occ:Business.R/o.H.No.5-1-274/C,Jambagh,Hyderabad.
D5. Sunil Kumar Gupta S/o Jagan Pershad Gupta,Age:60 Yrs,Occ:Business,R/o. H.No.5-1-274/C,Jambagh,Hyderabad.
D6. Vijay Kumar agarwal S/o Jagadish Pershad,Age:58 Yrs,Occ:Business,R/o. H.No.14-2-511,gosha Mahal,Hyderabad.

Take notice that the Plaintiffs have filed above suit against Defendants for partition and separate possession in respect of suit schedule property in the above said Court.The case is posted on 1/06/2023 at 10:30 AM for your appearance.Otherwise the Plaint will be called and decided ex-parte in your absence.

//By the Order of the Court//
VADLAMUDI SRINIVASULU,
ADVOCATE,
MAHABUBNAGAR-509001
ph.No.9849427120

IN THE COURT OF THE 8th JUNIOR CIVIL JUDGE: CITY CIVIL COURT AT HYDERABAD.
O.S. No. 763 of 2023

Between :
UNION BANK OF INDIA (e-Andhra Bank) Abids branch, Hyderabad. ... Plaintiff
And
Smt. SHALINI SHARMA
W/o. Tilak Sharma,
H.No. 14-7-59/27, Chudi Bazaar,
Begum Bazar, Hyderabad. .... Defendant

NOTICE

To,
Smt. SHALINI SHARMA
W/o. Tilak Sharma,
H.No. 14-7-59/27, Chudi Bazaar,
Begum Bazar, Hyderabad.

Please take notice that the above named plaintiff has filled the above case against you for recovery of amount and the said case is posted to 16-6-2023 for your appearance at 10-30 A.M. before the above mentioned court. If you fails to appear on the said date before the said court, the matter will be decided in your absence.

(by order of the court)
(K. JHANSI RANI)
Advocate
H.No. 17-2-258/5/A/1, P.S. Road,
Madannapet, Saidabad,
Hyderabad - 500 059.
Mobile : 9391651643

IN THE COURT OF THE HON'BLE FAMILY COURT JUDGE SECUNDERABAD, AT: SECUNDERABAD
I.A NO. 685 OF 2022
IN
F.C.O.P NO. 108 OF 2019

BETWEEN:
Zarine Tone W/o Raymond Dominic Tone D/o Karl Richards Courtney Aged about: 40 years, Occ: Housewife Plot No. 91, Benthal Home, GV Reddy Colony,Bolarum ,Tirumalagiri,Hyd,Telangana – 500010. Mobile: 8309000468 ....PETITIONER
AND
Raymond Dominic Tone S/o Edward Tone Aged about 46 Years, R/o Plot No. 18, H.No: 1-1-308/1/18 Opp: Vijay High School, Sainikpuri,Secunderabad, Telangana – 500 062 Mobile: 9959074024 ....RESPONDENT

To:
Raymond Dominic Tone S/o Edward Tone

Whereas the Petitioner has filed above Divorce Petition I.A No: 685 of 2022 in F.C.O.P No. 108 of 2019 on the file of Hon'ble Family Court Judge at Secunderabad. The Hon'ble Court ordered substituted service for the attendance and appearance of Respondent while posting the matter on 09-05-2023. Hence, take notice that the Divorce Petition F.C.O.P No. 108 of 2019 on the file of the Hon'ble Family Court Judge, At Secunderabad is posted on 09-05-2023 for your appearance either in person or through authorized representative. In the event of failure to cause your appearance the Hon'ble Court will pass appropriate orders as per law

(BY ORDER OF THE HON'BLE COURT)
SURAJ BAISA
PAVAN KUMAR G
ADVOCATE
H.No – SRT- 169, Jawaharnagar, Ashoknagar, Gandhinagar, Hyderabad, Telangana State – 500 020,
Contact: +91 8008888765
COUNSEL FOR THE PETITIONER


మెదక్‌లో...


నల్లగొండలో...


హుజూర్‌నగర్‌లో...

రాష్ట్రంలో మేడే స్ఫూర్తి

ఆర్థిక దోపిడీ, సామాజిక వివక్షతపై జమిలి పోరాటం • హక్కులను పోరాటాల ద్వారానే కాపాడుకుందామన్న నేతలు

నవతెలంగాణ- మొఫసిల్ యంత్రాంగం

"ఆర్థిక దోపిడీకి వ్యతిరేకంగా పోరాడుతూనే సామాజిక అణచివేత, వివక్షతను రూపుమాపేందుకు కార్మిక వర్గం జమిలి పోరాటాలకు సిద్ధం కావాలి.. పోరాడి సాధించుకున్న హక్కులను కాపాడుకునేందుకు మళ్లీ పోరాటాలు చేయాలి.. మోడీ హయాంలో సరళీకృత ఆర్థిక విధానాల అమల్లో వేగం పెరిగింది.. ప్రత్యామ్నాయ సంస్కృతిని పెంపొందించేలా మేడే వారోత్సవాలు నిర్వహించుకుందాం.." అని సీపీఐటీయూ, సీపీఐ(ఎం), ఇతర వామపక్ష పార్టీలు పిలుపునిచ్చాయి. అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా సోమవారం రాష్ట్ర వ్యాప్తంగా జెండావిష్కరణలు జరిగాయి. పెద్దఎత్తున ర్యాలీలు జరిగాయి. గతంలో ఎన్నడూ జరగని రీతిలో కార్మికులు పాల్గొన్నారు. రాష్ట్రంలో మేడే స్ఫూర్తిని రగిలింపజేశారు. కోలాట దళాలతో ఉత్తేజపరిచారు.

సీఐటీయూ గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ కమిటీ ఆధ్వర్యంలో వైఎంసీఏ చౌరస్తా నారాయణగూడ నుంచి ఆర్టీసీ క్రాస్ రోడ్డు, ముషీరాబాద్ చౌరస్తా వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు. కళారూపాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, డప్పువాయిద్యాలతో ముందుకు సాగారు. ఈ సందర్భంగా సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ మాట్లాడుతూ.. మేడే అంటే పోరాటానికి, ఐక్యతకు సంకేతం అన్నారు. కార్మికుల రక్తంతో తడిసిందే ఎర్రజెండా అన్నారు. చికాగో అమవీరుల స్థూపం, మార్క్స్, లెనిన్, ఎంగిల్స్, స్టాలిన్, చేగువేరా, భగత్‌సింగ్, పుచ్చలపల్లి


వికారాబాద్‌లో...

సుందరయ్య, మల్లు స్వరాజ్యం వంటి మహా నాయకుల ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడంతోపాటు కళాకారుల విచిత్ర వేషధారణతో ప్రదర్శనలో పాల్గొన్నారు. ర్యాలీకి ఫ్లైఓవర్లు, మెట్రో స్టేషన్ల పై నుంచి పూలు చల్లుతూ ఘన స్వాగతం పలికారు. జవహర్‌నగర్ డంపింగ్ యార్డ్ వద్ద సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డీజీ నర్సింహారావు జెండా ఆవిష్కరించారు.

కార్మిక వర్గం కులమతాలకతీతంగా సంఘటితం కావాలని సంగారెడ్డిలోని పీఎస్ఆర్ గార్డెన్లో బాగారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన మేడే సభలో సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు అన్నారు. పాలకవర్గాలు, పెట్టుబడిదారులు తమ ప్రయోజనాల కోసం కార్మిక వర్గాన్ని కులం, మతం, ప్రాంతం పేరిట చీల్చేందుకు కుట్రలు చేస్తున్నాయని చెప్పారు. ఒకనాడు అమెరికాలో రోజుకు 18 గంటల పాటు నిరంకుశంగా పని చేయించే విధానానికి వ్యతిరేకంగా చికాగో నగరంలో లక్షలాదిమంది కార్మికులు సంఘటితంగా ఉద్యమించిన ఫలితంగానే 8 గంటల పని విధానం అమల్లోకి వచ్చిందన్నారు. అనేక హక్కులు, చట్టాలు సాధించుకోబడ్డాయన్నారు. కార్మికులు తమ రక్తం చిందించి పోరాడి సాధించిన హక్కులు, చట్టాలను నేడు పాలక వర్గాలు కాలరాస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అంతకు ముందు సంగారెడ్డి పట్టణంలో వెహికల్ ర్యాలీ నిర్వహించారు.

శ్రామిక పోరాటాలకు అండ ఎర్రజెండా

సామ్రాజ్య పెట్టుబడిదారీ దేశమైన అమెరికాలోని చికాగో నగరంలో 137 సంవత్సరాల క్రితం అమరులైన కార్మిక నాయకుల నెత్తుటి సాక్షిగా ఆవిర్భవించిన ఎర్రజెండా శ్రామిక పోరాటాలకు అండగా ఉంటుందని, భూపోరాటాలు కమ్యూనిస్టులు హక్కు అని ప్రజాకంటక పాలన సాగిస్తున్న బీజేపీ మోడీ ప్రభుత్వానికి గుణపాఠం తప్పదని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు జి.నాగయ్య, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్.వీరయ్య హెచ్చరించారు. మేడే సందర్భంగా మహబూబాబాద్‌లోని నర్సంపేట బైపాస్ నుంచి ఆఫీసర్స్ క్లబ్ వరకు భారీ ర్యాలీ చేపట్టారు. అనంతరం పట్టణ కార్యదర్శి బానోత్ సీతారామ అధ్యక్షతన నిర్వహించిన బహిరంగ సభలో వారు మాట్లాడారు.

బీజేపీ ప్రభుత్వ హయాంలో కాంట్రాక్టర్లకు, కార్పొరేట్లకు, బహుళ జాతి సంస్థలకు దేశ సంపదకు కట్టబెట్టే కుట్రలు చేస్తున్నారన్నారు. చరిత్రలో రాజులకు ఏ గతి పట్టిందో మోడీ, అమిత్‌షాలకు అదే గతి పడుతుందని హెచ్చరించారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం తప్పులు సరిదిద్దుకోవాలని సూచించారు. తక్షణమే పేదలందరికీ ఇండ్ల స్థలాలు ఇవ్వాలన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ పోడు పట్టాల హక్కులు ఇవ్వాలని కోరారు.

సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ పట్టణ కేంద్రంలో, వేములపల్లిలో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి జెండాను ఆవిష్కరించారు. ప్రజావ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న బీజేపీ ప్రభుత్వంపై పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. కార్మిక హక్కుల సాధన కోసం సంఘటితంగా పోరాడాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మల్లు లక్ష్మి పిలుపునిచ్చారు.

మే డే సందర్భంగా సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా కేంద్రంలోని పార్టీ జిల్లా కార్యాలయం ముందు ఎర్రజెండాను ఆవిష్కరించారు. గాంధీ పార్క్ వరకు ప్రదర్శన నిర్వహించారు.

కార్మిక హక్కులను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కాలరాస్తోందని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జాన్‌వెస్లీ అన్నారు. రంగారెడ్డి జిల్లా కందుకూరు మండల కేంద్రంలో నిర్వహించిన మేడే వేడుకల్లో ఆయన పాల్గొన్నారు.

మేడే స్ఫూర్తితో మోడీ సర్కారు కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటిద్దామని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఎస్వీ రమ కార్మికులకు పిలుపునిచ్చారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయం వద్ద ఆమె జెండా ఆవిష్కరించారు.

కార్మిక వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలి

మేడే అమరవీరుల పోరాట స్ఫూర్తితో మోడీ ప్రభుత్వ కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమాలకు సిద్ధం కావాలని సీపీఐ(ఎం) కేంద్రకమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు పిలుపునిచ్చారు. యాదాద్రిభువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం, మున్సిపాలిటీలో 137వ ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పట్టణ కేంద్రంలో పెద్దఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్థానిక సీఐటీయు కార్యాలయంలో నిర్వహించిన సభలో సీతారాములు మాట్లాడారు.

జులై నాటికి కరివెనకు తాగునీరు : సీఎం కేసీఆర్ ఆదేశం

• ప్రాజెక్టులపై సమీక్ష



నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి - హైదరాబాద్

సుప్రీంకోర్టు పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టులో తాగునీటి పనులను కొనసాగించేందుకు అనుమతి ఇచ్చిన నేపథ్యంలో జులై నాటికి కరివెన జలాశయానికి తాగునీటిని అందించాలని ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు ఆదేశించారు. ఉమ్మడి మహబూబ్‌నగర్, రంగారెడ్డి జిల్లాల్లో తాగునీటి సరఫరాకు సంబంధించిన పనుల పురోగతిపై కొత్తగా నిర్మించిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో తొలిసారి సీఎం పాలమూరు -రంగారెడ్డి ఎత్తిపోతల పథకంపై ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఇందు లో భాగంగా కరివెన జలాశయంకు నీళ్ల తరలించడంతోపాటు ఆగస్ట్ వరకు ఉద్దండాపూర్ వరకు నీటిని ఎత్తిపోయాలని సీఎం అధికారులకు సూచించారు. నార్లపూర్, ఏదుల, వట్టెం, కరివెన, ఉద్దండాపూర్ జలాశయాల మిగిలిపోయిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని చెప్పారు. పంప్‌హౌస్‌లు, విద్యుత్ సబ్‌స్టేషన్లు, కన్వేయర్ సిస్టమ్‌లోని పెండింగ్ పనులను సైతం వేగంగా ముగించాలని ఆదేశించారు.

ఆ కొద్దిపాటి పనులనూ...

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ఉన్న కల్వకుర్తి, నెట్టెంపాడు, భీమా, కోయిల్‌సాగర్ పనులకు సంబంధించిన పురోగతిపైనా సీఎం సమీక్ష నిర్వహించారు. మిగిలిన కొద్దిపాటి పనులనూ ఈ జూన్‌లోగా పూర్తి చేయాలని అధికారులకు సీఎం సూచించారు. సమీక్షలో మంత్రులు ఎస్. నిరంజన్ రెడ్డి, వి శ్రీనివాస్ గౌడ్, పి సబితా ఇంద్రారెడ్డి, ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి, ఎంపీలు పోతుగంటి రాములు, మన్నె శ్రీనివాస్‌రెడ్డి, రంజిత్‌రెడ్డి, ఎమ్మెల్యేలు మర్రి జనార్దన్‌రెడ్డి, కాలె యాదయ్య, ఆళ్ల వెంకటేశ్వర్‌రెడ్డి, పట్నం నరేందర్‌రెడ్డి, ఎస్ రాజేందర్‌రెడ్డి, గువ్వల బాలరాజు, హర్షవర్ధన్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, అంజయ్య యాదవ్, ప్రకాశ్ గౌడ్, మహేశ్ రెడ్డి, మంచిరెడ్డి కిషన్ రెడ్డి, జైపాల్ యాదవ్, మెతుకు ఆనంద్, పైలట్ రోహిత్ రెడ్డి, తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మెన్ డాక్టర్ ఆంజనేయ గౌడ్, తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మెన్ సాయిచంద్ హాజరయ్యారు. అలాగే తాండూరు, పరిగి, వికారాబాద్, కొడంగల్, చేవెళ్ల నియోజక వర్గాల పరిధిలో తాగునీటి అవసరాల నిమిత్తం కాల్వల తవ్వకానికి టెండర్లు పిలవాల్సిందిగా సీఎం కేసీఆర్ ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు.ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, సీఎం కార్యదర్శి స్మితా సబర్వాల్, ఆర్థికశాఖ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ రామకృష్ణారావు, ఇరిగేషన్ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ రజత్‌కుమార్, సీఎం ఓఎస్డీ శ్రీధర్‌రావు దేశ్ పాండే, ఈఎన్సీ మురళీధర్‌రావు, లిఫ్ట్ ఇరిగేషన్ సలహాదారు పెంటారెడ్డి, మిషన్ భగీరథ ఈఎన్సీ కృపాకర్‌రెడ్డి, సీఈలు హమీద్ ఖాన్, ధర్మా, ఎస్ఈలు రంగారెడ్డి, శ్రీనివాస్, విజయ భాస్కర్‌రెడ్డి, చక్రధర్, ఏఎస్ఎన్ రెడ్డి, ట్రాన్స్ కో డైరెక్టర్ సూర్య ప్రకాశ్, డీఈ పీఆర్ఎల్ఐఎస్ సయ్యద్ మొయినుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



సీఎంతో సమాచార శాఖ ప్రత్యేక కమిషనర్ అశోక్‌రెడ్డి భేటీ

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

రాష్ట్ర సమాచార, పౌరసంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్ కోరం అశోక్‌రెడ్డి సోమవారం కొత్త సచివాలయంలో ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు కలిశారు. కొత్తగా నియామకం జరిగిన నేపథ్యంలో ఆయన మర్యాదపూర్వకంగా సీఎంతో భేటి అయ్యారు. ఈ సందర్భంగా సమాచార శాఖకు చెందిన ఆయా అంశాలపై చర్చించారు. అనంతరం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.శాంతికుమారితోనూ ఆయన సమావేశమయ్యారు.



దోపిడీ పోవాలంటే.. టీడీపీ అధికారంలోకి రావాలి

ఎన్టీఆర్ భవన్ మేడేలో కాసాని

నవతెలంగాణ - హైదరాబాద్

దోపిడి పాలన పోయి కార్మికులకు, పేద వర్గాలకు మంచి జరగాలంటే టీడీపీ అధికారంలోకి రావాలని ప్రజలు కోరుకుంటున్నారని టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ అన్నారు. ప్రజల ఆకాంక్షను నెరవేర్చడానికి తెలుగుదేశం పార్టీకి చెందిన అన్ని అనుబంధ సంఘాలు సమిష్టి కృషి చేయాలని కాసాని పిలుపునిచ్చారు. సోమవారం ఎన్టీఆర్ భవన్‌లో అంతర్జాతీయ కార్మిక దినోత్సవం 'మే డే' వేడుకలను టీఎన్టీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్ కే బోస్ అధ్యక్షతన నిర్వహించారు. రాష్ట్ర పార్టీ అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ముఖ్యఅతిథిగా పాల్గొని టీఎన్టీయూసీ జెండాను ఆవిష్కరించారు. తదనంతరం ఎన్టీఆర్ విగ్రహానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. కార్మిక శక్తి ఆజేయమైనదని భావించిన ఆయన తెలుగుదేశం పార్టీలో తెలుగునాడు పేరిట కార్మిక విభాగాన్ని నెలకొల్పి ఆ వర్గాలకు వెన్నుదన్నుగా నిలిచారన్నారు. వివిధ రంగాలలో ప్రతిభ కనబర్చిన 20 మంది కార్మికులకు ఎన్టీఆర్ కార్మిక రత్న అవార్డులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పొలిట్‌బ్యూరో సభ్యులు రావుల చంద్రశేఖర్ రెడ్డి, తెలుగు మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు బి.షకీలా రెడ్డి, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శులు పెద్దోజు రవీంద్రచారి, సంద్యపోగు రాజశేఖర్, కనగాల సాంబశివరావు, మీడియా కో-ఆర్డినేటర్ బియ్యని సురేష్, బీసీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీపతి సతీష్, ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు పొలంపల్లి అశోక్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు షేక్ ఆరీఫ్, జీవీజీ నాయుడు, టీఎన్టీయూసీ ప్రధాన కార్యదర్శులు రత్నాకర్‌రావు, పోటు రంగారావు, టీఎన్టీయూసీ కార్యదర్శి జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

నవచిత్రం


చిరంజీవి

కోల్‌కతాలో భోళా శంకర్

చిరంజీవి, మెహర్ రమేష్ కాంబోలో రూపొందుతున్న యాక్షన్ ఎంటర్‌టైనర్ 'భోళా శంకర్'. రామబ్రహ్మం సుంకర అత్యంత ప్రతిష్టాత్మకంగా భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. ఇటీవల హైదరాబాద్‌లో హై-ఆక్టేన్ ఇంటర్వెల్ ఎపిసోడ్‌ను మేకర్స్ పూర్తి చేశారు. దీంతో 80% చిత్రీకరణ పూర్తయింది.

మే డే సందర్భంగా చిరంజీవి వింటేజ్ మాస్ లుక్‌లో కనిపించే మూడు కొత్త పోస్టర్‌లను చిత్ర బృందం విడుదల చేసింది. ఈ పోస్టర్లలో మెగాస్టార్ గ్రే కలర్ యూనిఫాంలో టాక్సీ డ్రైవర్‌గా కనిపిస్తున్నారు. ఓ పోస్టర్‌లో టీ టైమ్‌ని ఆస్వాదిస్తూ కనిపించారు. ఛార్మింగ్ స్మైల్‌తో యంగ్ అండ్ డైనమిక్‌గా కనిపిస్తూ మెగాస్టార్ అందర్నీ అలరిస్తున్నారు. ఇక ఆయన అభిమానుల గురించి వేరే చెప్పక్కర్లేదు. ఫుల్ ఖుషీలో ఉన్నారు. టాక్సీ వెనుక బ్యాక్‌డ్రాప్ కలకత్తా నగరాన్ని సూచిస్తోంది. కలకత్తా కాళీ మాతా టెంపుల్ కూడా కనిపించడం విశేషం.

చిరంజీవి, కీర్తి సురేష్, తమన్నా, వెన్నెల కిషోర్, తదితరులపై ముఖ్యమైన సన్నివేశాలను చిత్రీకరించుకోనున్న ఈ చిత్ర తదుపరి షెడ్యూల్ కోల్‌కత్తాలో ప్రారంభమ వుతుంది. ఆ తర్వాత చిరంజీవి, తమన్నాలపై ఓ పాటను చిత్రీకరించేందుకు యూరప్ వెళ్లనున్నారు. దీని కోసమై మహతి స్వర సాగర్ రాకింగ్ నెంబర్‌ని స్కోర్ చేశారు. యూరప్ నుంచి తిరిగి వచ్చిన తర్వాత కొంత టాకీ పార్ట్, క్లైమాక్స్, భారీ సెట్ సాంగ్ చిత్రీకరిస్తాం. దాంతో జూన్ నెలాఖరుకు సినిమా చిత్రీకరణ మొత్తం పూర్తవుతుంది. సినిమాకు సంబంధించిన పోస్ట్ ప్రొడక్షన్ పనులు కూడా శరవేగంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా ఇప్పటికే డబ్బింగ్ పనులు ఆరంభమయ్యాయి. క్రియేటివ్ కమర్షియల్స్‌తో కలిసి అనిల్ సుంకర ఎకె ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మిస్తున్న ఈ కమర్షియల్ ఎంటర్‌టైనర్‌లో ఎమోషన్స్, ఎంటర్‌టైన్‌మెంట్, యాక్షన్ సమపాళ్లలో ఉండనున్నాయి.

తమన్నా కథానాయికగా నటిస్తుండగా, చిరంజీవి సిస్టర్‌గా కీర్తి సురేష్, కనిపించనుంది. సుశాంత్ ఈ సినిమాలో లవర్ బాయ్ పాత్రలో మెరవబోతున్నారు.ఆగస్టు 11న ప్రపంచవ్యాప్తంగా ఈ చిత్రాన్ని గ్రాండ్‌గా విడుదల చేసేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు.

రఘు బాబు, మురళీ శర్మ, రవిశంకర్, వెన్నెల కిషోర్, తులసి, సురేక వాణి, శ్రీ ముఖి, హైపర్ ఆది, వైవా హర్ష ప్రదీప్, అనీ, బిత్తిరి సత్తి, సత్య, గెటప్ శ్రీను, వేణు టిల్లు, తాగుబోతు రమేష్, రష్మీ గౌతమ్, ఉత్తేజ్, వీర్, షష్వార్ అలీ, తరుణ్ అరోరా తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: మహతి స్వర సాగర్, డీవోపీ: డడ్లీ, ఎడిటర్: మార్తాండ్ కె వెంకటేష్, ప్రొడక్షన్ డిజైనర్: ఏఎస్ ప్రకాష్, కథ పర్యవేక్షణ: సత్యానంద్.

వైభవంగా తెలుగు సినీ కార్మిక దినోత్సవం


తెలుగు సినీ కార్మిక దినోత్సవ కార్యక్రమం హైదరాబాద్‌లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఎఫ్‌డీసీ ఛైర్మన్ అనిల్ కుర్మాచలం, ఫిలిం ఛాంబర్ ప్రెసిడెంట్ బసిరెడ్డి, దర్శకులు కాశీ విశ్వనాథ్, ఎన్.శంకర్, నిర్మాతలు చదలవాడ శ్రీనివాసరావు, సి.కళ్యాణ్, దామోదర ప్రసాద్, ప్రసన్న కుమార్, తుమ్మలపల్లి రామసత్యనారాయణ తదితరులు హాజరయ్యారు. వీడియో సందేశం ద్వారా సినీ కార్మికులకు చిరంజీవి మేడే శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఫిలిం ఫెడరేషన్ ఆధ్వర్యంలో 'ఆర్‌ఆర్‌ఆర్' చిత్రానికి పనిచేసిన ఇరవై నాలుగు విభాగాల వారికి సన్మానం చేశారు. అలాగే పాటల రచయిత చంద్రబోస్, సినిమాటోగ్రాఫర్ కె కె సెంథిల్ కుమార్, ఆర్ట్ డైరెక్టర్ సాబూ సిరిల్, స్టంట్ మాస్టర్ కింగ్ సొలమన్‌లను కూడా ఘనంగా సన్మానించారు. ఫిలిం ఫెడరేషన్‌కు ఇటీవల ఎన్నికైన అధ్యక్షులు అనిల్ కుమార్ వల్లభనేని, సెక్రటరీ పీఎస్ఎన్ దొర, కోశాధికారి వి.సురేష్ ఈ వేడుకలో భాగంగా ప్రమాణ స్వీకారం చేశారు. ఇటీవల సినీ కార్మికులకు పెంచిన వేతనాల అగ్రిమెంట్లను ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ వారికి ఫిలిం ఛాంబర్ అందజేసింది.



కృష్ణ జయంతికి ఘన నివాళిగా..

'పద్మాలయ సంస్థకు పునాది 'మోసగాళ్లకు మోసగాడు' చిత్రం. ఎన్నో విజయవంతమైన చిత్రాలు తీసినప్పటికీ మాకు ఎప్పటికీ గుర్తుండిపోయే చిత్రమిది. అభిమానులు కోరిక మేరకు కృష్ణ జయంతి సందర్భంగా ఈనెల 31న ఈ చిత్రాన్ని అన్ని హంగులతో 4కేలో మళ్ళీ విడుదల చేస్తున్నాం' అని నిర్మాత, కృష్ణ సోదరుడు ఆదిశేష గిరి రావు తెలిపారు.

ఈ విషయాన్ని తెలియజేసేందుకు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నిర్మాత అశ్వినిదత్, తమ్మారెడ్డి భరద్వాజ, దర్శకులు బి. గోపాల్, రామలింగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్మాత ఆదిశేషగిరి రావు మాట్లాడుతూ, 'మోసగాళ్లకు మోసగాడు చిత్రాన్ని ఆ రోజుల్లో తీయడానికి మాకు స్ఫూర్తి రామారావు. ఆయన ఎన్ఏటీ సంస్థలా చిత్రాలు తీయాలనే కోరికతో పద్మాలయ సంస్థను స్థాపించాం. మోసగాళ్లకు మోసగాడు తర్వాత పండంటి కాపురం, దేవుడు చేసిన మనుషులు, అల్లూరి సీతారామరాజు, పాడిపంటలు.. చిత్రాలు జూబ్లీలు ఆడాయి. కృష్ణ జయంతికి అభిమానులందరూ ఈ చిత్రాన్ని మళ్ళీ థియేటర్‌లో విడుదల చేయమని కోరారు. కృష్ణకి ఘనమైన నివాళిగా ఈ చిత్రాన్ని మళ్ళీ విడుదల చేస్తున్నాం. మోసగాళ్లకు మోసగాడు కౌ బాయ్ సినిమాల్లో ట్రెండ్ సెట్టర్. అప్పట్లోనే ఇది పాన్ వరల్డ్ సినిమా. దర్శకుడు కేఎస్ఆర్ దాస్, డీవోపీ వీఎస్ఆర్ స్వామీ, రచయిత ఆరుద్ర, సంగీత దర్శకులు ఆదినారాయణ .. ఇలా అందరూ అద్భుతమైన పనితీరు కనబరిచారు. మేము ఎన్ని సినిమాలు తీసినా అన్నింటికి మూలం మోసగాళ్లకు మోసగాడు. ఈ రోజే ఈ ప్రెస్‌మీట్ పెట్టడానికి ఒక కారణం ఉంది. మా బ్యానర్‌లోనే కాదు, కృష్ణ కెరీర్‌లో కూడా ప్రతిష్టాత్మక చిత్రం అల్లూరి సీతారామరాజు విడుదలై నేటికి 49 ఏళ్ళు అవుతుంది. వచ్చే యేడాది 50 ఏళ్ళు పూర్తి అవుతుంది' అని తెలిపారు


ఆదిశేషగిరిరావు

పురుషోత్తముడు

రాజ్‌తరుణ్ హీరోగా శ్రీ శ్రీదేవి ప్రొడక్షన్స్ అనే నూతన నిర్మాణ సంస్థ 'పురుషోత్తముడు' చిత్రాన్ని పూజా కార్యక్రమాలతో మేడే నాడు రామా నాయుడు స్టూడియోలో ఘనంగా ప్రారంభిం చింది. రమేష్ తెజావత్, ప్రకాష్ తెజావత్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి రామ్ భీమన దర్శకత్వం వహిస్తున్నారు. ముంబయికి చెందిన హాసిని సుధీర్ కథానాయికగా పరిచయం అవుతుంది. ముహూర్తపు సన్నివేశానికి దర్శకుడు ఇంద్రగంటి మోహన్ కృష్ణ కెమెరా స్విచ్చాన్ చేయగా, నిర్మాత సి. కళ్యాణ్ క్లాప్ కొట్టారు.

దర్శకుడు వీరశంకర్ గౌరవ దర్శకత్వం వహించారు. చిత్ర దర్శకుడు రామ్ భీమన మాట్లాడుతూ, 'పురుషోత్తముడు అనే మంచి టైటిల్, కథతో మీ ముందుకు వస్తున్నాం. పాన్ ఇండియా ఆర్టిస్టులు నటించబోయే ఈ సినిమా మాటలపరంగా చాలా చక్కగా ఉంటుంది. ఈ సినిమా చిత్రీకరణ హైదరాబాద్, రాజమండ్రి, కేరళతోపాటు ఓ పాటను విదేశాలలో తీయబోతున్నాం. జూన్ 1నుంచి రెగ్యులర్ చిత్రీకరణ జరుగుతుంది' అని చెప్పారు. 'పూర్తి వినోదంతోపాటు చక్కటి ఫ్యామిలీ డ్రామా, ఎమోషన్స్ అన్నీ ఉంటాయి. అయితే నేను ఎందులో పురుషోత్తముడు అనేది సినిమాలో చూడాల్సిందే' అని హీరో అన్నారు. నిర్మాతలు మాట్లాడుతూ, 'ఈ కథ ఇంతవరకు రాలేదని అనిపించింది. అందుకే భారీ బడ్జెట్‌తో తీస్తున్నాం' అని తెలిపారు.


రాజ్‌తరుణ్, హాసిని సుధీర్

రామబాణం విజయం ఖాయం

'లక్ష్యం', 'లౌక్యం' వంటి సూపర్ హిట్ సినిమాల తర్వాత గోపీచంద్, డైరెక్టర్ శ్రీవాస్ కాంబినేషన్‌లో వస్తున్న హ్యాట్రిక్ ఫిల్మ్ 'రామబాణం'. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌లో టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి వివేక్ కూచిభొట్ల సహ నిర్మాత. ఇందులో గోపీచంద్ సరసన నాయికగా డింపుల్ హయతి నటిస్తుండగా, జగపతి బాబు, కుష్బూ ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. మిక్కీ జె. మేయర్ స్వరకర్త. ఈనెల 5న ఈ సినిమా థియేటర్లలో భారీస్థాయిలో విడుదల కానుంది. ఈ నేపథ్యంలో తాజాగా ఈ చిత్ర ప్రీ రిలీజ్ వేడుకను మేకర్స్ నిర్వహించారు.

హీరో గోపీచంద్ మాట్లాడుతూ, 'ఇంత మంచి కథ ఇచ్చిన భూపతిరాజాకి ధన్యవాదాలు. కమర్షియల్ ఫార్మాట్‌లో ఒక ఫ్యామిలీ ఎమోషన్ ఉంటే ఎంత బాగుంటుందో ఈ కథ అంత బాగుంటుంది. ఈ కథని వాసు అద్భుతంగా తెరకెక్కించారు. మా గత చిత్రాలు లక్ష్యం, లౌక్యం సినిమాల మాదిరిగానే ఎంటర్టైన్మెంట్, ఎమోషన్స్ అన్ని ఉంటాయి. విశ్వప్రసాద్, వివేక్ చాలా మంచి నిర్మాతలు. ఖచ్చితంగా 'రామబాణం' మంచి విజయం సాధిస్తుందని కోరుకుంటున్నాను' అని అన్నారు.

"ఖిలాడీ' విడుదల కాకముందే శ్రీవాస్ నన్ను ఈ సినిమాకి ఎంపిక చేశారు. ఈనెల 5న మీ ఫ్యామిలీతో వెళ్లి మా సినిమా చూడండి. అందరికీ నచ్చుతుంది' అని కథానాయిక డింపుల్ హయతి చెప్పారు. దర్శకుడు శ్రీవాస్ మాట్లాడుతూ,'నిర్మాతలు విశ్వ, వివేక్, నా లక్కీ హీరో గోపీచంద్.. వీళ్ళందరూ ఎప్పుడూ చాలా పాజిటివ్‌గా ఉంటారు. ఈ సినిమా అనౌన్స్ చేసినప్పటి నుంచే ఒక పాజిటివ్ వైబ్రేషన్ ఉంది. హ్యాట్రిక్ కాంబినేషన్ అనేది మాకు మైండ్‌లో తిరుగుతూ ఉంది. అది మాకు కాన్ఫిడెన్స్ ఇచ్చింది. ఫస్ట్ కాపీ చూసినప్పుడు ఒక మంచి అనుభూతి కలిగింది. ఈ సినిమాకి గోపీచంద్, జగపతి బాబు రెండు పిల్లర్స్. ఇద్దరూ ఎమోషన్స్ అద్భుతంగా పండించారు' అని తెలిపారు. సహ నిర్మాత వివేక్ కూచిభొట్ల మాట్లాడుతూ, 'మేము మంచి సినిమా తీశాం. మా సినిమాకి మంచి విజయాన్ని అందిస్తారని ఆశిస్తున్నాం' అని చెప్పారు.



వివేక్ కూచిభొట్ల, గోపీచంద్, డింపుల్ హయతి, శ్రీవాస్

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

ఎమ్మెల్యేగా మహారాష్ట్ర నుంచి చాలా నేర్చుకున్నా...

- ఇప్పుడు అక్కడి వారికే నేర్పుతున్నా....
- ఇదంతా జ్ఞానసముపార్జనలో భాగమే... : సీఎం కేసీఆర్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తాను ఎమ్మెల్యేగా ఉన్న తొలినాళ్లలో మహారాష్ట్ర గురించి గొప్పగా చెప్పుకునే వారమనీ, బాబాసాహెబ్ అంబేద్కర్ నుంచి అన్నాహజారే దాకా గొప్ప చైతన్యాన్ని ఈ దేశానికి అందించిన ఆ రాష్ట్రం నుంచి తాను చాలా నేర్చుకున్నానని బీఆర్ఎస్ జాతీయ అధ్యక్షులు, సీఎం కేసీఆర్ తెలిపారు. కానీ నేడు మహారాష్ట్రకు తానే అనేక విషయాలు నేర్పుతున్నాననీ, నేర్చుకోవడం - నేర్పడం జ్ఞాన సముపార్జనలో భాగమని ఆయన అన్నారు. నాడు తల ఎత్తుకుని చూసిన మహారాష్ట్రను ఇప్పుడు విపత్కర పరిస్థితుల్లో చూడాల్సి రావడానికి అక్కడి ప్రభుత్వాలు అనుసరించిన బాధ్యతారాహిత్య నిర్లక్ష్యపూరిత ధోరణులే కారణమని కేసీఆర్ విమర్శించారు.

సోమవారం మహారాష్ట్రకు చెందిన పలువురు ముఖ్యనేతలతో కేసీఆర్ హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్ లో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆ రాష్ట్రంలో పార్టీ నిర్మాణం, బలోపేతంపై చర్చించారు. పార్టీకి అనుబంధంగా పలు కమిటీల నిర్మాణంతో పాటు 288 నియోజకవర్గాల పరిధిలోని గ్రామాలు, రాష్ట్రవ్యాప్తంగా తాలూకాలు జిల్లాల వారీగా బీఆర్ఎస్ శాఖలను ఏర్పాటు చేసి పార్టీని



నిర్మాణాత్మకంగా ప్రజల్లోకి తీసుకుపోయే దిశగా కార్యాచరణపై ఆయన చర్చించారు.

ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ 'మహారాష్ట్ర ప్రజల జీవితాల్లో గుణాత్మకాభివృద్ధిని తీసుకురావడానికి బీఆర్ఎస్ అహర్నిషలు కృషి చేస్తుంది. తెలంగాణ ప్రగతి మోడల్ వారిని అమితంగా ఆకట్టుకుంటున్నది. బీఆర్ఎస్ నిర్వహించిన ప్రతి సభను విజయవంతం చేస్తూ పార్టీ పిలుపులో భాగస్వాములవుతూ వారు కనబరుస్తున్న ఉత్సాహం గొప్పది. నాడు తెలంగాణ ఉద్యమం మాదిరిగానే నేడు మహారాష్ట్రలో ప్రజా స్పందన స్పష్టంగా కనిపిస్తున్నది. అక్కడ బీఆర్ఎస్ గాలి వీస్తున్నది' అని సీఎం తెలిపారు.

మహారాష్ట్రలో మొదటి దశలో నాలుగు ముఖ్యపట్టణాలైన నాగపూర్, ఔరంగాబాద్, పూణే, ముంబైల్లో పార్టీ కార్యాలయాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. 288 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలోని స్థానిక నేతలు ప్రతిరోజు గ్రామ గ్రామానికి వెళ్లి గ్రామ శాఖలను ఏర్పాటు చేయడం వంటి పార్టీ నిర్మాణ కార్యక్రమాలు చేపట్టడం ద్వారా బీఆర్ఎస్‌ను ప్రజల్లోకి తీసుకుపోయేందుకు సంబంధించి అన్ని రకాల ఏర్పాట్లు పూర్తిచేసినట్టు తెలిపారు.

కొత్త సచివాలయానికి గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్ సర్టిఫికెట్

- ఈ ఘనత పొందిన
- తొలి సెక్రటేరియట్‌గా రికార్డు



నవతెలంగాణ - హైదరాబాద్

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సెక్రటేరియట్‌కు గ్రీన్ బిల్డింగ్ ఇండియా కౌన్సిల్(ఐజీబీసీ) గోల్డ్ సర్టిఫికెట్ దక్కింది. పర్యావరణహితంగా గ్రీన్ బిల్డింగ్ ప్రమాణాలు పాటించినందుకు సర్టిఫికెట్‌ను ప్రదానం చేసింది. భారత్‌లో గోల్డ్ రేటెడ్ సర్టిఫికెట్ పొందిన తొలి సెక్రటేరియట్ బిల్డింగ్ కాంప్లెక్స్‌గా ఘనత సాధించింది. ఈ మేరకు సోమవారం సెక్రటేరియట్‌లో ఇండియన్ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్ చైర్మన్ శేఖర్‌రెడ్డి మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డికి అవార్డును అందించారు. సచివాలయానికి సర్టిఫికెట్ రావడంపై మంత్రి వేముల హర్షం వ్యక్తం చేశారు. అత్యంత విశాలంగా, అధునాతన హంగులతో సెక్రటేరియట్‌ను పర్యావరణహితంగా నిర్మించామన్నారు. ప్రకృతి ప్రేమికుడైన సీఎం కేసీఆర్ చొరవ వల్లే ఈ అవార్డు సాధ్యమైందని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ చేపట్టిన హరితాహారం కార్యక్రమంతో రాష్ట్రంలో ఇప్పటికే పచ్చదనం 7.7శాతం పెరిగిందన్నారు. సీఎం ఆలోచనలకు అనుగుణంగానే సెక్రటేరియట్ నిర్మాణం జరిగిందన్నారు. రాబోయే రోజుల్లో సోలార్ విద్యుత్ ప్యానెళ్లను ఏర్పాటు చేసి, ప్లాటినం అవార్డును సైతం గెలుచుకుంటామని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. దేశంలోనే తొలి గోల్డ్ రేటెడ్ సెక్రటేరియట్ బిల్డింగ్ కాంప్లెక్స్‌గా తెలంగాణ సెక్రటేరియట్ గుర్తింపు పొందడం ఎంతో సంతోషం కలిగిందని ఆర్ అండ్ బీ ఇంజినీర్ ఇన్ చీఫ్ ఐ. గణపతిరెడ్డి బందానికి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఈఎన్సీ గణపతిరెడ్డి మాట్లాడుతూ అంతర్జాతీయ ప్రమాణాలతో కొత్త సచివాలయాన్ని నిర్మించినట్టు అభిప్రాయపడ్డారు.

పత్తి, కంది సాగును ప్రోత్సహించాలి

- వానాకాలంలో కోటి 40 లక్షల ఎకరాల్లో సాగు : సమీక్షా సమావేశంలో మంత్రి నిరంజన్‌రెడ్డి

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

రానున్న కాలంలో పత్తి, కంది సాగును ప్రోత్సహించాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి ఆదేశించారు. వానాకాలంలో కోటి 40 లక్షల ఎకరాల్లో సాగు అంచనా వేసినట్టు తెలిపారు. సోమవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో వ్యవసాయంపై తొలి సమీక్షా సమావేశాన్ని ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మరో 14 లక్షల ఎకరాల్లో ఉద్యాన పంటల సాగుకు అనుగుణంగా వ్యవసాయ శాఖ ప్రణాళిక రూపొందించాలని కోరారు. వివిధ పంటల సాగుకు అవసరమయ్యే 18 లక్షల క్వింటాళ్ల విత్తనాలు, సేంద్రీయ సాగు, భూసారాన్ని దృష్టిలో ఉంచుకుని పచ్చిరొట్ట విత్తనాల సరఫరాకు చర్యలు తీసుకోవాలన్నారు. దీనికి రూ.76.66 కోట్ల నిధుల విడుదల చేయనున్నట్టు తెలిపారు. నానో యూరియా, నానో డీఏపీ ఎరువుల వాడకాన్ని ప్రోత్సహించాలని ఆదేశించారు. వ్యవసాయ అవసరాల్లో డ్రోన్ వినియోగంపై యువతకు అవగాహన పెంచేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. పామాయిల్ అంతర పంటల సాగు చేయాలని సూచించారు. డీసీసీబీల ద్వారా ఎకరానికి రూ.40వేలు వరకు పంటరుణాలు అందించాలని సూచించారు. రైతులకు ఇచ్చే సాంకేతిక సూచనలు, సమాచారాన్ని సోషల్ మీడియాల్లో విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. నిరంతరం రైతులకు శిక్షణ, వ్యవసాయ సాంకేతిక సమాచారం, ప్రకటనలపై దృష్టి సారించాలన్నారు. నకిలీ విత్తన పంపిణీ దారులపై కఠినచర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో రైతుబంధు సమితి రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి, వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్‌రావు, వివిధ కార్పొరేషన్ల చైర్మెన్లు కొండబాల కోటేశ్వరరావు, మారం గంగారెడ్డి, కొండూరు రవీందర్‌రావు, సాయిచంద్, తిప్పన విజయసింహారెడ్డి, మచ్చా శ్రీనివాస్‌రావు, రాజావరప్రసాద్‌రావు, రామకృష్ణారెడ్డి, ఉద్యానశాఖ డైరెక్టర్ హన్మంతరావు, వ్యవసాయ శాఖ ప్రత్యేక కమీషనర్ హన్మంత్, వీసీ నీరజా ప్రభాకర్, మార్కెటింగ్ డైరెక్టర్ లక్ష్మీబాయి, రిజిస్ట్రార్ సుధీర్ కుమార్, ఎండీలు కేశవులు, యాదిరెడ్డి, సురేందర్, జితేందర్ రెడ్డి, రాములు, మురళీధర్, అరుణ, జేమ్స్ కల్వల తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్సీ జాఫ్రీ పదవి విరమణ

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ జాఫ్రీ పదవి విరమణ పొందారు. సోమవారం శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి తన చాంబర్‌లో శాలువా కప్పి సత్కరించారు. ఎమ్మెల్సీగా జాఫ్రీ చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా గుత్తామాట్లాడుతూ దాదాపు 13 ఏండ్లపాటు జాఫ్రీ ఎమ్మెల్సీగా నిబద్ధతతో సేవలు అందించారని తెలిపారు. ప్రభుత్వానికి మంచి సలహాలు సూచనలు చేస్తూ సభ సజావుగా నడవడంలో నిర్మాణాత్మక పాత్ర పోషించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ చైర్మెన్ బండ ప్రకాష్, అసెంబ్లీ కార్యదర్శి డాక్టర్ నరసింహాచార్యులు, టీఆర్ఎస్ఎల్పీ సెక్రెటరీ రమేష్ రెడ్డి ఉన్నారు.

వెయ్యి రూపాయల వేతన పెంపు కంటి తుడుపు చర్యే

- ఏపీలో మాదిరిగా రూ.21 వేల వేతనమివ్వాలి
- తెలంగాణ మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయిస్ యూనియన్ డిమాండ్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

మున్సిపల్ కార్మికులకు రూ.1000 మేర వేతనం పెంచుతున్నట్టు సీఎం కేసీఆర్ గొప్పగా ప్రకటించడం సరిగాదనీ, అది కంటి తుడుపు చర్యే అని తెలంగాణ మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయిస్ యూనియన్(సీఐటీయూ అనుబంధం) తెలిపింది. ఆంధ్రప్రదేశ్‌లో మాదిరిగా మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం రూ.21 వేలు ఇవ్వాలనీ, వారిని పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆ యూనియన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పాలడుగు భాస్కర్, జనగాం రాజమల్లు ఒక ప్రకటన విడుదల చేశారు. మొదటి పీఆర్సీలో కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు బేసిక్ పే రూ.19 వేలుగా నిర్ణయించి చెల్లించాలని సూచించగా..రూ.15,600 వేతనంగా నిర్ణయిస్తూ జీవో 60 విడుదల చేశారని తెలిపారు. పీఆర్సీ నిర్ణయించిన వేతనంలో భారీగా కోతలు పెట్టి ప్రస్తుతం నామమాత్రంగా వెయ్యి రూపాయల వేతనం పెంచడం కంటి తుడుపు చర్యే అని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం మున్సిపాల్టీల్లో పనిచేసే కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు.

రోడ్ల మరమ్మతుల పనుల్లో వేగం పెంచాలి : మంత్రి ప్రశాంత్ రెడ్డి

నవతెలంగాణ-హైదరాబాద్

రాష్ట్రంలోని ఆర్ అండ్ బీ రోడ్ల మరమ్మతుల పనుల్లో వేగం పెంచాలని ఆ శాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం తెలంగాణ కొత్త సెక్రటేరియట్‌లో ఆర్ అండ్ బీ ఉన్నతాధికారులతో నిర్వహించిన తొలి సమీక్ష చేపట్టారు. రాష్ట్ర వ్యాప్తంగా అధిక వర్షాలతో దెబ్బతిన్న 1172 పీరియాడికల్ రెన్యువల్ రోడ్ల మరమ్మతుల పనుల కోసం సీఎం కేసీఆర్ రూ. 2858 కోట్లు మంజూరు చేశారని తెలిపారు. ఈ రోడ్ల మరమ్మతులపై సీఎం ప్రత్యేక దృష్టి సారించారని చెప్పారు. నిర్ణీత గడువులోగా ప్రణాళిక ప్రకారం పనులు పూర్తి కావాలని సూచించారు. ఇప్పటికే 518 కోట్లతో 1393 కిలోమీటర్ల పొడవు గల రోడ్ల మరమ్మతులు పూర్తి చేశామన్నారు. రూ. 1,223 కోట్ల విలువైన 455 రోడ్ల పనులు మొత్తం 2,700 కిలోమీటర్ల మేర వచ్చే 45 రోజుల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. రాష్ట్ర వ్యాప్తంగా రోడ్ల మరమ్మతులు పనులు 60 వర్క్ ఏజెన్సీలు పని చేస్తున్నాయని, ప్రతీ ఏజన్సీతో క్షేత్ర స్థాయిలో సమీక్షించి నిర్ణీత గడువులోగా పూర్తయ్యేలా చూడాలని స్పష్టం చేశారు. పనులు పూర్తయితే రోడ్లు అద్దంలా తయారవుతాయని చెప్పారు. ఈ సమీక్షలో ఎల్లారెడ్డి ఎమ్మెల్యే జాజాల సురేందర్, తాండూర్ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి, ఆర్ అండ్ బీ కార్యదర్శి శ్రీనివాస రాజు ,ఈఎన్సీ రవీందర్‌రావు, డీసీ దివాకర్, ఎస్.ఈ వసంత్ నాయక్ ఇతర ఆర్ అండ్ బీ అధికారులు పాల్గొన్నారు.

సుప్రీంకోర్టు ఆదేశాలను ఆహ్వానిస్తున్నాం

రైట్ టు ఫుడ్ క్యాంపెయిన్ వెల్లడి

- వలస కార్మికులకు రేషన్ కార్డులు అందించాలని
- ఇప్పటికే ఆదేశించిన సర్వోన్నత న్యాయస్థానం



న్యూఢిల్లీ: ఈ-శ్రామ్ పోర్టల్‌లో నమోదైన వలస, అసంఘటిత కార్మికులకు రేషన్ కార్డులు అందించాలన్న సుప్రీంకోర్టు ఆదేశాలను రైట్ టు ఫుడ్ క్యాంపెయిన్ స్వాగతించింది. ఈ మేరకు ఒక ప్రకటనలో పేర్కొన్నది. ఏప్రిల్ 20, 2023న 'వలస కార్మికులకు సంబంధించిన సమస్యలు మరియు కష్టాలు' కేసులో ఈ ఉత్తర్వు ఆమోదించబడింది.

ప్రస్తుతం, 28.60 కోట్ల మంది వలసదారులు, అసంఘటిత కార్మికులు ఈ-శ్రామ్ పోర్టల్‌లో నమోదు చేయబడ్డారు. అందులో 20.63 కోట్ల మంది రేషన్ కార్డ్ డేటాపై నమోదు చేసుకున్నారు. అయితే, రేషన్ కార్డులు లేకపోవడంతో చాలా మంది వలస, అసంఘటిత కార్మికులు, వారి కుటుంబాలు జాతీయ ఆహార భద్రతా చట్టం కింద సబ్సిడీ ఆహార ధాన్యాలు మరియు ఇతర పథకాలను కోల్పోయారు. ఈ సమస్యను పరిష్కరించడానికి ఈ-శ్రామ్ పోర్టల్‌లో నమోదు చేసుకున్న 8 కోట్ల మంది ప్రజలకు జాతీయ ఆహార భద్రతా చట్టం కింద రేషన్ కార్డులు జారీ చేయాలని అన్ని రాష్ట్ర, కేంద్ర పాలిత (యూటీ) ప్రభుత్వాలను సుప్రీంకోర్టు ఆదేశించింది.

ఈ-శ్రామ్‌లో నమోదైన రేషన్ కార్డు లేని 8 కోట్ల మంది వలస, అసంఘటిత రంగ కార్మికులకు రేషన్ కార్డులు జారీ చేసేందుకు అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు వెంటనే కసరత్తు చేపట్టాలని రైట్ టు ఫుడ్ క్యాంపెయిన్ డిమాండ్ చేసింది. వలస, అసంఘటిత రంగ కార్మికులందరికీ ఎటువంటి ఆదాయ ప్రమాణాలతో సహా సంక్లిష్టమైన చేరిక, మినహాయింపు ప్రమాణాలు లేకుండా ప్రజా పంపిణీ వ్యవస్థ (పీడీఎస్)లో మార్పు తీసుకురావాలన్నారు.

తాజాగా ప్రచురించిన జనాభా లెక్కల ప్రకారం జాతీయ ఆహార భద్రతా చట్టం కింద కవరేజీని నవీకరించాలని గమనించడం ముఖ్యం. అయితే, 2021 జనాభా గణన నిరవధికంగా వాయిదా వేయబడింది. దీనికి సంబంధించి ఎలాంటి తేదీనీ తెలియజేయలేదు. ఇప్పటికే రేషన్ కార్డులు జారీ చేయవలసిన 10 కోట్ల మందికి పైగా ప్రజలు ఆహార భద్రత పరిధికి దూరంగా ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది.

ఈ వ్యక్తులు సమాజంలో అత్యంత ఆర్థికంగా బలహీనంగా ఉన్న వర్గాలలో ఉన్నారనీ, వారిని జాతీయ ఆహార భద్రతా చట్టం పరిధిలో తప్పనిసరిగా చేర్చాలని రైట్ టు ఫుడ్ క్యాంపెయిన్ నొక్కి చెప్పింది. సుప్రీంకోర్టు తీసుకున్న ఈ నిర్ణయం కోవిడ్-19 మహమ్మారి నేపథ్యంలో జీవనం సాగించేందుకు కష్టపడుతున్న లక్షలాది మంది వలస, అసంఘటిత కార్మికులకు ఉపశమనం కలిగిస్తుందని సామాజిక కార్యకర్తలు, నిపుణులు భావిస్తున్నారు.

గురుకులాలకు ప్రత్యేక కార్యదర్శిని నియమించాలి

లేదంటే పెద్ద ఎత్తున ఉద్యమం : మంత్రి కొప్పులకు పీపీఎల్ వినతిపత్రం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

వచ్చే విద్యాసంవత్సరం ప్రారంభమయ్యేలోపు గురుకులాలకు ప్రత్యేక కార్యదర్శిని నియమించాలని ప్రొగ్రెసివ్ పేరెంట్స్ లీగ్ (పీపీఎల్) డిమాండ్ చేసింది. ఈ మేరకు సోమవారం పీపీఎల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.గోపాలస్వామి, రాష్ట్ర నాయకులు గూడెం అంజయ్య సాంఘిక సంక్షేమశాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. అధికారుల పర్యవేక్షణలోపం కారణంగా గత రెండేండ్లుగా గురుకులాల్లో విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. ఇదే విషయాన్ని ఇప్పటికే ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చినప్పటికీ మార్పు కనిపించడం లేదని



పేర్కొన్నారు. అందువల్ల గురుకులాలకు ప్రత్యేక కార్యదర్శిని నియమించాలని కోరారు. లేదంటే విద్యార్థుల భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తారని హెచ్చరించారు. షేక్‌పేటలో బ్యాడ్మింటన్ స్టేడియం నిర్మించారనీ, దానిలో ఎలాంటి క్రీడలు నిర్వహించడం లేదంటూ గతంలో చేసిన వినతికి కూడా ఫలితం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై కూడా చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం గోపాలస్వామి మీడియాతో మాట్లాడుతూ, డిమాండ్లను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానంటూ మంత్రి హామీ ఇచ్చారని వివరించారు.

బీసీ, ఎంబీసీ యాక్షన్ ప్లాన్ అమలుకు చర్యలు : మంత్రి గంగుల కమలాకర్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

బీసీ, ఎంబీసీ కార్పొరేషన్ల ద్వారా అందించే రూ.603 కోట్ల ఆర్థిక సాయానికి సంబంధించిన యాక్షన్ ప్లాన్ మొదలైందని బీసీ సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం హైదరాబాద్‌లోని బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో బీసీ ఆత్మగౌరవ భవనాల పురోగతిపై ఆ శాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం, మహాత్మాజ్యోతిరావు పూలే వెనుకబడిన గురుకులాల సొసైటీ కార్యదర్శి మల్లయ్య భట్టుతో కలిసి మంత్రి ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వెనుకబడిన వర్గాలకు వేల కోట్ల విలువైన స్థలాల్లో బీసీ ఆత్మగౌరవ భవనాలు నిర్మిస్తున్నదని తెలిపారు. వీటిని సకల హంగులతో ఆయా కులాల ఆత్మగౌరవాన్ని ప్రతిఫలించేలా నిర్మించాలనీ, మౌలిక వసతుల కోసం విద్యుత్, హెచ్ఎండీఏ, వాటర్ వర్క్స్ తో నిరంతరం సంప్రదింపులు జరుపుతూ వేగంగా పనులు జరిగేలా చూడాలని అధికారులకు సూచించారు. ఎంజేపీ విద్యార్థులు అత్యున్నత ప్రతిభ కనబరుస్తున్నారనీ, జేయీయీ మెయిన్స్ క్వాలిఫై అయిన విద్యార్థులకు తదుపరి అడ్వాన్స్ శిక్షణ అందించాలని ఆదేశించారు.

కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణను ఉపసంహరించుకోవాలి

- నిరుద్యోగ విద్యార్థి జేఏసీ డిమాండ్

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణను తక్షణమే ఉపసంహరించుకోవాలని నిరుద్యోగ విద్యార్థి జేఏసీ డిమాండ్ చేసింది. ఈమేరకు సోమవారం ఉస్మానియా యూనివర్సిటీ లైబ్రరీ వద్ద జేఏసీ చైర్మెన్ భీంరావునాయక్, నాయకులు ఈశ్వర్‌లాల్, మేడ శ్రీను నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా భీంరావునాయక్ మాట్లాడుతూ నూతన సచివాలయం ప్రారంభం సందర్భంగా కేసీఆర్ చేసిన తొలి సంతకం ఒక బూటకమని పేర్కొన్నారు. 2014 నుంచి జేఎల్, డీఎల్ పాలిటెక్నిక్ లెక్చరర్లు, ఇతర ప్రభుత్వ 10శాఖల్లోని 40 విభాగాల్లో పని చేస్తున్న ఉద్యోగులను క్రమబద్ధీకరిస్తామనడం నిరుద్యోగ విద్యార్థులకు అన్యాయం చేయడమేనని తెలిపారు. నోటిఫికేషన్లు వేయకుండా కాలయాపన చేసి నిరుద్యోగుల జీవితాల్లో చెలగాటమాడుతున్నారని విమర్శించారు. సురేష్ నాయక్, గిరి, వినోద్‌తోపాటు నిరుద్యోగ విద్యార్థులు పాల్గొన్నారు.

ఇంధన పొదుపులో తెలంగాణ భేష్ నిటిఅయోగ్ ప్రశంస

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

ఇంధన పొదుపులో రాష్ట్రం అనుసరిస్తున్న విధానాలు భేషుగ్గా ఉన్నాయని నిటి అయోగ్ ప్రసంసించినట్టు తెలంగాణ రాష్ట్ర పునరుత్పాదక శక్తి అభివద్ధి సంస్థ (రెడ్కో) చైర్మెన్ వై సతీష్ రెడ్డి తెలిపారు. రెడ్కో తీసుకొచ్చిన ఎనర్జీ కన్జర్వేషన్ బిల్డింగ్ కోడ్ (ఈసీబీసీ) అమలు ఆచరణయోగ్యమని కొనియాడిందన్నారు. మూడేండ్లలో 336 మెగావాట్ల విద్యుత్తు ఆదా చేశామని చెప్పారు. ఈసీబీసీ నిర్ణయాన్ని పటిష్ఠంగా అమలు చేసినందుకు గాను నిటిఅయోగ్ దీనిని బెస్ట్ ప్రాక్టీసింగ్‌గా గుర్తించిందని వివరించారు. ప్రభుత్వం నిర్మించే అన్ని భవనాల్లో ఈసీబీసీ అమలు నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవడాన్ని బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫిషియన్సీ గుర్తించి జాతీయస్థాయిలో అవార్డును అందజేసిందని తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్, పురపాలకశాఖ మంత్రి కేటీఆర్‌ల చొరవ, ఇంధనశాఖ ప్రత్యేక కార్యదర్శి సునీల్‌శర్మ దిశానిర్దేశంలో ఈ ఘనత సాధ్యమైందని చెప్పారు. విద్యుత్ పొదుపులో భాగంగా దేశంలోనే మొదటిసారిగా కూల్‌రూఫ్ పాలసీని తీసుకొచ్చామన్నారు. రెడ్కో సంస్థ నూతన భవనాన్ని పూర్తి ఇంధన పరిరక్షణ విధానాలతో, నెట్ జీరో గ్రీన్ బిల్డింగ్‌గా నిర్మిస్తున్నామనీ, త్వరలోనే ఇది అందుబాటులోకి వస్తుందని వివరించారు.

భద్రతకు ప్రాధాన్యత ఇవ్వండి

- ద.మ.రైల్వే జీఎమ్ అరుణ్‌కుమార్ జైన్ ఆదేశాలు

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో



రైల్వే కార్యకలాపాలు సమర్థవంతంగా నిర్వహించాలంటే భద్రతకు తొలి ప్రాధాన్యత ఇవ్వాలని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్ అన్నారు. రైళ్ల రాకపోకలకు అంతరాయం లేకుండా నాన్-ఇంటర్‌లాకింగ్, ట్రాఫిక్ బ్లాక్, పవర్ బ్లాక్ పనులను చేపట్టాలని చెప్పారు. సోమవారంనాడిక్కడి రైల్ నిలయంలో జోన్ పరిధిలో చేపట్టాల్సిన భద్రతా చర్యలపై సమీక్షా సమావేశాన్ని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించారు. విజయవాడ, గుంతకల్, గుంటూరు, సికింద్రాబాద్, హైదరాబాద్, నాందేడ్ డివిజన్లకు చెందిన డివిజనల్ రైల్వే మేనేజర్లు ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జీఎమ్ మాట్లాడుతూ ట్రాక్‌లపై తరచూ తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. అలాగే రైళ్ల వేగపరిమితులపైనా ఆయన పలు సూచనలు చేశారు. భద్రతా చర్యలు తీసుకుంటూనే రైళ్ల సగటు వేగాన్ని పెంచేలా వీలైన చోట్ల హెచ్చరిక సూచికలను తొలగించాలని చెప్పారు. జోన్ పరిధిలో జరుగుతున్న డబ్లింగ్, ట్రిపుల్ లైన్లు, విద్యుదీకరణ, స్టేషన్ల పునరభివృద్ధి పనులను నిర్ణీత కాలపరిమితి గడువులోపు పూర్తి చేయాలని ఆదేశించారు.

ప్రతికూల పరిస్థితుల్లోనూ చురుగ్గా ధాన్యం కొనుగోళ్లు

- నిధుల కొరత లేదు, వేగంగా చెల్లింపులు : మంత్రి గంగుల కమలాకర్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ప్రతికూల పరిస్థితుల్లోనూ ధాన్యం కొనుగోళ్లు చురుగ్గా కొనసాగుతున్నాయని పౌరసరఫరాలశాఖ మంత్రి గంగుల కమలాకర్ తెలిపారు. అకాల వర్షాల నేపథ్యంలో సోమవారం హైదరాబాద్‌లో ధాన్యం సేకరణపై మంత్రి సమీక్షించారు. నిధుల కొరత లేదనీ, చెల్లింపులు వేగంగా జరుగుతున్నాయని చెప్పారు. వర్షాలతో తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు వీలుగా బాయిల్డ్ చేయడానికి జిల్లాలకు ఆదేశాలు జారీ చేసినట్టు స్పష్టం చేశారు. మొత్తం 1.28 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యానికి అత్యవసర బాయిల్డ్ ఉత్తర్వులు ఇచ్చామనీ, సేకరణ జరుగుతున్న తీరుగానే వీటిని పెంచుతామని తెలిపారు. గతేడాది 3.23 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించగా, ఈ ఏడాది 7.51 లక్షల మెట్రిక్ టన్నులను సేకరించినట్టు మంత్రి వెల్లడించారు. ఐదు వేల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి 40 వేల మంది రైతుల నుంచి రూ.1,543 కోట్ల విలువైన 7.51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్నిసేకరిస్తున్నాయని తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో పౌరసరఫరాల శాఖ కమిషనర్ వి.అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వానికి ఆర్జేడీ కాంట్రాక్టు అధ్యాపకుల కృతజ్ఞతలు



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణ దస్త్రంపైన ముఖ్యమంత్రి కేసీఆర్ సంతకం చేయడంతోపాటు ఉత్తర్వులు జారీ చేయడం పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి ఆర్జేడీ కాంట్రాక్టు అధ్యాపకుల సంఘం కృతజ్ఞతలు తెలిపింది. రైతుబంధు సమితి అధ్యక్షులు పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం హైదరాబాద్‌లో సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆర్జేడీ కాంట్రాక్టు అధ్యాపకుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గాదె వెంకన్న మాట్లాడుతూ కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణ కల నెరవేరే క్రమంలో సీఎం కేసీఆర్, మంత్రులు టి హరీశ్‌రావు, పి సబితా ఇంద్రారెడ్డి, పల్లా రాజేశ్వర్‌రెడ్డి కృషి ఎన్నటికీ మరువలేమని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ జిల్లాల నుంచి ఆ సంఘం నాయకులు పాల్గొన్నారు.

కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణ చారిత్రాత్మకం

- సీఎం కేసీఆర్‌కు మంత్రి సబిత ధన్యవాదాలు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

విద్యాశాఖలోని 3,897 మంది కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరించడం చారిత్రాత్మకమని విద్యాశాఖ మంత్రి పి సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. సోమవారం నూతన సచివాలయంలో ముఖ్యమంత్రి కేసీఆర్‌ను మంత్రి కలిసి ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ ఆవిర్భవించిన తర్వాత సీఎం కేసీఆర్ నాయకత్వంలో గతంలో కాంట్రాక్టు అధ్యాపకులకు వేతనాలు పెంచిన విషయాన్ని ఆమె గుర్తు చేశారు. గతంలో ఏడాదికి పది నెలల వేతనం ఇస్తే కేసీఆర్ ఏడాదికి 12 నెలలకు వేతనాలు ఇచ్చేలా చర్యలు తీసుకున్నారని పేర్కొన్నారు. చరిత్రలోనే రెగ్యులర్ ఉద్యోగులతో పాటు కాంట్రాక్టు ఉద్యోగులకు కూడా పీఆర్సీని వర్తింపజేసిన ఘనత ఈ ప్రభుత్వానికే దక్కిందని తెలిపారు.

హైమావతి, సత్య శారదాలకు అత్మీయ వీడ్కోలు

- సీసీఎల్‌ఏ గోపి, స్పెషల్ ఆఫీసర్ సంగ్వాన్‌కు ఆహ్వానం

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

సీసీఎల్ఏ కార్యదర్శి హైమావతి, స్పెషల్ ఆఫీసర్ సత్యశారదలకు ఉద్యోగులు ఆత్మీయ వీడ్కోలు పలికారు. నూతన కార్యదర్శి గోపి, స్పెషల్ ఆఫీసర్ ఆశిష్ సంగ్వాన్‌లకు ట్రెసా తరపున ప్రత్యేక ఆహ్వానం పలికారు. ట్రెసా సీసీఎల్ఏ యూనిట్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో రెవెన్యూశాఖ ముఖ్యకార్యదర్శి నవీన్‌మిట్టల్ మాట్లాడుతూ బదిలీపై వెళ్లిన అధికారుల సేవలను కొనియాడారు. నూతనంగా వచ్చిన అధికారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రెసా అధ్యక్షులు వంగ రవీందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి కె.గౌతమ్‌కుమార్, సీసీఎల్ఏ యూనిట్ అధ్యక్షులు ఎల్లారెడ్డి, ట్రెసా అసోసియేట్ అధ్యక్షులు మన్నె ప్రభాకర్, ఆర్గనైజింగ్ సెక్రటరీలు శ్రీకాంత్‌రెడ్డి, నజీమ్‌ఖాన్, యూనిట్ కార్యదర్శి ముర్తుజా, పలువురు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

ఎడ్‌సెట్ దరఖాస్తు గడువు 6 వరకు పొడిగింపు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో బీఎడ్ కోర్సులో ప్రవేశాల కోసం నిర్వహించే ఎడ్‌సెట్-2023 దరఖాస్తు గడువును ఈనెల ఆరో తేదీ వరకు ప్రభుత్వం పొడిగించింది. ఈ మేరకు ఎడ్‌సెట్ కన్వీనర్ ఎ రామకృష్ణ సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఆలస్య రుసుం లేకుండా ఈనెల ఆరో తేదీ వరకు దరఖాస్తు చేయొచ్చని సూచించారు. ఈనెల 18న ఎడ్‌సెట్ రాతపరీక్షను నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఇతర వివరాలకు **https://edcet.tsche.ac.in** వెబ్‌సైట్‌ను సంప్రదించాలని సూచించారు.

బిజినెస్

జేపీ మోర్గాన్ చేతికి ఫస్ట్ రిపబ్లిక్ బ్యాంక్



వాషింగ్టన్ : అమెరికాలో రెండో అతిపెద్ద బ్యాంకింగ్ దిగ్గజం అయినా ఫస్ట్ రిపబ్లిక్ బ్యాంక్‌ను జేపీ మోర్గాన్ గ్రూప్ స్వాధీనం చేసుకుంది. ఇటీవల సిలికాన్ వ్యాలీ బ్యాంక్ తర్వాత ఫస్ట్ రిపబ్లిక్ బ్యాంక్ (ఎఫ్ఆర్‌బీ) దివాలా అంచునకు చేరింది. తాజా నిర్ణయంతో ఆ బ్యాంక్ అన్ని డిపాజిట్లు, ఆస్తులు ఇక నుంచి జేపీ మోర్గాన్ స్వాధీనంలోకి వెళ్తాయని కాలిఫోర్నియా డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫైనాన్సియల్ ప్రొటెక్షన్ అండ్ ఇన్నోవేషన్ వెల్లడించింది. ఈ విషయాన్ని అమెరికాలోని ది ఫెడరల్ డిపాజిట్స్ ఇన్స్యూరెన్స్ కార్పొరేషన్(ఎఫ్‌డిఐసి) కూడా ధృవీకరించింది. బ్యాంకుల వరుస మూసివేతతో అమెరికా ఆర్థిక వ్యవస్థ తీవ్ర సంక్షోభం వైపు పయనిస్తోంది. విత్త సంస్థల్లో ఆర్థిక స్థిరత్వం నెలకొనేలా అమెరికా ఫెడరల్ రిజర్వ్ అత్యవసర చర్యలు చేపడుతోంది. సోమవారం నుంచి అమెరికాలోని 8 రాష్ట్రాల్లోని 84 శాఖలను జేపీ మోర్గాన్ తెరువనుంది. ఫస్ట్ రిపబ్లిక్ బ్యాంక్ కోసం నిర్వహించిన వేలంలో పీఎన్‌సీ ఫైనాన్షియల్ సర్వీసు గ్రూప్, సిటిజన్ ఫైనాన్షియల్ సర్వీస్ గ్రూపు సహా జేపీ మోర్గాన్‌తో కూడా బిడ్లు దాఖలు చేసింది. ఈ పోటీలో జేపీ మోర్గాన్ ఆ బ్యాంక్‌ను దక్కించుకుంది. ఫస్ట్ రిపబ్లిక్ బ్యాంక్‌కు ఏప్రిల్ 13 నాటికి 229 బిలియన్ డాలర్ల ఆస్తులు ఉన్నాయి. వీటితో పాటు 103.9 బిలియన్ డాలర్ల డిపాజిట్లు కూడా ఉన్నాయి. ఈ ఏడాది ప్రారంభం నుంచి ఒక్కొక్కటిగా అమెరికన్ బ్యాంక్‌ల బలహీనతలు బయటపడుతున్నాయి. గడిచిన మార్చిలో ఫస్ట్ రిపబ్లిక్ బ్యాంక్ సహా సిల్వర్ గేట్ బ్యాంక్, సిలికాన్ వ్యాలీ బ్యాంక్ (ఎస్‌విబి), సిగ్నేచర్ బ్యాంక్‌లు దివాళా తీసిన విషయం తెలిసిందే. ఎఫ్ఆర్‌బీ నుంచి ఖాతాదారులు మార్చిలో సుమారు 100 బిలియన్ల డాలర్లు డిపాజిట్లను ఉపసంహరించుకున్నారు. గత వారం ఎఫ్ఆర్‌బీ షేర్లు 75 శాతం పడిపోయాయి.

రద్దు చేసిన బాకీలపై పీఎస్‌బీల దృష్టి

న్యూఢిల్లీ : రద్దు చేసిన మొండి బాకీల వసూళ్లకు ప్రభుత్వ రంగ బ్యాంక్‌లు ప్రత్యేక డ్రైవ్‌ను నిర్వహించడానికి సిద్ధం అవుతోన్నాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో కనీసం రూ.2 లక్షల కోట్లు వసూళ్లు చేయాలని పీఎస్‌బీలకు కేంద్ర ప్రభుత్వం సూచించిందని ఓ ఆంగ్ల పత్రిక రిపోర్ట్ చేసింది. 2021-22 ముందు ఆరేండ్లలో పీఎస్‌బీలు దాదాపు రూ.8.16 లక్షల కోట్ల మొండి బాకీలను రద్దు చేశాయి. 2022-23 మొదటి తొమ్మిది నెలల్లోనే ఏకంగా రూ.90,958 కోట్ల రుణాలను రద్దు చేసినట్టు ఆర్‌బిఐ గణంకాలు పేర్కొంటున్నాయి. రద్దు చేసిన రుణాలపై దృష్టి సారించాలని పీఎస్‌బీ అధికారులకు సూచనలు వెళ్లాయని ఓ అధికారి పేర్కొన్నారు. వీటి వసూళ్లకు రుణదాతలు తమ ప్రయత్నాలను వేగవంతం చేస్తున్నారని వెల్లడించారు. ఇచ్చిన అప్పులు ఇక తిరిగి రావనుకుని భావించినప్పుడు బ్యాంక్‌లు ఆయా రుణ ఖాతాలను రద్దు చేస్తాయి. అయినా కొన్ని సార్లు ట్రిబ్యునళ్లు, కోర్టులు, ఇతర మార్గాల్లో రికవరీ ప్రయత్నాలు కొనసాగిస్తుంటాయి.

లాట్ మొబైల్స్‌లో ఇక ఏసీలు లభ్యం



హైదరాబాద్ : తెలుగు రాష్ట్రాల్లోని మల్టీబ్రాండ్ మొబైల్స్ రిటైలర్ లాట్ మొబైల్స్ తమ స్టోర్లలో ఏసీలను కూడా అందుబాటులోకి తీసుకువచ్చినట్టు ప్రకటించింది. ఇప్పటికే ఈ సంస్థ స్మార్ట్ టీవీలు, ఫోన్లు, స్మార్ట్ వాచీలు, లాప్‌ట్యాప్‌లు, బ్రాండెడ్ యాక్సిసరీస్‌ను విక్రయిస్తోంది. ఏసీలలో పెరిగిన డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకుని తమ స్టోర్స్‌లో వొల్టాస్, లాయిడ్స్ తదితర పలు బ్రాండెడ్ ఏసీలను అందుబాటులోకి తెచ్చినట్లు పేర్కొంది. గత సంవత్సరంతో పోల్చితే ఈ ఏడాది ఏసీల కొనుగోళ్లలో 15-20 శాతం వృద్ధి ఉండొచ్చని ఆ రంగం మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు. ఏసీ కొనుగోలుపై అద్భుతమైన ఆఫర్లు అందిస్తున్నట్టు లాట్ మొబైల్స్ అధీకృత ప్రతినిధి యం అఖిల్ తెలిపారు. 45 శాతం వరకు తగ్గింపు, 20 శాతం వరకు క్యాష్ బ్యాక్ సహా ప్రతీ నెల ఈఎంఐ రూ.1,888 నుంచి ప్రారంభమువుతుందన్నారు. 90 నిమిషాల్లోనే ఉచిత హోం డెలివరీ సౌకర్యం కలదన్నారు.

హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ స్మార్ట్ సాథీ ప్రారంభం

ముంబయి : దేశంలోని అన్ని ప్రాంతాలకు బ్యాంకింగ్ ఉత్పత్తులు, సేవలను విస్తరించేందుకు వీలుగా హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ కొత్తగా స్మార్ట్ సాథీని ప్రారంభించినట్లు తెలిపింది. దీన్ని న్యూఢిల్లీలో ఆర్థిక సేవల కార్యదర్శి వివేక్ జోషి, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ గ్రూప్ స్టార్టప్ విభాగం హెడ్ స్మితా భగత్‌తో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆ బ్యాంక్ ఉన్నతాధికారులు ముకేశ్ బన్సాల్, దినేష్ లూత్రా, అజయ్ శర్మ పాల్గొన్నారు. ఆర్థిక అక్షరాస్యతకు హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ స్మార్ట్ సాథీ దోహదం చేయనుందని వివేక్ జోషి పేర్కొన్నారు. ఇది వ్యాపార కరస్పాండెంట్లు సాంప్రదాయకంగా ఖాతాలు తెరవడం, లావాదేవీలను నిర్వహించడాన్ని సులభం చేయనుందని ఆ బ్యాంక్ తెలిపింది.

ఏప్రిల్‌లో యూపీఐ రికార్డ్ లావాదేవీలు

న్యూఢిల్లీ : ప్రస్తుత ఏడాది ఏప్రిల్‌లో రికార్డ్ స్థాయిలో రూ.14.07 లక్షల కోట్ల విలువ చేసే 890 కోట్ల యూపీఐ లావాదేవీలు జరిగాయని నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పీసీఐ) వెల్లడించింది. ఇంతక్రితం మార్చిలో ఈ సంఖ్య రూ.14.05 లక్షల కోట్లతో 870 కోట్ల లావాదేవీలుగా ఉంది. ఏప్రిల్ చివరి మూడు రోజుల్లోనే రూ.1.37 లక్షల కోట్ల విలువ చేసే100 కోట్ల లావాదేవీలు జరిగాయని ఎన్‌పీసీఐ తెలిపింది.. 2022 ఏప్రిల్‌లో రూ.9.8 లక్షల కోట్ల విలువ చేసే 558 కోట్ల లావాదేవీలు చోటు చేసుకున్నాయి. ప్రతీ నెల యూపీఐ లావాదేవీలు పెరుగుతూ.. నూతన రికార్డ్‌లను నమోదు చేస్తున్నాయి.

ఎయిర్‌టెల్, బ్రిడ్జీపాయింటె జట్టు

న్యూఢిల్లీ : గ్లోబల్ ఛానెల్ పార్ట్‌నర్ ప్రోగ్రామ్‌లో భాగంగా బ్రిడ్జీపాయింటెతో భాగస్వామ్యం కుదుర్చుకున్నట్టు భారతీ ఎయిర్‌టెల్ సోమవారం ఓ ప్రకటనలో వెల్లడించింది. దీంతో భారత్, ఆఫ్రికా దేశాల్లో తమ డిజిటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్షర్ సొల్యూషన్స్‌కు బ్రిడ్జీపాయింట్ మద్దతును ఇవ్వనుందని తెలిపింది. ఈ ఒప్పందం తమ ఖాతాదారులు మరింత పెరగడానికి దోహదం చేయనుందని భారతీ ఎయిర్‌టెల్ గ్లోబల్ బిజినెస్ సిఇఒ వాణి వెంకటేష్ పేర్కొన్నారు.

హన్మకొండ ఘరానా మోసం

- ప్లాటు నాదేనంటూ కబ్జాదారుడు అక్రమ నిర్మాణం
- పోలీసుల సహకారంతో బాధితులకు ఇబ్బందులు
- 12 గంటల పాటు పోలీసు స్టేషన్‌లోనే బాధితులు

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

కుడా లేఅవుట్ ప్లాట్ నెంబర్‌తో ఘరానా మోసానికి పాల్పడిన కబ్జాదారుని భాగోతం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. బాధితులు శ్రీనివాస్, రాజ్యలక్ష్మీ దంపతులు తెలిపిన వివరాల ప్రకారం.. హన్మకొండ జిల్లా హనుమాన్ నగర్‌కు చెందిన ఆమంచ శ్రీనివాస్ తండ్రి నర్సింహరాములు హసన్‌పర్తికి చెందిన జన్ను కొమురయ్య తండ్రి గట్టయ్య వద్ద హసన్‌పర్తి శివారు సర్వే నెం.140/ఎ లో 363 చదరపు గజాల నాన్ లేఅవుట్ స్థలాన్ని 2005లో రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ నెంబర్ 1349 ద్వారా తేదీ:2.2.2005లో కొనుగోలు చేశారు. ఈ క్రమంలో నర్సింహరాములు 2006లో మృతి చెందాడు. అప్పటి నుంచి ఆ స్థలం ఖాళీగానే ఉండటంతో కబ్జాదారుడి కన్నుపడింది. వారి మధ్య కొంతకాలంగా గొడవలు జరుగుతుండగా 2009లో ఒకసారి, 2023 ఏప్రిల్ నెలలో మరోసారి సర్వే చేసి ప్రస్తుతం కబ్జాదారుడు నిర్మాణం చేస్తున్న భూమి సర్వే నెం.140లోనే ఉందని సర్వే అధికారులు తెలిపారు. ఈ క్రమంలో 140 సర్వే నెంబర్ స్థలానికి మార్కింగ్ కూడా చేసి హద్దులు నిర్ణయించారు. అయినా కబ్జాదారుడు పోలీసుల సహకారంతో స్థలాన్ని చేజిక్కించుకునేందుకు ప్రయత్నించాడు.

కార్పొరేట్లకు దోచిపెడుతున్న మోడీ

కార్మిక పక్షపాతి కేసీఆర్

- కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి
- 60 మందికి శ్రమశక్తి అవార్డులు ప్రదానం



నవతెలంగాణ- కల్చరల్

దేశ పబ్లిక్ సెక్టార్లు అమ్మేసి పెట్రోలు, డీజిల్, గ్యాస్ రేట్లు పెంచి అదానీ లాంటి కార్పొరేట్ శక్తులకు ప్రధాని మోడీ దోచిపెడుతున్నారని, సీఎం కేసీఆర్ మాత్రం కార్మిక పక్షపాతిగా ఉన్నారని కార్మిక, ఉపాధి కల్పన శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. హైదరాబాద్ రవీంద్రభారతిలో సోమవారం తెలంగాణ కార్మిక శాఖ ఆధ్వర్యంలో మేడే వేడుకలు నిర్వహించారు. ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్‌తో కలిసి మంత్రి మల్లారెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. 60 మందికి శ్రమశక్తి అవార్డులు అందజేశారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ.. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అదానీ ఆస్తులు అమాంతంగా పెరిగిపోయాయని, కార్మికుల ఉసురు నరేంద్ర మోడీకి తగులుతుందని అన్నారు. గతంలో కార్మికులు బతుకుదెరువు కోసం ఇతర రాష్ట్రాలకు వలసలు వెళ్లేవారని, తెలంగాణ రాష్ట్రంలో పరిస్థితి మారిందని చెప్పారు. తెలంగాణలో మల్టీ నేషనల్ కంపెనీలను నిర్మించడానికి అవకాశం కల్పించి అభివృద్ధి చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని, ఇతర రాష్ట్రాల కార్మికులే బతుకుదెరువు కోసం తెలంగాణకు వస్తున్నారని వివరించారు. కార్మికుల పనితనంతోనే రాష్ట్రం అద్భుతంగా మారిందన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించామని, త్వరలో ఆంధ్రప్రదేశ్‌లో పోలవరం ప్రాజెక్టు నిర్మించేది కూడా తామేనని చెప్పుకొచ్చారు. విశాఖ ఉక్కు పరిశ్రమను కాపాడే సత్తా కేసీఆర్‌కే ఉందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ కార్మిక పక్షపాతి అని, కార్మికులందరూ ఐక్యంగా ఉండి 2024లో కేసీఆర్‌ను ప్రధానమంత్రి చేయాలని కోరారు. కరోనా సమయంలో కార్మికులు ఎంతో ఇబ్బందులు ఎదుర్కొన్నారని, త్వరలో కార్మికులకు మంచి రోజులు వస్తాయని చెప్పారు. భవన నిర్మాణ రంగ కార్మికుల సంక్షేమ బోర్డులో రూ.18వేల కోట్ల ఫిక్స్‌డ్ డిపాజిట్స్ ఉన్నాయని, ఈ నిధులను కార్మికుల సంక్షేమానికి వినియోగిస్తామని చెప్పారు. భవన నిర్మాణ కార్మికులకు మోటారు సైకిళ్లు, కార్మికుల పిల్లలకు కేవీ స్కూళ్ల తరహాలో ప్రత్యేకంగా పాఠశాలలు, ఆస్పత్రులు, కార్మిక భవనాల నిర్మాణాల కోసం ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు.మంత్రి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. కార్మికులకు తెలంగాణ ప్రభుత్వం భరోసా కల్పించిందన్నారు. గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేసిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ ఎండీ దాన కిషోర్, కార్మిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ రాణి కుముదిని, అసంఘటిత రంగ కార్మికుల సంక్షేమ బోర్డు చైర్మెన్ దేవేందర్‌రెడ్డి, కార్మిక సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మేడే పోరాట స్ఫూర్తితో ఉద్యమాలు..:సారంపల్లి మల్లారెడ్డి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

మేడే పోరాట స్ఫూర్తితో ఉద్యమాలు నిర్వహించాలని ఏఐకేఎస్ సీనియర్ నాయకులు సారంపల్లి మల్లారెడ్డి చెప్పారు. సోమవారం హైదరాబాద్‌లోని రైతు సంఘం రాష్ట్ర కార్యాలయం ముందు మేడే సందర్భంగా ఎర్రజెండాను ఎగిరేసిన అనంతరం ఆయన మాట్లాడారు. హక్కులను సాధించుకునేందుకు సాగిన పోరాటమే మేడే అని చెప్పారు. నేటి పాలకులు నాడు పోరాడి సాధించుకున్న హక్కులకు విఘాతం కలిగిస్తున్నారన్నారు. ప్రజాస్వామిక విలువలకు నీళ్ళొదులుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 'ప్రపంచ కార్మికులారా ఏకంకండి..! అంటూ ఆనాడు కార్మిక వర్గం పిలుపునిస్తే..నేటి బీజేపీ పాలకులు ప్రజల్లో అనైక్యతను సృష్టించి, మత విద్వేషాలను రెచ్చగొట్టి, మతోన్మాద రాజ్యాన్ని నిర్మించేందుకు ఉవ్విళ్ళూరుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. దీనికి వ్యతిరేకంగా కార్మిక, కర్షక ఐక్యతతో వర్గ ఉద్యమాలను నిర్మించాలని పిలుపునిచ్చారు. రైతు సంఘం ప్రధాన కార్యదర్శి టి సాగర్ మాట్లాడుతూ రైతు, వ్యవసాయ కార్మిక సంఘాలు, సీఐటీయూల ఆధ్వర్యంలో వారం రోజుల పాటు మేడే వారోత్సవాలు నిర్వహించనున్నట్టు తెలిపారు. మోడీ అనుసరిస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టకపోతే..దేశ భవిష్యత్ అంధకారంలోకి నెట్టబడుతున్నదిని ఆందోళన వ్యక్తం చేశారు.సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ మాట్లాడుతూ చట్టాలను క్రోడీకరించే పేరుతో కార్పొరేట్ కంపెనీలకు అనుకూలంగా కార్మిక హక్కులను హరించడానికి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ల అమలుకు రాష్ట్రాలపై ఒత్తిడి తేవడం దుర్మార్గమని విమర్శించారు. వ్యవసాయ కార్మిక సంఘం కార్యాలయం ముందు ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకట్రాములు జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం ఉపాధ్యక్షులు నంద్యాల నర్సింహారెడ్డి, పి జంగారెడ్డి, ప్రొఫెసర్ అరిబండి ప్రసాదరావు, రాష్ట్ర నాయకులు భాగ్యలక్ష్మి, రాహుల్, వ్యసాయ కార్మిక సంఘం ఉపాధ్యక్షులు బి ప్రసాద్, మహిళా వింగ్ కన్వీనర్ బి పద్మ, రాష్ట్ర నాయకులు అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

గెజిటెడ్ అధ్యాపకుల సంఘం ప్రధాన కార్యదర్శిగా సురేందర్‌రెడ్డి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్



తెలంగాణ ప్రభుత్వ కళాశాలల గెజిటెడ్ అధ్యాపక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ కడారు సురేందర్ రెడ్డి మూడోసారి ఎన్నికై హ్యాట్రిక్ విజయాన్ని సాధించారు. ఆదివారం ఆ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యుల ఎన్నికలను నిర్వహించారు. ఇందులో సురేందర్ రెడ్డి ప్యానెల్ భారీ మెజార్టీతో విజయాన్ని సాధించింది. రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులుగా గోపి, ఉపాధ్యక్షులుగా జె చిన్నా, ఆర్థిక కార్యదర్శిగా రమేష్‌గౌడ్, మహిళా కార్యదర్శిగా ఈ పావని, ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులుగా ఐ వాణి, ఎల్ మహేష్, మల్టీ జోన్-1 సెక్రటరీగా జె శంకరయ్య, మల్టీ జోన్-2 సెక్రటరీగా కె తిరుపతయ్య ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారులుగా విద్యాధర్, భూపాల్ రెడ్డి, కె శ్రీనివాస్ వ్యవహరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సురేందర్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రభుత్వ కళాశాలల్లో పనిచేస్తున్న అధ్యాపకులందరూ తనను మూడోసారి ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న జూనియర్ లెక్చరర్ల సర్వీస్ లెక్కింపునకు సంబంధించి త్వరలోనే ప్రభుత్వం నుంచి ఉత్తర్వులను సాధిస్తామని వివరించారు. కండిషనల్ ప్రమోటీస్‌కి సంబంధించి మినహాయింపు ఉత్తర్వులు కూడా త్వరలోనే రానున్నాయని చెప్పారు.

టీఎస్‌పీఎస్సీ పేపర్ లీక్‌లో ఇంటరాగేషన్

- చైర్మెన్ జనార్ధన్‌రెడ్డి, కార్యదర్శి అనితా రామచంద్రన్‌లను సుధీర్ఘంగా విచారించిన ఈడీ

నవ తెలంగాణ-ప్రత్యేక ప్రతినిధి

రాష్ట్రంలో సంచలనం రేపిన టీఎస్‌పీఎస్సీ పేపర్ లీక్ కేసులో సంస్థ చైర్మెన్ జనార్ధన్‌రెడ్డి, కార్యదర్శి అనితా రామచంద్రన్‌లను ఎన్‌ఫోర్సుమెంట్ డైరెక్టరేట్ అధికారులు సోమవారం సుదీర్ఘంగా విచారించారు. టీఎస్‌పీఎస్సీ పేపర్ లీక్ లో పెద్ద ఎ త్తున విదేశీ విద్యార్థులు కూడా ఈ పేపర్‌ను విక్రయించడం ద్వారా భారీ ఎత్తున మనీ లాండరింగ్ జరిగినట్టు ఈడీ అనుమానిస్తోంది. ఈ కోణంలో ఇప్పటి వరకు ఈ కేసును విచారిస్తున్న రాష్ట్ర సిట్ విభాగం నుంచి కొంత సమాచారాన్ని కోర్టు ద్వారా సేకరించిన ఈడీ అధికారులు దాని ఆధారంగా తదుపరి దర్యాప్తును ముందుకు కొనసాగిస్తున్నారుయ ఈ నేపథ్యంలోనే టీఎస్‌పీఎస్సీ చైర్మన్ జనార్ధన్‌రెడ్డి, కార్యదర్శి అనితా రామచంద్రన్‌లను కూడా విచారించాలని నిర్ణయించి వారిద్దర్ని పిలిచినట్టు సమాచారం.మధ్యాహ్నం నుంచి పేపర్ లీక్‌కు గల కారణాలు, అవి ఎలా చేతులు మారాయి, నిందితుల చేతికి ఎలా చిక్కాయి.. తదితర కోణాల నుంచి విచారణ జరుపుతున్నట్టు తెలిసింది. ముఖ్యంగా ఇది వరకే ఈ కేసులో అరెస్టయిన నిందితులు ప్రవీణ్, కంప్యూటర్ అనలిస్టు రాజశేఖరరెడ్డిలను విచారించినప్పుడు తేలిన అంశాలను కూడా ఈ ఇద్దరు అధికారుల ముందు ఉంచి ప్రశ్నించారని తెలిసింది.ప్రధానంగా జనార్ధన్‌రెడ్డి పీఏ గా కూడా వ్యవహరించిన ప్రవీణ్‌కు టీఎస్‌పీఎస్సీలో అంత స్వేచ్ఛను ఎందుకు ఇచ్చారు అని ప్రశ్నించినట్టు తెలిసింది.

మేడే పురస్కరించుకొని ప్రతినబూనాలి

ప్రజా, కార్మిక అనుకూల విధానాల కోసం పోరాటం

- సీఐటీయూ అఖిల భారత అధ్యక్షురాలు కె. హేమలత



న్యూఢిల్లీ : మేడే సందర్భంగా హక్కుల కోసం, ప్రజా, కార్మిక అనుకూల విధానాల కోసం పోరాటాలు ఉధృతం చేసేందుకు ప్రతినబూనాలని సీఐటీయూ అఖిల భారత అధ్యక్షురాలు కె.హేమలత పిలుపునిచ్చారు. అంతర్జాతీయ కార్మిక దినోత్సవం (మేడే) సందర్భంగా సోమవారం నాడిక్కడ సీఐటీయూ కేంద్ర కార్యాలయం (బీటీఆర్ భవన్)లో ఆ సంఘం అఖిల భారత అధ్యక్షురాలు కె. హేమలత సీఐటీయూ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పి.రామమూర్తి భవన్‌లో అఖిల భారత రోడ్డు ట్రాన్స్‌పోర్టు వర్కర్స్ ఫెడరేషన్ (ఏఐఆర్‌టీడబ్ల్యూఎఫ్) ప్రధాన కార్యదర్శి ఆర్.లక్ష్మయ్య జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హేమలత మాట్లాడుతూ సీఐటీయూ తరపున దేశంలోని కార్మికులకు, అంతర్జాతీయ కార్మిక వర్గానికి, శ్రమ జీవులకు శుభాకాంక్షలు తెలిపారు. మేడే అంటే ఎనిమిది గంటల పని విధానానికి ఒక దిక్సూచీ అని, కార్మిక వర్గం సుదీర్ఘ పోరాటం, త్యాగాలతో ఎనిమిది గంటల పని విధానం వచ్చిందని అన్నారు. 1886 కంటే ముందే ఎనిమిది గంటల పని విధానం ఉండేదనీ, కానీ దేశంతో పాటు ప్రపంచంలో ఇప్పుడు కార్మిక వర్గం దాడికి గురవుతుందని తెలిపారు. కార్మిక చట్టాలను రద్దు చేస్తూ పని గంటలు పెంచుతూ 2020లో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం లేబర్ కోడ్‌లను ఆమోదించిందనీ, దీనికి అనుగుణంగా రాష్ట్రాలు చట్టాలు చేస్తున్నాయని విమర్శించారు. పని గంటలు మాత్రమే కాకుండా, సంఘం పెట్టుకొనే హక్కు వంటి అన్ని కార్మిక హక్కులు దాడికి గురవుతున్నాయని తెలిపారు. తమ లాభాలను రక్షించుకునేందుకు, సంక్షోభాల నుండి బయటపడేందుకు కార్మిక హక్కులపై దాడి తప్ప మరొక మార్గం లేదని పెట్టుబడిదారీ వర్గం భావిస్తోందని అన్నారు. యూరప్, లాటిన్ అమెరికా, యూఎస్ఏ, పారిస్, ఫ్రాన్స్, ఆఫ్రికాతో సహా ప్రపంచ వ్యాప్తంగా కార్మిక వర్గం పోరాటాలు చేస్తోందని పేర్కొన్నారు. మన దేశంలో కూడా కార్మికులు పోరాట బాట పట్టారని, కార్మికులే కాకుండా రైతులు కూడా ఉద్యమిస్తున్నారని తెలిపారు. హక్కుల పరిరక్షణ, ఎనిమిది గంటల పని వంటి డిమాండ్లపై పోరాటాలు బలోపేతం చేయాలని పిలుపు ఇచ్చారు. ఈ పోరాటాలు కేవలం డిమాండ్ల సాధన కోసమే కాదని, పెట్టుబడిదారీ వ్యవస్థ విధానాల మార్పు కోసమని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు ఉపాధ్యక్షులు జెఎస్ మజుందర్, అమితవ్ గుహ, ఆర్.లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.



ఢిల్లీ లో శరవేగంగా బీఆర్ఎస్ కేంద్ర కార్యాలయం

- పనులను పరిశీలించిన మంత్రి వేముల, ఎంపీ సంతోష్

నవతెలంగాణ- న్యూఢిల్లీ బ్యూరో

బీఆర్ఎస్ అధినేత ముఖ్యమంత్రి కేసిఆర్ గారి ఆదేశాల మేరకు...దేశ రాజధాని న్యూఢిల్లీలోని వసంత్ విహార్ లో నిర్మిస్తున్న బీఆర్ఎస్ పార్టీ కేంద్ర కార్యాలయం ఫినిషింగ్ వర్క్స్ ను సోమవారం నాడు రాజ్యసభ సభ్యులు జోగినపల్లి సంతోష్ కుమార్ తో కలిసి రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి పరిశీలించారు. నిర్మాణ సంస్థకు పలు సూచనలు చేసారు.

కొనసాగుతున్న రెజ్లర్ల ఆందోళన

- తమిళనాడు సీఎం ఎంకె స్టాలిన్ మద్దతు

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

రెజ్లింగ్ సమాఖ్య అధ్యక్షుడు, బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషన్ సింగ్‌ను అరెస్టు చేయాలని దేశంలోని అగ్రశ్రేణి రెజ్లర్లు చేస్తున్న ఆందోళనకు తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ మద్దతు తెలిపారు. మల్లయోధుల నిరసన తొమ్మిదో రోజుకు చేరింది. సోమవారం జంతర్ మంతర్ వద్ద జరిగే ఆందోళనకు వివిధ సంఘాలు, నేతలు మద్దతు తెలుపుతున్నాయి. మాజీ క్రికెటర్, మాజీ మంత్రి నవజ్యోత్ సింగ్ సిద్ధూ మద్దతు తెలిపారు. ఇండియన్ ఉమెన్స్ ప్రెస్ క్రాప్స్ (ఐడబ్ల్యూపీసీ) మద్దతు తెలిపింది. రెజ్లింగ్ సమాఖ్య అధ్యక్షుడి హోదాలో ఉన్న బ్రిజ్ భూషణ్‌ను తక్షణమే ప్రశ్నించాలని, అరెస్టు చేయాలని ఆటగాళ్లు డిమాండ్ చేస్తున్నారు. ప్రాథమిక విచారణ జరిపి కేసు నమోదు చేసిన తర్వాత విచారణలో జాప్యంపై పోలీసులు వివరణ ఇవ్వడం లేదని విమర్శించారు. బ్రిజ్ భూషణ్‌ను అరెస్టు చేయకుండా ఆందోళన నుంచి వెనక్కి తగ్గేది లేదని స్పష్టం చేశారు. కాగా, జంతర్‌మంతర్‌లో తమ నిరసనను కొనసాగిస్తున్న మల్లయోధులు విలేకరుల సమావేశంలో ఎన్నికల లక్ష్యంతో ఆందోళన చేయడం లేదని స్పష్టం చేశారు.

అకాల వర్షాలు..కరెంటుతో జాగ్రత్త

- సమీక్షా సమావేశంలో మంత్రి జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

రాష్ట్రంలో కురుస్తున్న అకాల వర్షాలతో పంట నష్టంతో పాటు చెట్లు కూలి కరెంటు స్తంబాలపై పడి విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతున్నదని విద్యుత్ శాఖ మంత్రి జీ జగదీశ్‌రెడ్డి అన్నారు. సోమవారంనాడాయన సచివాలయంలో విద్యుత్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సునీల్‌శర్మ, టీఎస్‌ట్రాన్స్‌కో, జెన్‌కో సీఎమ్‌డీ దేవులపల్లి ప్రభాకరరావు, టీఎస్ఎస్పీడీసీఎల్ సీఎమ్‌డీ జీ రఘుమారెడ్డితో రాష్ట్రంలో కురుస్తున్న అకాల వర్షాలు, విద్యుత్ సరఫరా, విద్యుత్ శాఖకు జరుగుతున్న నష్టంపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎక్కడెక్కడ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు, స్తంబాలు, వైర్లు దెబ్బతిన్నాయనే వివరాలను అధికారులు మంత్రికి వివరించారు. ఆపరేషన్స్ అండ్ మెయిటెనెన్స్ సిబ్బంది 24 గంటలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా మంత్రి ఆదేశించారు. ఇటీవల పంటపొలాల్లో కరెంటు తీగలు తెగిపడి మరణించిన రైతుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. నష్ట నివారణా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇటీవల ఆర్టిజన్ల సమ్మె, తదనంతర ఫలితాలను కూడా సమీక్షించారు. ఎలాంటి ఉద్రిక్తతలు లేకుండా సమ్మెను విరమింపచేసి, సమస్యలు పరిష్కరించినందుకు ఆయన అధికారులను అభినందించారు. తెగిపడిన విద్యుత్ తీగల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డిస్కంల పరిధిలో మైకుల ద్వారా హెచ్చరికలు జారీ చేయాలనీ, కరపత్రాలు పంచాలని చెప్పారు.

పలు ప్రాంతాలకు భారీ వర్షసూచన

- వడగండ్లు పడే అవకాశం
- ఆరెంజ్ హెచ్చరిక జారీ చేసిన వాతావరణ శాఖ
- సోమవారం రాష్ట్రవ్యాప్తంగా 170కిపైగా ప్రాంతాల్లో వర్షం

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలో మంగళ, బుధవారాల్లో పలుచోట్ల మోస్తరు నుంచి భారీ వర్షాలు పడొచ్చనీ, పలుచోట్ల ఈదురుగాలులతో కూడిన వడగండ్ల వాన కూడా పడే సూచనలున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రధాన అధికారి కె.నాగరత్న తెలిపారు. 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని పేర్కొన్నారు. ఈమేరకు ఆరెంజ్ హెచ్చరికలను జారీచేశారు. ఆదిలాబాద్, కొమ్రంభీమ్ అసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, ఖమ్మం, నల్లగొండ, జగిత్యాల, జనగామ, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, నిజామాబాద్, కామారెడ్డి, సంగారెడ్డి, మెదక్, మహబూబూనగర్ జిల్లాల్లో వడగండ్లతో కూడిన భారీ వర్షం పడే సూచనలున్నాయి. హైదరాబాద్‌లోనూ రాబోయే 48 గంటల పాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షంతో పాటు కొన్ని సమయాల్లో ఈదురుగాలు వీచే అవకాశం ఉంది. సోమవారం రాత్రి పది గంటల వరకు రాష్ట్రంలో172 ప్రాంతాల్లో వర్షపాతం నమోదైంది. నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ మండలం పెర్కిట్‌లో అత్యధికంగా 4.3 సెంటీమీటర్ల వర్షం పడింది.

కేజీబీవీ ఉద్యోగులకు వేసవి సెలవులవ్వాలి : డీటీఎఫ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలోని వివిధ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల (కేజీబీవీ)ల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయినులకు వేసవి సెలవులివ్వకుండా, ప్రతిరోజు పాఠశాలలకు వెళ్లాలంటూ సమగ్ర శిక్షా స్టేట్ ప్రాజెక్ట్ అధికారి ఆదేశాలివ్వడం సరైంది కాదని డీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం సోమయ్య, టి లింగారెడ్డి సోమవారం ఒక ప్రకటనలో విమర్శించారు. అన్ని పాఠశాలల మాదిరిగానే కేజీబీవీ ఉద్యోగులకు కూడా వేసవి సెలవులివ్వాలంటూ పాఠశాల విద్యాశాఖ సంచాలకులు శ్రీదేవసేనను వారు కలిసి వినతిపత్రం సమర్పించారు. విద్యార్థులు లేనప్పటికీ వేసవిలో కూడా ఉపాధ్యాయులు ప్రతిరో పాఠశాలకు హాజరు కావాలంటూ హుకుం జారీ చేయడం విరమించుకోవాలని కోరారు.

సీనియర్ల రాయితీల రద్దుతో రైల్వేకు అదనపు ఆదాయం

న్యూఢిల్లీ : సీనియర్ సిటిజన్లకు అందజేస్తున్న రాయితీలు రద్దు చేయడంతో 2022-23లో రైల్వేలకు రూ. 2,242 కోట్ల అదనపు ఆదాయం లభించింది. మధ్యప్రదేశ్‌కు చెందిన చంద్రశేఖర్ గౌర్ అనే వ్యక్తి సమాచార హక్కు చట్టం కింద అడిగిన ప్రశ్నకు సమాధానంగా రైల్వే శాఖ ఈ వివరాలు తెలియజేసింది. కోవిడ్ మహమ్మారిని సాకుగా చూపి భారతీయ రైల్వేలు సీనియర్ సిటిజన్ల రాయితీలకు మంగళం పాడిన విషయం తెలిసిందే. కోవిడ్ ఉధృతి తగ్గి జనజీవనం సాధారణ స్థితికి చేరినప్పటికీ ఆ రాయితీలను మాత్రం పునరుద్ధరించలేదు. 2022 ఏప్రిల్ 1, 2023 మార్చి 31 మధ్యకాలంలో ఎనిమిది కోట్ల మంది సీనియర్ సిటిజన్లు రైళ్లలో ప్రయాణించారని రైల్వే శాఖ తెలిపింది. ఈ కాలంలో వారి నుండి రూ. 5.062 కోట్ల ఆదాయం వచ్చిందని, ఇందులో రాయితీల రద్దు ద్వారా చేకూరిన రూ. 2,242 కోట్లు కూడా ఉన్నాయని వివరించింది. 2020 మార్చి 20, 2022 మార్చి 31 మధ్య 7.31 కోట్ల మంది సీనియర్ సిటిజన్లకు రైల్వేలు రాయితీలు ఇవ్వలేదు. సీనియర్లకు ఇస్తున్న రాయితీలను పునరుద్ధరించాలంటూ దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు ఇటీవలే తోసిపుచ్చింది.

క్యాసినో కింగ్ చికోటి ప్రవీణ్ అరెస్టు

- థాయ్‌లాండ్ పోలీసుల చిక్కిన మరో 93 మంది జూదరులు..
- వీరిలో రాష్ట్రానికి చెందిన పలువురు ప్రముఖులు
- రూ. 100 కోట్ల మేరకు గ్యాంబ్లింగ్ జరిగినట్టుగా గుర్తింపు

నవ తెలంగాణ-ప్రత్యేక ప్రతినిధి

గతంలో క్యాసినో కేసులో అరెస్టయి.. రాష్ట్రంలో సంచలనం రేపిన చీకోటి ప్రవీణ్ ఎట్టకేలకు థాయ్‌లాండ్ పోలీసులకు చిక్కాడు. ప్రవీణ్‌తో పాటు మరో 93 మంది క్యాసినో ప్రియులను కూడా థాయ్ పోలీసులు అరెస్టు చేశారు. ఇందులో రాష్ట్రానికి చెందిన కొందరు రాజకీయ ప్రముఖులతో పాటు వ్యాపార వేత్తలు కూడా ఉన్నారని సమాచారం. థాయ్ పోలీసు వర్గాల నుంచి అందిన సమాచారం ప్రకారం థాయ్‌లాండ్‌లోని పతాయ్ ప్రాంతంలోని ఆసియా హోటల్‌పై థాయ్ పోలీసులు జరిపిన ఆకస్మిక దాడిలో ఈ క్యాసినో గుట్టు రట్టయ్యింది. ముఖ్యంగా ఈ హోటల్‌లో అత్యంత రహస్యంగా కాసినో నిర్వహిస్తున్నారు. గోప్యంగా సాగుతున్న ఈ వ్యవహారంతో.. ఒక్క సారిగా థాయ్ ప్రత్యేక పోలీసులు ఈ హోటల్‌ను చుట్టుముట్టి దాడులు నిర్వహించారు. పతాయ్ పోలీసు ఉన్నతాధికారి కాపూర్ లీల నేతృత్వంలో ఈ దాడులు జరిగాయి. ఇందులో ఆ సమయంలో రెండు టేబుళ్ల మీద సాగుతున్న గ్యాంబ్లింగ్ గుట్టు రట్టయ్యింది. దీంతో ఆప్రాంతంలో ఉన్న మొత్తం 93 మంది జూదరులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. చివరి క్షణంలో క్యాసినో కింగ్ చీకోటి ప్రవీణ్‌కుమార్ పారి పోతుండగా పోలీసులు వెంటాడి పట్టుకున్నారు. అలాగే ఇతరులను కూడా తప్పించుకోకుండా వలేసి అదుపులోకి తీసుకున్నారు. వీరిని అరెస్టు చేసిన సమయంలో అక్కడి టేబుళ్లలో ఉన్న రూ. 1.60 లక్షల నగదును అధికారులు స్వాధీనం చేసుకున్నారు. అంతేగాక యాభైకి పైగా క్యాసినో చిప్స్‌ను , 90 సెల్ ఫోన్లను , ఎనిమిది సీసీ టీవీ కెమెరాలను కూడా థాయ్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అలాగే ఈ టేబుళ్ల నుంచి నాలుగు హుక్కాలను కూడా అధికారులు సీజ్ చేశారు. అరెస్టయిన వారిలో నలుగురు మయన్మార్‌కు , మరో ఆరుగురు థాయ్‌లాండ్‌కు చెందిన మహిళలు కూడా ఉన్నారు. మొత్తం మీద అరెస్టయిన 93 మందిలో 83 మంది తెలుగు వారుగా తెలుస్తోంది. ఇందులో చీకోటి ప్రవీణ్, అతని అనుచరుడు మాధవ్‌రెడ్డి, తో పాటు మెదక్ డీసీసీబీ చైర్మెన్ దేవేందర్‌రెడ్డిలతో పాటు మరి కొందరు రాజకీయ నాయకులు, వ్యాపార వేత్తలు కూడా ఉన్నారని తెలుస్తోంది. కాగా ఈ క్యాసినోను సీతాన్ థైల్కర్ అనే మహిళ ఆధ్వర్యాన సాగిందని, ఇందుకోసం ఆమె ఆసియా హోటల్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌ను బుక్ చేసి దానిని క్యాసినోగా మార్చినట్టు పోలీసులు తేల్చారు. కాగా థాయ్ చట్టాల ప్రకారం గ్యాంబ్లింగ్ ఆడటం తీవ్రమైన నేరం కాగా అందులో హుక్కాను కూడా వినియోగించడం మహానేరంగా పరిగణిస్తారని అక్కడి అధికార వర్గాల ను బట్టి తెలుస్తోంది.